

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



కొత్త పార్టీ 'ఎవిఎం' ప్రారంభించిన యశ్వంత్ 2

భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు 5



హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 209 పేజీలు: 10+4 వెల: 6.50


## రాయదుర్గంలో అక్రమ నిర్మాణాలు
# నేలమట్టం




కూల్చివేతల ప్రకంపనలు

సోమవారం హైదరాబాద్‌లోని రాయదుర్గం లెదర్ ఇండస్ట్రీ స్థలంలో వెలసిన నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

### దశాబ్దాలుగా కోర్టు వివాదంలో ఉన్న భూమి
### నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేశారని స్థానికుల ఆందోళన

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 26 ప్రభాతవార్త:** రాయదుర్గంలోని లెథర్ ఇండస్ట్రీ స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను సోమవారం జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. సదరు స్థలం మీద కొన్ని సంవత్సరాలుగా కోర్టులో వివాదం నడుస్తుండగా, గతంలో కోర్టు లెథర్ ఇండస్ట్రీకి అనుకూలంగా తీర్పునిచ్చింది. తాజాగా సదరు భూమిని లెథర్ ఇండస్ట్రీ టిఎస్ఐఐసికి కేటాయించగా, అక్రమ నిర్మాణాలను ఖాళీ చేయాలని పలుమార్లు నోటీసులు జారీ చేసింది. నోటీసులకు నిర్మాణదారులు స్పందించకపోవడంతో సోమవారం కూల్చివేతలు చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. శేరిలింగంపల్లి మండల పరిధిలోని రాయదుర్గం పైగా సర్వే నెంబరు 1,3,4,19లలో తెలంగాణ లెథర్ ఇండస్ట్రీ డెవలప్‌మెంటు ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు స్థలం ఉంది. ఇదే స్థలంలో లిడ్‌క్యాప్ సంస్థ ఉంది. కాగా ఈ స్థలంలో 6ఎకరాల విస్తీర్ణాన్ని గతకొంత కాలం క్రితం టిఎస్ఐఐసికి కేటాయిస్తూ లెథర్ ఇండస్ట్రీ డెవలప్‌మెంటు ప్రమోషన్ కార్పొరేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఈ ఆరు ఎకరాల పరిధిలో 500 గజాల విస్తీర్ణంలో రెండు పక్కా భవనాలు, మరో 500 గజాల విస్తీర్ణంలో మూడు పాక్షిక రేకుల షెడ్లు ఉన్నాయి. ఈ నిర్మాణాలను ఖాళీ చేయాలని లెథర్ ఇండస్ట్రీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ పలుమార్లు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులపై భవన యజమానులు స్పందించకపోవడంతో సోమవారం కూల్చివేతలు చేపట్టారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, టిఎస్ఐఐసి అధికారులతో >>2





## 30 ఆసుపత్రులపై
# సిఐడి కొరడా

### నకిలీ బిల్లుల సిఎంఆర్‌ఎఫ్ స్కాం వెలుగులోకి
### భారీగా నిధులు గోల్‌మాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు26:** సిఎంఆర్ఎఫ్‌లో జరిగిన స్కామ్ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. రంగంలోకి దిగిన సిఐడి కఠిన చర్యలు మొదలు పెట్టింది. నకిలీ బిల్లులు పెట్టి ప్రభుత్వాన్ని మోసం చేశారంటూ తెలంగాణలోని 30 ఆసుపత్రులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. తాజాగా సిఎంఆర్ఎఫ్ స్కాంపై సిఐడి 6 కేసులు నమోదు చేసింది. వైద్యం చేయకపోయినా >>2

# రాష్ట్రమంతా ఐఆర్ స్కూళ్లు

### రూ. 5 వేల కోట్లతో 100 నియోజకవర్గాల్లో ఏర్పాటు
### విద్య, ఉద్యోగాలు, వ్యవసాయం మా ప్రాధాన్యం
### వచ్చే ఒలింపిక్స్‌లో పతకాలు సాధించేలా స్పోర్ట్స్ వర్సిటీ
### స్కిల్ వర్సిటీలో అన్ని రకాల డిప్లొమా కోర్సులు
### మెయిన్స్ విద్యార్థులకు రూ. లక్ష చెక్కులు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్



సోమవారం హైదరాబాద్‌లో మెయిన్స్ విద్యార్థులకు చెక్కులు అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు26:** ద్రౌపది స్వయంవరం సమయంలో అర్జునుడి లక్ష్యం చేపకన్నుపై కేంద్రీకృతమైనట్లే సివిల్స్‌లో ఎంపిక కావడమే ఏకైక లక్ష్యమే మీకు ఉండాలని, కుటుంబ,ఆర్థిక,ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే కార్యక్రమం సచివాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన అంశం నిరుద్యోగమేనని,నిరుద్యోగులు,విద్యార్థుల ఉద్యమాలతోనే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని,గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3,డిఎస్సీతో కలిసి మరో 35వేల ఉద్యోగాల కల్పనకు నోటిఫికేషన్లు ఇచ్చి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణలో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. వసతి గృహాలను అద్దె భవనాల్లో నిర్వహించారని, వందల మంది విద్యార్థులుంటే ఒకటిరెండు బాత్‌రూంలతో సరిపెట్టారని మండిపడ్డారు. తాము మాత్రం బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వసతి గృహాలన్నీ ఒకే కాంపౌండ్‌లో ఉండేలా,20 నుంచి 25 ఎకరాల్లో రాష్ట్రంలో వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ (ఐఆర్)స్కూల్స్ పేరుతో నిర్మిస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. మేం కేంబ్రిడ్జిలో, అక్స్‌ఫర్డ్‌లో, ఉస్మానియాలో చదువుకున్నామని,వాటిలో చదువుకున్న వారు గర్వంగా చెప్పుకుంటారని,భవిష్యత్‌లో తాము >>2



## 3 నదులపై సరికొత్త
# వారధులు

### రీజనల్ రింగ్‌రోడ్ ఉత్తర దిశలో ఏర్పాటుకు చర్యలు
### తూప్రాన్‌లో హరిద్రా నది, శివంపేటలో మంజీరా, పొద్దుటూరులో మూసీపై నిర్మాణం
### వేగంగా సాగుతున్న భూ సేకరణ ప్రక్రియ

**హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్థికసామాజిక అభివృద్ధికి జీవగర్రగా భావిస్తున్న రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర దిశలో మూడు నదులపై వారధులు నిర్మాణంకు నేషనల్ హైవే ప్రణాళికలు సిద్ధం చేసింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఐదు ఆరు నెలలో రీజినల్ రింగ్‌రోడ్ పనులు ప్రారంభించాలనే లక్ష్యంతో భూసేకరణ ప్రక్రియ వేగంగా ముగించేందుకు చొరవచూపుతున్నది. భూసేకరణ విషయంలో నిర్వాసితులను ఒప్పించగలిగితేఇక అవార్డులను పాస్ చేసే ప్రక్రియ చేపడుతోంది. లోక్‌సభలో ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నకు సమాధానంచెబుతూ కేంద్ర ఉపరిత రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారి భూసేకరణ చేసి ఇస్తే వెంటనే రోడ్డు పనుల నిర్మాణంకు టెండర్ నోటిఫికేషన్‌కూడా వేస్తామని చెప్పారు. దీనితో ఉత్తరదిశలో రోడ్‌కు సంబంధించిన డిపిఆర్ అనుగుణంగా డిజైన్ ,ఇంటర్ చేంజ్ వంతెనలు, నది వంతెనలు అండ్ పాస్ వంటి తదితర నిర్మాణాల డిజైన్లను సిద్ధం చేసేపనిలో ఎన్‌హెచ్ అధికారులు సిద్ధమైనారు. ముఖ్యంగా రీజినల్ రోడ్ మూడు నదులను దాటుకొంటు పోతుండటంతో వంతెనలు నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. తొలుత 8లైన్ల వంతెనలను భవిష్యత్ అవసరాల కోసం నిర్మించాలని ప్రతిపాదించారు. అయితే మొదటి విడత నాలుగు లైన్లతోనేసరిపెట్టుకోవాలనే నిర్ణయానికి వచ్చారు. మిగితా వరుసలు భవిష్యత్‌లో పెరిగే రద్దిని బట్టి నిర్మాణం చేయాలనే నిర్ణయానికి వచ్చినారు. మంజీరా నదిపై పుల్కల్ మండలం శివంపేట గ్రామ సమీపంలో దాదాపు 600 మీటర్ల పొడవైన వంతెన నిర్మించబోతున్నారు. దానికి దాదాపు రూ.75కోట్లు అంచనావ్యయంగా మదింపు చేశారు. మెదక్ సంగారెడ్డి, నాందేడ్ హైదరాబాద్ జాతీయ రహదారి కలిసే ప్రాతంలో మంజీర నదిపై వంతెన నిర్మించాలని స్థల ఎంపిక చేశారు. మంజీరా నదికి ఉపనది అయిన హరిద్రా నది గజ్వేల్ గుండా ప్రవహిస్తుండటంతో తూప్రాన్ వద్ద రీజినల్ రింగ్‌రోడ్‌కు వంతెన నిర్మాణం అనివార్యమైంది. జాతీయరహదారి 44పై ఇప్పటికే అక్కడ ఒక వంతెన ఉంది. దాని చేరువలలో కొత్త వంతెన రాబోతున్నది. మూసి నదిపై నిర్మించిన దాదాపు కిలో మీటరు నిడివితో పొద్దుటూరు వద్ద వాగుపై వంతెనను నిర్మించాలని ఎన్‌హెచ్ఏఐ 100కోట్లతో అంచనా వ్యయంతో ప్రణాళికనుసిద్ధం చేసింది..ప్రస్తుతం భువనగిరి నల్లగొండ రహదారిపై మూసి నదిపై వలిగొండ వద్ద వంతెన ఉంది. మరొక కొత్తది రీజినల్ రింగ్‌రోడ్‌లో భాగంగా అక్కడ పొద్దుతూటు గ్రామ శివారులోవస్తున్నది. నాలుగు వరసల రోడ్డుకు సరిపడా భూమిని >>2



## సార్! మీ పెళ్లెప్పుడు?

### 30 యేళ్లుగా ఇదే ఒత్తిడి: కాశ్మీరీ యువతుల ప్రశ్నకు రాహుల్ జవాబు

**శ్రీనగర్, ఆగస్టు 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీముందు మరోసారి పెళ్లిప్రస్తావన వచ్చింది. వివాహం ఎప్పుడుచేసుకుంటారనికాశ్మీరీయువతులు అడిగినప్రశ్నకు జవాబిస్తూ ఇరవై 30 ఏళ్లుగా ఈ ఒత్తిడిని అధిగమించానని చెప్పారు. ఇటీవల జమ్ము కాశ్మీర్‌లోపర్యటించిన రాహుల్ శ్రీనగర్‌కు చెందిన పలువురు విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ >>2

## రెండు వారాల్లో కొత్త
# విసిల నియామకం

### వర్సిటీల్లోని ఖాళీలు కూడా భర్తీ చేస్తాం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు26:** 10,15 రోజుల్లోనే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్లు నియామకం చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో ఖాళీలనీ భర్తీ చేయబోతున్నామని, ప్రొఫెసర్లు,అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం చేపడతామని వెల్లడించారు. సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించినవారికి రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే కార్యక్రమం సచివాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీల వీసీల నియామకంపై ప్రకటన చేశారు. విద్యార్థులకు,విద్యారంగానికి తాము ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని కొందరు కుట్రలు చేస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తుంటే పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థులతో ఆందోళన చేయిస్తున్నారని మండిపడ్డారు. పోటీ పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం ఉండదని, కానీ వాటికి ప్రిపేర్ అయ్యే విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు. గతంలో విద్యార్థులను రెచ్చగొట్టి,వారి ప్రాణాలు తీసి రాజకీయ లబ్ది పొంది అధికారంలోకి వచ్చారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. పదేళ్ల పాటు ఉద్యోగ కల్పనకు పట్టించుకోని వారు, తమ ఉద్యోగాలు పోగానే మళ్లీ విద్యార్థులను రెచ్చగొట్టే పనికి పూనుకున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే పరీక్షల >>2

# ముంచేస్తున్న 'గాలి'

### 2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సిఎస్‌టిఇపి) కాలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40 శాతం తగ్గించగలవని రెండున్నరేళ్లపాటు నిర్వహించిన అధ్యయంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పిఎం 10, పిఎం 2.5, ఎస్ఒ 2, ఎస్ఒ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించింది. 2019ని ఆధార సంవత్సరంగా తీసుకొని 2030 నాటికి కాలుష్య కారకాలు ఎంతవరకు >>2



## జూరాల 24 గేట్ల ద్వారా నీటి విడుదల

సోమవారం జూరాల నుంచి శ్రీశైలానికి విడుదలవుతున్న నీరు

### నారాయణపూర్ నుంచి 1.30లక్షల క్యూసెక్కుల అవుట్‌ఫ్లో

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కర్ణాటకలోని కృష్ణా పరివాహక ప్రాంతంలో వర్షాల కారణంగా ప్రాజెక్టులకు స్వల్పంగా వరద పెరిగింది. సోమవారం సాయంత్రం 6గంటల వరకు అందిన సమాచారం మేరకు జూరాలకు 93,000 క్యూసెక్కుల వరద చేరగా 24గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 95,064 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 31వేల689క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 7.855టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ఎడమ కాలువకు 820క్యూసెక్కులు, కుడి కాలువకు 496, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 100, నెట్టెంపాడుకు 750, కోయిల్‌సాగర్‌కు 315క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 1,29,228 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదైంది. అలాగే కర్ణాటకలోని నారాయణపూర్ >>2

## 25 మంది నక్సల్స్ లొంగుబాటు

**బీజాపూర్, ఆగస్టు 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్‌జిల్లాలోపెద్ద సంఖ్యలోనక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఐదుగురిపై మొత్తంగా 28 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన వీరంతా గంగ్లూర్, బైరామ్‌గఢ్ ఏరియా కమిటీల్లోక్రియాశీలకంగాపనిచేసేవారని వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు బిజాపూర్ ఎస్పీ జితేంద్రకుమార్‌యాదవ్ తెలిపారు. శంబటిమద్కం(23), జ్యోతి పునెం(27) మహేశ్ తేలంపై ఒక్కొక్కరి తలపై రూ.8 లక్షలచొప్పున రివార్డు ఉందన్నారు. శంబటి అనే మహిళ 2012నుంచి ఉద్యమంలోచురుగ్గా ఉండేవారని 2020లో సుక్మా జిల్లాలో 2021లో బిజాపూర్‌లో భద్రతా సిబ్బందిపై జరిగిన భారీ దాడుల ఘటనల్లోఆమెపాత్ర ఉందని తెలిపారు. విష్ణుకర్తమ్ అలియాస్‌మోను, జైదేవ్ పొడియంలపైనా రివార్డు ఉందన్నారు. మావోయిస్టుభావజాలంపట్ల నిరాశ ఉద్యమనేతల దౌర్జన్యాలను ఎత్తిచూపుతూ వారు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు.తమ ఎదుట >>2



సోమవారం హైదరాబాద్ ఐఐటిలో డ్రైవర్ రహిత కారులో ప్రయాణిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

## హైదరాబాద్‌లో డ్రైవర్ లెస్ కారు

### ప్రయాణించిన మంత్రి శ్రీధర్‌బాబు

**సంగారెడ్డిబ్యూరో ఆగస్టు 26 ,ప్రభాతవార్త:** సంగారెడ్డి సమీపంలోని ఐఐటిహైదరాబాద్ క్యాంపస్‌ను సోమవారం రాష్ట్ర ఐటి మంత్రి డి.శ్రీధర్‌బాబు సందర్శించారు. టిహాన్ వేదికగా జపాన్‌కు చెందిన సుజుకి కంపెని,ఐఐటి హైదరాబాద్ సంయుక్తం సహకారంతో తయరు చేసిన డ్రైవర్ రహిత నాలుగు చక్రాల వాహనంను ఐఐటిహెచ్ డైరెక్టర్ మూర్తి, టిపిసిసి వర్కిర్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ప్రొఫెసర్ రాజ్యలక్ష్మిలతో కలిసి,మంత్రి శ్రీధర్‌బాబు పరిశీలించారు. తయారు చేయడానికి అనుసరించిన విధానంను అధికారులు మంత్రికి వివరించారు. ఈసందర్బంగా మంత్రి శ్రీధర్‌బాబు,ఐఐటిహెచ్ డైరెక్టర్ మూర్తి,జగ్గారెడ్డి, ప్రొఫెసర్ రాజ్యలక్ష్మిలతో కలిసి డ్రైవర్ రహిత వాహనంలో కొంత దూరం ప్రయాణించారు. ఈసందర్బంగా క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ >>2



సోమవారం సింగపూర్‌లో ఆదేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో భేటీ అయిన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జయశంకర్, పియూష్ గోయెల్, అశ్వినీ వైష్ణవ్ తదితరులు

# కొత్త పార్టీ 'ఎవిఎం' ప్రారంభించిన యశ్వంత్



**హజారీబాగ్, ఆగస్టు 26:** కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్‌సిన్హా కొత్తరాజకీయ పార్టీ స్థాపించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాదిచివరిలో ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈప్రచారం జోరందుకుంది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఆయన జార్ఖండ్‌లోని అటల్‌సేవా కేంద్రంలో తన మద్దతుదారులతో సమావేశం అయి కొత్తపార్టీప్రతిపాదనపై చర్చించినట్లు తెలుస్తోంది. ఢిల్లీకి బయలుదేరి సందర్భంగా మీడియాతోమాట్లాడుతూ సమాజాంలోని వివిధ వర్గాలను సంప్రదించిన అనంతరం అటల్‌విచార్‌మంచ్(ఎవిఎం) ఏర్పాటుపై త్వరలో తుదినిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. బిజెపి మాజీ ఎగ్జిక్యూటివ్‌సభ్యుడు సురేంద్రకుమార్ సిన్హా అధనయక్షత వహించగా మాజీ ఎంపి జయంత్‌సిన్హా పలువురుమద్దతుదారులు వచ్చారు.

మరోవైపు రాష్ట్రంలో కొత్తపార్టీపట్ల ఆయన మద్దతుదారులు ఉతానసహంతో ఉన్నారు. ఇది జార్ఖండ్ ఓటర్లకు ప్రత్యామ్నాయం కానున్నదని ఆశాభావంతో ఉన్నారు. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేలా పార్టీ పేరును అటల్ విచార్‌మంచ్‌గా సిన్హా ప్రతిపాదించినట్లు ఈసమావేశానికి హాజరైన ఒకరు తెలిపారు. యశ్వంత్‌సిన్హా వాజ్‌పేయి ప్రభుత్వంలో కేంద్రమ ంత్రిగా సేవలందించారు. హజారీబాగ్ లోక్‌సభ స్థానంనుంచి 1998, 1999, 2009 ఎన్నికల్లోగెలుపొందారు. 2004లో సిపిఐ అభ్యర్థి భువనేశ్వర్ మెహతాచేతిలో ఓటమి పాలయ్యారు. 2014లో ఆయన పెద్దకుమారుడు జయంత్‌సిన్హాను బిజెపి ఇదే సీటులో బరిలోకి దించగా ఆయన ఎగలిచారు. ఇటీవల జరిగిన లోక్‌షభ ఎన్నికల్లోమాత్రం జయంత్‌సిన్హాకు బదులుగా మనీశ్‌జైస్వాల్‌ను బిజెపి పోటీలోకి దించితే ఆయన భారీ మెజార్టీతో గెలిచారు.

## 24 గేట్ల ద్వారా నీటి విడుదల

>> ప్రాజెక్టుకు వరద స్వల్పంగా పెరుగుతున్నది. మధ్యాహ్నం 2గంటల సమాచారం మేరకు ప్రాజెక్టుకు 1,10,000క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 25గేట్ల ద్వారా 1,20,800 క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 491.64మీటర్లు, 30.52టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

## 3 నదులపై సరికొత్త వారధులు

>> సైతం సేకరించి చదునుచేస్తున్నారు. రీజినల్ రింగ్ రోడ్ మార్గంలో ఉన్న అనేక వంతెనలను ఎనిమిది వరసలకు అనుగుణంగా భూసేకరణచేసిపెడుతున్నారు. ప్రస్తుతానికి మాత్రం నాలుగువరుసలు మాత్రమే నిర్మించడానికి వీలుంది. పాత వంతెనల పక్కనే కొత్త వంతెనలు నిర్మించబోతున్నా కొత్తవాటి వల్ల పాతవాటికి ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పునాదులు తీయాల్సి ఉంటుంది. అందుకోసం ప్రత్యేక డిజైన్ చేయాలని ఎన్‌హెచ్‌ఏ అధికారులుసమాలోచనలు చేస్తున్నారు.

# సిఐడి కొరడా

>> చేసినట్లు బిల్లులు ఆసుపత్రుల యాజమాన్యాలు బిల్లులు సృష్టించారు. 30 ఆసుపత్రులు నకిలీ బిల్లులతో సిఎంఆర్‌ఎఫ్ నిధులు కొట్టేశారని ఆరోపణలు వచ్చాయి. వందల కోట్ల రూపాయలు సిఎంఆర్‌ఎఫ్ నిధులు స్వాహా చేశారని నిర్ధారణ జరిగింది. ఇందులో హైదరాబాద్‌క చెందిన 10 టాప్ హాస్పిటల్స్ ఉన్నాయి. సిఎంఆర్‌ఎఫ్ పథకం కింద రియంబర్స్‌మెంట్ కోసం హాస్పిటల్స్ సిబ్బంది,స్థానికులు, కొంత మంది అధికారులు కుమ్మక్కై నకిలీ బిల్స్ సమర్పించి గత ప్రభుత్వం హయాంలో పెద్ద మొత్తంలో గోల్‌మాల్ చేసినట్లు సెక్షన్ ఆఫీసర్ డిఎన్‌ఎన్ మూర్తి సిఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి సిఐడి ద్వారా విచారణకు ఆదేశించారు. ఈ మేరకు సిఐడి అధికారులు తీగ లాగితే డొంక కదిలింది. హైదరాబాద్,ఖమ్మం, నల్లగొండ,కరీంనగర్‌లోని పలు ఆసుపత్రులపై తెలంగాణ నేర పరిశోధన విభాగం(సిఐడి) విచారణ అనంతరం అందిన నివేదికల ప్రకారం ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసింది. వ్యక్తిగత లాభంకోసం మోసపూరిత బిల్లులు సమర్పించి నిధులను కాజేశారని తేలడంతో ఆయా ఆసుపత్రులపైఅధికారులు కేసులునమోదు చేశారు.

**హైదరాబాద్‌లోని సిఐడి కేసులు నమోదు చేసిన ఆసుపత్రులు ఇవే...**

1.అరుణశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్-ఐఎస్ సదన్ చౌరస్తా, 2.శ్రీకృష్ణ హాస్పటల్-సైదాబాద్ 3.జననీ హాస్పిటల్-సైదాబాద్ 4.హిరణ్య హాస్పిటల్-మీర్‌పేట్ 5.డెల్టా హాస్పిటల్-హస్తినాపురం 6. శ్రీరక్ష హాస్పిటల్-బిఎన్‌రెడ్డినగర్ 7. ఎంఎంఎస్ హాస్పిటల్-సాగర్ రింగ్‌రోడ్, 8. ఏడిఆర్‌ఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్-శారదానగర్, 9.ఎంఎంవీ ఇందిరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,కొత్తపేట 10.శ్రీసాయి తిరుమల హాస్పిటల్,బైరామల్‌గూడ.

ఖమ్మం: శ్రీశ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,డాక్టర్ జెఆర్ ప్రసాద్ హాస్పిటల్, శ్రీ వినాయక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, వైష్ణవి హాస్పిటల్,న్యూ అమృత హాస్పిటల్, అరెంజ్ హాస్పిటల్,మెగశ్రీ హాస్పిటల్-బోనకల్‌లపై సిఐడి అధికారులు కేసులు నమోదు చేశారు. నల్లగొండలో నవీనా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్-మిర్యాలగూడ, మహేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్-మిర్యాలగూడ, అమ్మ హాస్పిటల్-రైల్వే స్టేషన్ రోడ్‌లపై సిఐడి కేసులు నమోదు చేశారు. కరీంనగర్: సప్తగిరి ఆసుపత్రి-జమ్మికుంట,శ్రీసాయి ఆసుపత్రి-పెద్దపల్లిలపై సిఐడి కేసులు నమోదు చేశారు. వరంగల్: రోహిణి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్-హనుమకొండపై సిఐడి కేసు నమోదు చేసింది. మహబూబాబాద్: శ్రీ సంజివిని హాస్పిటల్,సిద్దార్థ హాస్పిటల్‌పై సిఐడి కేసు నమోదు చేశారు.

# రాష్ట్రమంతా ఐఆర్ స్కూళ్లు

>> ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకున్నామని విద్యార్థులు చెప్పుకునేలా వాటిని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. మన విద్య... సర్టిఫికేట్లకే పరిమితమవుతోందని,వేలాది మంది ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసినా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలకు వారిలో ఉండటం లేదని, మరోవైపు కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న వారు లభించక సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి నిరుద్యోగ సమస్య నిర్మూలనకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించిదానికి పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహేంద్ర, శ్రీనిరాజులను చైర్మన్,వైస్ చైర్మన్లుగా నియమించామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మార్కెట్ అవసరాలకు తగినట్లుగా నిపుణులను తయారు చేసేందుకు వీలుగా ఆ యూనివర్సిటీలో సిలబస్, శిక్షణ,నిర్వహణకు నిధులు సమీకరణ అంతా చైర్మన్,వైస్ చైర్మన్,బోర్డు సభ్యులే చూసుకుంటారని,రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో అన్ని సర్టిఫికేట్,డిప్లమా కోరుసలు కోర్సులు ఉంటాయని, ఈ ఏడాది విద్యా సంవత్సరం వృథా కాకుండా 2వేల మందికి శిక్షణ ప్రారంభిస్తున్నామని,వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి యూనివర్సిటీ శిక్షణ ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఎస్పై నియామకాలు చేపడితే సగం మంది ఉమ్మడి నల్లగొండ నుంచే ఎంపిక అవుతున్నారని,అందుకు కారణం ముందుగా అక్కడి నుంచి ఎంపికైన వారు స్ఫూర్తేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం సివిల్స్ ప్రిలిమ్స్ పూర్తి చేసిన వారంతా మెయిన్స్‌కు, ఆ తర్వాత ఇంటర్వ్యూలకు అర్హత సాధించాలని,అంతిమంగా సివిల్స్‌కు ఎంపిక కావాలని సిఎం ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో ముందున్నా సివిల్స్ సాధనలో మనకంటే ఎంతో వెనుకబడిన బిహార్,రాజస్థాన్‌లతో పోల్చితే వెనుకబడి ఉన్నామని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి రూ.లక్ష సాయం అందించామని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధిస్తే మరో రూ.లక్ష అందిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.లక్ష పెద్ద మొత్తం కాకపోవచ్చుని,కానీ ఈ ప్రభుత్వం మీ వెనుక ఉందనే ఆత్మవిశ్వాసం కల్పించడానికి భరోసా ఇస్తున్నామని తెలిపారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించినవారు,మెయిన్స్,ఇంటర్వ్యూ... ఎంపిక వరకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తనకు,మంత్రులకు తెలియజేయాలని,రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాటిని పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో సివిల్స్ ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని ముఖ్యమంత్రి ఆకాక్షించారు.మీ ఎంపికలు మీ కుటుంబానికి మీ ఊరుకు,మీ జిల్లాకే కాక తెలంగాణకు గర్వకారణమనే విషయం గుర్తుంచుకోవాలని అభ్యర్థులకు సూచించారు. మీరు మా బిడ్డలనే విషయం తెలియజేయడానికే ఈ కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించామని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో సచివాలయంలోనికి తనను,సీతక్క వంటి వారినే రానివ్వలేదని,సచివాలయం గడీ కాదని, మీరు దూరం నుంచి దీనిని చూసే పరిస్థితి రావద్దనే కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేశామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గత ప్రభుత్వం దగ్గర డబ్బులున్నా ఇటువంటి పనులు ఏం చేయలేదని తమ ప్రభుత్వ ప్రాధాన్యం విద్యా,ఉద్యోగాలు... వ్యవసాయ,రైతు సంక్షేమం, అయితే... గతంలోని వారి ప్రాధాన్యత... ఫాంహౌస్‌లు... ఇతర కార్యక్రమాలని ముఖ్యమంత్రి విమర్శించారు.

**దేశానికి తలమానికంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ**

మొన్నటి ఒలింపిక్స్‌లో చిన్న చిన్న దేశాలు పదుల సంఖ్యలో పతకాలు సాధిస్తే... 140 కోట్ల జనాభా ఉన్న మన దేశం మాత్రం ఆశించిన స్థాయిలో పతకాలు సాధించలేదని, ఇది ఒక రకంగా మనకు అవమానకరమేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇటీవల దక్షిణ కొరియా పర్యటనలో ఓ స్పోర్ట్స్ యూనివర్సిటీకి వెళ్లానని, ఆ యూనివర్సిటీలో శిక్షణ పొందిన వారు 19 పతకాలు సాధిస్తే ఒక క్రీడాకారిణి ఏకంగా మూడు స్వర్ణ పతకాలు సాధించిందన్నారు. రాబోయే ఒలింపిక్స్‌లో మన యువత పెద్ద సంఖ్యలో పతకాలు సాధించేలా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి రూపకల్పన చేస్తున్నట్లు సిఎం తెలిపారు. ఈ యూనివర్సిటీ నుంచి అత్యధిక పతకాల సాధన ద్వారా తెలంగాణ దేశానికే తలమానికంగా నిలవాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

**మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.లక్ష చొప్పున చక్కులు అందజేత**

అనంతరం మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా చెక్కులు అందజేశారు. అనంతరం వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్‌బాబు,సింగరేణి పరిధి ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు,కోరం కనకయ్య,మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, గండ్ర సత్యనారాయణరావు,గడ్డం వివేక్, కవ్వంపల్లి సత్యనారాయణ,ఖమ్మం,పెద్దపల్లి ఎంపీలు రఘురాంరెడ్డి, గడ్డం వంశీ, సింగరేణి సిఎండి బలరాం,సిఎస్ శాంతికుమారి,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సోమవారం నాగ్‌పూర్‌లో సోలార్ పవర్ ట్రైసైకిళ్లను అందజేస్తున్న కేంద్ర మంత్రి గడ్కరీ

# సార్! మీ పెళ్లెప్పుడు?

>> సందర్భంలోపెళ్లిచేసుకోవడంపై కుటుంబసభ్యులనుంచి ఒత్తిడి వస్తోందా అని రాహుల్ వారిని ప్రశ్నించారు. అదే సమయంలో మీపెళ్లిఎప్పుడు అంటూ రాహుల్‌నే ఎదురుప్రశ్నవేసారు. దానికి నవ్వుతూ బదులిచ్చిన ఆయన 20-30 ఏళ్లనుంచి ఈ ఒత్తిడినిఅధిగమించా అంటూ సమాధానం ఇచ్చారు. వివాహం గురించి తదుపరిప్రణాళికలు ఏంటని రాహుల్‌నుప్రశ్నించగా ప్రస్తుతానికి అటువంటిదేమీ లేదని అన్నారు. అయినావాటిని తోసిపుచ్చలేమనిచెప్పారు. దాంతో వివాహానికి మమల్ని ఆహ్వానించండి అంటూ అక్కడున్న విద్యార్థినులుకోరగా తప్పకుండా పిలుస్తానంటూ రాహుల్ హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించినవిడియోను తన ఎక్స్ ఖాతాలోపోస్టుచేసారు. ఈ ఏడాదిజరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా రాహుల్ వివాహం గురించి ప్రస్తావన వచ్చింది. సోదరి ప్రియాంక గాంధీతోకలిసి రాయ్ బరేలిలో ఎన్నికలప్రచారంలో పాల్గొన్న ఆయనకు పార్టీ అభిమానులనుంచి ఇదే ప్రశ్న ఎదురయింది. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అన్న ప్రశ్నకు ఇక తొందరగా చేసుకోవాలి అని బదులిచ్చారు.

## 25 మంది నక్సల్స్ లొంగుబాటు

>> లొంగిపోయినవారికి రూ.25 వేలు చొప్పున సాయంతోపాటు ప్రభుత్వ పాలసీ ప్రకారం పునరావాసాన్ని కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. బిజాపూర్ జిల్లాలో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 170 మంది సరెండర్‌కాగా 346 మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని ఎస్పీ తెలిపారు.

## రెండు వారాల్లో కొత్త విసిల నియామకం

>> వాయిదా చేయాలంటూ విద్యార్థులను రెచ్చగొట్టే బావబామ్మర్ది (హరీశ్‌రావు,కెటిఆర్)వాళ్లే అమరణ దీక్ష చేయాలని సూచించానని ముఖ్యమంత్రి తెలిపారు. విద్యార్థుల,నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం సిద్దంగా ఉందని,అన్నగా తాను అండగా నిలబడతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కొందరి మాయబాటల ప్రభావంలో పడి నిరసనలు,ధర్నాలకు దిగొద్దని,కొందరి కుట్రలకు పావులుగా మారొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వం ఏం చెబుతోంది... ఏం చేస్తోంది... వాళ్లేం చెబుతున్నారు... ఏం చేస్తున్నారనే దానిపై సొంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వం దృష్టికి ఏసమస్యలు తీసుకువచ్చినాసానుకూల దృక్పథంతో పరిష్కరిస్తానని సిఎం హామీ ఇచ్చారు.

# ముంచేస్తున్న 'గాలి'

>> పెరుగుతాయి? లేదా తగ్గుతాయో తెలుసుకునేందుకు అధ్యయనం ప్రయత్నించింది. అధ్యయనం ఫలితాల్లో 70 శాతం కంటే ఎక్కువ నగరాల్లో రవాణా, దేశీయ ఇంధన వినియోగ సర్వేలకు వ్యతిరేకంగా ధ్రువీకరించబడ్డాయి. ఆయా నగరాల్లో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు సరైన ప్రణాళిక రూపొందించకపోతే 2030 నాటికి అత్యంత హానికరమైన వాయు కాలుష్య కారకమైన పిఎం 2.5 పరిమాణం పెరుగుతుందని అధ్యయం పేర్కొంది.

వాయు కాలుష్యం తగ్గించేందుకు పరిశ్రమలు, రవాణా, నిర్మాణం, వ్యర్థాలను బహిరంగంగా కాల్చివేతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని.. తద్వారా నేషనల్ క్లీన్ ప్రోగ్రామ్ లక్ష్యాలను సాధించవచ్చని అధ్యయం స్పష్టం చేసింది. బెంగళూరులో సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ నిర్వహించనున్న ఇండియన్ క్లీన్ ఎయిర్ సమ్మిట్ 6వ ఎడిషన్‌లో అధ్యయనం ఫలితాలకు సంబంధించిన విజువలైజేషన్ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
నవమి రా.1.34,
రోహిణి మ.3.37,
వర్జ్యం ఉ.7.43-9.18,
2) రా.9.16-10.53
దు.ఉ.8.32-9.22,
2) రా.11.35-12.25
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కర్కాటకం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు కొనుగోలు.

**సింహం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

**కన్య :** ఉద్యోగులకు అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్వల్పధనలాభం.

**తుల :** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా వుంటుంది. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహం లభిస్తుంది. వాహనయోగం.

**ధనుస్సు:** రుణబాధల తొలగి ఊరట చెందుతారు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**మీనం :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్

# హైదరాబాద్‌లో డ్రైవర్ లెస్ కారు

>> ఐఐటిహెచ్ డైరెక్టర్ పిలుపు మేరకు ఇక్కడికి రావడం జరిగిందని అన్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా డ్రైవర్ లెస్ కారును తయారు చేసిన విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. హైదరాబాద్ ఐఐటి దేశానికే తలమానికం అని శ్రీధర్‌బాబు కొనియాడారు. లక్ష్యంను నిర్ణయించుకొని, దానిని అవిష్కరించడం అమోఘమని అన్నారు.మూడు సంవత్సరాల పరిశోదనల ఫలితం అనంతరం నూతన అవిష్కరణ విజయవంతంకావడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.నూతన అవిష్కరణలకు రాష్ట్రం వేదికకానుందని ఆశభావం వ్యక్తం చేశారు. నూతన సాంకేతిక విధానంను ఇతర దేశాలకు,అందించే ఎత్తుకు మన రాష్ట్రం వేదిక కావాలని,దానిని,విద్యార్థుల,ప్రొఫెసర్ల కృషి అవసరమని మంత్రిడి.శ్రీధర్‌బాబు అన్నారు. కార్యక్రమంలో జపాన్‌కు చెందిన సుజుకి మోటార్ కంపెని ప్రతినిధి, ప్రొఫెసర్లు, అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గంలో అక్రమ నిర్మాణాలు నేలమట్టం

>> కలిసి లెథర్ ఇండస్ట్రీ కార్పొరేషన్ ఆధికారులు రెండు పక్కా భవనాలను, 3 పాక్షిక షెడ్లను జెసిబిలతో కూల్చివేశారు. సదరు స్థలం ప్రభుత్వ స్థలమని, లెథర్ ఇండస్ట్రీకి చెందిన స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. లెథర్ ఇండస్ట్రీ క్వార్టర్స్‌లో ఉన్న వారు కొంతమంది తమ ప్రైవేటు స్థలమంటూ వివాదం సృష్టించి కోర్టుకు వెళ్లారని, కోర్టు ప్రభుత్వ స్థలమని గతంలోనే తీర్పు ఇచ్చిందన్నారు.

**స్థానికుల ఆందోళన...**

ఎటువంటి నోటీసులు లేకుండా తమ ఇళ్లను కూల్చివేశారని స్థానికులు ఆందోళనకు దిగడం కొద్దిసేపు ఉద్రిక్తతకు దారితీసింది. రాయదుర్గం పైగాలోని సర్వే నెంబర్లు 1నుంచి 41వరకు తమ పూర్వీకుల పట్టా భూమి అని, గతంలో హైదరాబాద్ ట్యానరీస్ కంపెనీ పేరుతో తోళ్ల పరిశ్రమను తమ పూర్వికులు నిర్వహించే వారని బషీరత్ ఆలీఖాన్ అనే వ్యక్తి తెలిపాడు. తోళ్ల పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, తమ పట్టా భూములను సైతం లాక్కుంటుందని వాపోయాడు.

గత 40 ఏళ్లుగా ఇళ్లు కట్టుకొని ఉంటున్న తమ నివాసాన్ని ఎటువంటి నోటీసులు లేకుండా కూల్చివేశారని, సదరు స్థలం మీద కోర్టులో వివాదం సైతం నడుస్తుందని అన్నాడు. ఎటువంటి నోటీసులు లేకుండా సోమవారం ఉదయం పోలీసు బందోబస్తుతో వచ్చిన అధికారులు తమ ఇళ్లను కూల్చివేశారని వాపోయాడు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 26/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 360366
2nd Prize Rs.7000/- 97876
3rd Prize Rs.3500/-
05596 10088 11595 15792 26977
52598 63699 69466 70637 94357
4th Prize Rs.200/-
1125 4060 5422 5776 6287
6578 6628 7494 8143 9760
5th Prize Rs.100/-
2170 3337 3544 3918 4934
5275 6460 9245 9700 9920
6th Prize Rs.50/-
0008 1427 3943 5472 7495 9015
0090 1757 3980 5489 7501 9186
0110 1758 4045 5655 7537 9242
0191 1888 4143 5809 7670 9297
0395 1925 4204 5932 8064 9337
0625 2067 4303 5996 8226 9392
0867 2330 4360 6020 8330 9405
0880 2366 4444 6077 8352 9499
0995 2395 4660 6463 8427 9559
0997 2412 4671 6544 8456 9562
1023 2509 4682 6573 8469 9637
1145 2521 4715 6577 8471 9655
1197 2677 4837 6722 8548 9839
1233 3028 4891 6725 8757 9921
1246 3293 4971 7015 8780 9974
1393 3507 5145 7153 8826
1425 3540 5211 7279 8974

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 603540
2nd Prize Rs.7000/- 93106
3rd Prize Rs.3500/-
10284 12770 28053 32294 62227
63209 77570 80974 83843 95158
4th Prize Rs.200/-
0503 0633 2844 2953 3081
5039 8801 9633 9873 9994
5th Prize Rs.100/-
0037 1155 2031 3589 5376
5901 6065 6097 6223 9995
6th Prize Rs.50/-
0155 1825 3146 4709 5840 7786
0231 1967 3473 4976 5843 7912
0232 2123 3618 5003 6262 8111
0240 2155 3629 5028 6324 8388
0371 2187 3652 5042 6341 8410
0439 2219 3659 5102 6354 8659
0587 2239 3678 5106 6392 8749
0693 2273 3915 5120 6636 9049
0890 2357 4128 5121 6645 9081
0917 2420 4264 5249 6929 9362
0938 2481 4332 5327 7105 9432
0978 2524 4410 5391 7267 9580
1352 2644 4413 5431 7355 9825
1408 2658 4514 5498 7389 9896
1474 2714 4538 5575 7411 9917
1662 2904 4612 5696 7417
1705 2921 4682 5823 7729

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 214329
2nd Prize Rs.7000/- 08313
3rd Prize Rs.3500/-
04528 09995 17187 43714 50235
65582 70976 85520 90876 93732
4th Prize Rs.200/-
1111 1204 1370 2383 3017
3304 6456 7421 7822 8924
5th Prize Rs.100/-
0519 0927 3146 3436 4607
5053 7047 8289 9293 9827
6th Prize Rs.50/-
0104 1373 2863 5013 7281 8789
0204 1466 2954 5034 7335 8868
0238 1612 3083 5569 7338 8889
0288 1753 3215 5753 7343 8927
0383 1813 3341 5796 7430 8961
0567 1927 3412 5865 7614 9177
0651 1983 3522 5885 7633 9186
0826 2022 3624 5915 7722 9201
0847 2142 3673 5998 7786 9283
0974 2149 3759 6110 7828 9372
0985 2218 3901 6454 7880 9686
1005 2244 4180 6508 7952 9716
1030 2326 4252 6814 8224 9810
1049 2402 4415 6902 8320 9855
1055 2683 4618 6948 8439 9912
1175 2756 4639 7046 8605
1356 2812 4648 7162 8769

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 972718
2nd Prize Rs.7000/- 93370
3rd Prize Rs.3500/-
07108 20632 35222 41675 53768
82440 89392 89888 90104 99926
4th Prize Rs.200/-
0859 1120 2178 2536 3019
3440 4196 4622 5483 7549
5th Prize Rs.100/-
1747 1801 2558 3042 4043
6762 7063 7686 9235 9864
6th Prize Rs.50/-
0283 1734 2469 4348 7157 8769
0345 1755 2987 4377 7314 8797
0351 1769 3063 4447 7375 8886
0475 1852 3092 4478 7415 8902
0572 1868 3171 4638 7523 8918
0659 1955 3283 5076 7540 8951
0747 1972 3345 5081 7627 9285
0759 2094 3375 5228 7663 9320
0787 2097 3388 5398 7694 9425
0928 2168 3592 5652 7795 9511
1091 2183 3605 5680 7918 9526
1169 2256 3611 6193 7977 9753
1245 2337 3889 6385 8041 9940
1299 2370 3967 6576 8130 9950
1352 2396 4140 6601 8216 9993
1490 2403 4199 6614 8453
1547 2460 4247 6671 8462

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 613234
2nd Prize Rs.7000/- 70095
3rd Prize Rs.3500/-
00708 01498 18163 30900 33297
62590 83351 85312 93306 99296
4th Prize Rs.200/-
1062 2640 3222 3734 4689
6053 6334 7095 8425 8626
5th Prize Rs.100/-
1967 1978 2131 4031 4381
5702 7309 7966 8252 8522
6th Prize Rs.50/-
0064 1614 3194 5044 7579 8636
0155 1768 3242 5076 7637 8642
0230 1966 3271 5190 7767 8655
0276 1983 3305 5567 7791 8928
0324 2134 3366 5800 7835 9039
0464 2257 3379 5808 7867 9042
0473 2578 3402 5845 7892 9050
0742 2582 3604 6012 7902 9153
0745 2603 3702 6137 7958 9160
0798 2607 3747 6233 8092 9202
1220 2619 3774 6280 8200 9519
1291 2691 3855 6546 8206 9552
1360 2751 3997 6836 8302 9587
1456 2942 4065 6849 8373 9758
1519 2962 4233 7122 8501 9801
1528 3017 4313 7406 8608
1538 3050 4652 7430 8625

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 863621
2nd Prize Rs.7000/- 91879
3rd Prize Rs.3500/-
33287 33809 44353 49768 66909
83254 86591 90165 96687 99778
4th Prize Rs.200/-
1314 2731 3150 3492 3610
3823 4800 6050 9666 9890
5th Prize Rs.100/-
1676 3976 4502 4507 5661
5735 6124 9019 9530 9894
6th Prize Rs.50/-
0000 1304 2827 4600 6732 8154
0285 1354 3022 5150 6978 8192
0289 1456 3056 5178 6994 8208
0398 1477 3075 5243 7003 8306
0434 1512 3123 5349 7252 8394
0672 1819 3155 5351 7253 8807
0711 1864 3203 5368 7270 9097
0712 1998 3208 5439 7281 9159
0778 2015 3246 5966 7419 9418
0835 2021 3360 5986 7455 9755
0885 2119 3497 6018 7569 9779
0942 2140 3505 6221 7591 9831
0954 2163 3779 6280 7718 9834
0963 2268 3885 6335 7743 9898
1044 2474 4063 6354 7783 9941
1053 2554 4398 6709 7898
1265 2626 4463 6730 7954

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 488944
2nd Prize Rs.7000/- 15251
3rd Prize Rs.3500/-
02071 26172 30475 31176 49155
49387 61592 70318 95401 96202
4th Prize Rs.200/-
0306 4570 4969 7267 7412
8417 8518 8620 9049 9768
5th Prize Rs.100/-
0257 0297 3453 4499 5197
5558 5906 6397 7794 9619
6th Prize Rs.50/-
0084 1935 3897 5106 6319 8008
0088 1961 3974 5163 6323 8544
0108 2133 4003 5277 6342 8584
0124 2211 4049 5466 6428 8604
0336 2270 4101 5478 6442 8720
0671 2316 4326 5509 6667 8779
0956 2480 4440 5510 6781 8928
1170 2718 4644 5597 6831 9024
1294 2731 4730 5648 6841 9059
1316 2829 4808 5810 6942 9071
1323 2876 4822 5890 7427 9221
1368 2884 4902 6043 7502 9416
1464 2953 4910 6056 7503 9446
1588 3369 4931 6079 7553 9837
1681 3409 4945 6093 7738 9959
1830 3659 5021 6214 7787
1877 3746 5033 6250 7882

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 732239
2nd Prize Rs.7000/- 86937
3rd Prize Rs.3500/-
01579 11202 23862 37649 40407
50064 76635 76921 93253 94752
4th Prize Rs.200/-
1447 2351 2949 3584 4292
4642 4799 8580 9003 9943
5th Prize Rs.100/-
1963 2198 2839 3299 4145
6142 7332 8612 8972 9036
6th Prize Rs.50/-
0017 1823 3043 4906 6744 8311
0207 1859 3263 5168 7044 8359
0551 1962 3286 5320 7054 8419
0575 2010 3347 5447 7060 8516
0718 2055 3524 5542 7098 8632
0898 2249 3590 5546 7109 8641
0916 2275 3736 5592 7205 8833
0930 2371 3853 5668 7207 9069
0931 2600 4020 5888 7213 9105
0950 2621 4068 5973 7301 9241
1052 2623 4190 6052 7387 9304
1067 2701 4224 6096 7570 9394
1099 2770 4391 6213 7611 9701
1401 2857 4552 6365 7737 9816
1561 2875 4825 6369 7739 9969
1609 2924 4865 6427 8049
1651 2989 4872 6459 8156

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 653186
2nd Prize Rs.7000/- 98605
3rd Prize Rs.3500/-
03642 06455 20140 41088 41614
43986 44091 46146 63556 95695
4th Prize Rs.200/-
0469 0715 2385 3279 3869
4191 5890 6756 7184 8340
5th Prize Rs.100/-
0210 0452 3365 4459 5651
6647 7284 8171 9234 9574
6th Prize Rs.50/-
0032 2313 3302 4533 6602 8275
0104 2333 3318 4623 6645 8299
0137 2409 3355 4707 6712 8331
0158 2437 3415 4716 6902 8430
0367 2449 3493 4748 7173 8573
0627 2455 3511 4761 7212 8646
0718 2468 3782 4913 7325 8841
0835 2473 3842 4949 7370 8887
1193 2830 3885 4958 7562 8928
1287 2905 3937 5151 7577 8940
1322 2968 3946 5242 7727 9129
1482 2975 3958 5263 7891 9351
1530 3001 3969 5310 7970 9621
1859 3029 4015 5612 8071 9634
1995 3102 4107 5627 8105 9933
2075 3219 4151 5766 8192
2239 3288 4176 6359 8203

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 956748
2nd Prize Rs.7000/- 79935
3rd Prize Rs.3500/-
18435 23927 25608 32664 35542
36025 42507 56073 85181 91189
4th Prize Rs.200/-
2905 3479 4286 5826 6297
7337 7512 8188 8546 9511
5th Prize Rs.100/-
3029 3484 5368 5405 6174
6632 6705 6793 7476 9214
6th Prize Rs.50/-
0112 1965 3442 5011 6785 8164
0268 2128 3521 5100 7195 8179
0310 2440 3704 5149 7257 8238
0352 2459 3868 5243 7294 8248
0529 2488 3925 5296 7295 8337
0537 2504 3935 5307 7323 8359
0664 2522 3946 5316 7467 8403
0682 2596 3953 5481 7626 8551
0816 2604 4114 5793 7763 8883
0839 2618 4139 5933 7777 9183
0896 2695 4266 6059 7789 9286
1046 2876 4304 6085 7818 9440
1104 3019 4349 6247 7926 9752
1196 3031 4424 6261 7951 9811
1412 3089 4555 6292 7998 9957
1436 3235 4587 6640 8025
1565 3242 4862 6726 8149

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 913870
2nd Prize Rs.7000/- 24571
3rd Prize Rs.3500/-
13449 13510 35770 46434 46681
57181 68825 79751 81410 92498
4th Prize Rs.200/-
0365 1241 1657 2415 3097
3490 4123 4768 6733 8095
5th Prize Rs.100/-
0141 0995 2913 3582 4197
4268 4773 6742 7167 8793
6th Prize Rs.50/-
0022 1549 3677 5379 7345 9016
0065 1604 3939 5439 7356 9101
0203 1671 3953 5472 7635 9131
0257 1796 4076 5601 7647 9162
0331 1895 4446 5680 7712 9382
0334 1927 4465 5740 7816 9512
0463 1937 4548 5802 7993 9534
0557 2100 4572 6050 8008 9549
0650 2145 4669 6081 8013 9685
0660 2257 4686 6082 8025 9736
0710 2283 4813 6470 8123 9741
0715 2337 4840 6683 8176 9776
0758 2597 4921 6806 8346 9798
1123 2625 5074 6901 8422 9948
1225 2987 5145 6950 8644 9997
1309 3078 5165 7002 8695
1472 3380 5189 7264 8943

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 745681
2nd Prize Rs.7000/- 78361
3rd Prize Rs.3500/-
12620 12965 23141 23787 34996
56237 56906 67623 89487 91322
4th Prize Rs.200/-
0001 3210 4383 4711 4904
5336 5663 6502 8441 9900
5th Prize Rs.100/-
1527 1730 2764 2834 3627
4487 4975 6648 9216 9645
6th Prize Rs.50/-
0257 1727 3570 5645 6762 8911
0367 1755 3653 5667 6900 8915
0444 1772 3841 5706 7096 9074
0463 2038 3991 5722 7212 9112
0477 2223 4136 5783 7356 9140
0482 2287 4196 5793 7487 9196
0522 2332 4252 6039 7781 9199
0612 2414 4265 6140 7799 9206
0629 2434 4650 6264 7806 9207
0960 2635 4804 6327 7846 9374
1211 2810 4808 6390 8108 9490
1331 2930 5029 6397 8139 9593
1409 3201 5066 6448 8258 9871
1511 3299 5221 6482 8759 9901
1539 3386 5465 6525 8785 9964
1578 3400 5499 6532 8836
1666 3493 5592 6726 8859



## రెజ్లర్ వినేశ్ ఫొగట్‌కు స్వగ్రామం 'బంగారు పతకం'

### విభిన్నరీతిలో సత్కరించిన గ్రామపెద్దలు

**బలాలి (హర్యానా), ఆగస్టు 26:** పారిస్ ఒలింపిక్స్‌లో ఫైనల్స్ వరకూ వెళ్లి అధికబరువు నిబంధనతో అనర్హతకు గురయిన భారత రెజ్లర్ వినేశ్‌ఫొగట్‌ను ఆమె స్వగ్రామం అక్కున చేర్చుకుంది. ఆమె స్వగ్రామం హరియాణాలోని బలాలిలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. తాజాగా ఆమె పుట్టినరోజు సందర్భంగా బలాలి గ్రామ పెద్దలు విభిన్న రీతిలో సత్కరించారు. ఆమెను బంగారు పతక విజేతగానే భావిస్తామని ఇప్పటికే ప్రకటించినసంగతి తెలిసిందే. దీనితో వినేశ్ ఫొగట్‌ను ఒక బంగారు పతకంతో ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఒలింపిక్స్‌లో పతకం చేజారడంతో రెజ్లింగ్‌కు వినేశ్ రిటైర్‌మెంట్ ప్రకటించింది. అయితే ఆమె నిర్ణయాన్ని వెనకినకతీసుకునేలా చేస్తామని ఇప్పటికే మహావీర్ ఫొగట్ వెల్లడించారు. తాజాగా బలాలి పెద్దలుచేసిన సత్కార కార్యక్రమంలో వినేశ్‌మాట్లాడుతూ నా పోరాటం ముగియలేదు. భారత అమ్మాయిలకోసం ఇప్పుడే నాపోరాటం ప్రారంభం అయిందని పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో ఆడలేకపోయినపుడు చాలా బాధపడ్డానని, నేనెంతో దురదృష్టవంతురాలిని అని భావించానని కానీ స్వదేశంలో వచ్చిన మద్దతు చూసాక తాను ఎంతో అదృష్టవంతురాలినని అనిపించిందని తెలిపారు. నాకు ఈ పతకం కంటే మరేదీ గొప్ప గౌరవం కానేకాదని వినేశ్‌ఫొగట్ ఆనందంతో వెల్లడించింది.

## హైడ్రా ఒక హైడ్రామా

### హామీల అమలు చేతగాక దృష్టి మరల్చడానికే..

### రుణమాఫీ లెక్కలు కాకి లెక్కలే

### మీడియా సమావేశలో ఎంపి డికె అరుణ ఫైర్



మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త :** హైడ్రా ఒక పెద్ద హైడ్రామా అని, గతంలో కేసీఆర్ కూడా ఇలానే అప్పయ్య సొసైటీని కూల్చివేశారని, ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాకే ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ కొత్త డ్రామా చేస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. నారాయణపేట జిల్లా మక్తల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల కోసమే హైడ్రా ఏర్పాటైందా, ప్రభుత్వాలు మారితే ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు గుర్తొస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పనితీరును హైప్ చేయడానికే హైడ్రా పేరుతో హైడ్రామా వద్దు రేవంత్‌ను జైల్లో పెట్టారన్న కక్ష ఉంటే వాళ్ల మీద తీసుకో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రభుత్వాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 111 జిఓను కొనసాగించాలని తొందరపాటు నిర్ణయాలతో వేరొకరిని బలి పశువులకు చేయొద్దన్నారు. ఎన్నికలకు ముందు రూ.4 వేల పెన్షన్ ఇస్తామంటే ప్రజలు ఓట్లేశారని, మహిళలకు రూ. 2500 అన్నారు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.4 వేల భరోసా ఇవ్వలేదని, అరకొరగా హామీలు అమలు చేసి సుంబురాలు సంబరాలు అంటున్నారేందని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ పూర్తయిందని అనడం పచ్చి మోసం, దగా రాష్ట్రం అప్పుల పాలైందని నాటకాలు అడుతున్నారన్నారు. దమ్ముంటే మహిళలకు రూ. 2500 ఇవ్వాలని, పెన్షన్ రూ.4 వేలు ఇవ్వాలని, పేదల పెండ్లిళ్లకు లక్షసాయంతోపాటు తులం బంగారం అన్నారు..ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. కళాశాల అమ్మాయిలకు స్కూటీలు ఎక్కడ? ఒక్కో ఏడాది ఒక్కో హామీ నెరవేరుస్తారా ఏంటి అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని, ఇసుక, మట్టి దందాలపై మక్తల్లో జరిగినంత ఇసుక దందా,మట్టి దందా ఎక్కడ జరగదేమో, పొలాలు, చెరువుల్లోని ఒండ్రుమట్టిని తరలిస్తుంటే ప్రభుత్వం ఎలా అనుమతులు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం థర్మల్ విద్యుత్‌కు ఐదు జాతీయ పురస్కారాలు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఐదు జాతీయ పురస్కారాలు లభించాయి. 2024 సంవత్సరానికి గాను ప్రభుత్వ రంగ కంపెనీల్లో అత్యుత్తమంగా పనిచేసే విభాగాలకు జాతీయ అవార్డులకు ఎంపిక చేయడంలో భాగంగా రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఇవి వచ్చాయి. ఈ థర్మల్ విద్యుత్ కేంద్రానికి 5 విభాగాల్లో మూడు గోల్డ్, 2 బ్రాంజ్ అవార్డులకు ఎంపికైంది. గ్రామీణ క్రీడలను ప్రోత్సమించడం, స్పోర్ట్ ప్రమోషన్ తోపాటు, మాన వనరుల విభాగంలో వైవిధ్యం అనే మూడు అంశాలకు గోల్డ్ అవార్డులు దక్కాయి. అలాగే మానవ వనరుల సద్వినియోగం, అవగాహన కల్పించడం, సీఎస్ఆర్‌లో రెండు బ్రాంజ్ అవార్డులు వచ్చాయి. ఈ మేరకు కేరళలోని కోజికోడ్‌లో జరిగిన నేషనల్ అవార్డుల కార్యక్రమంలో రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం హెచ్ఆర్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగాల అధికారలు ప్రజ్ఞాని ప్రియదర్శిని, రూపాలి రంజన్‌లకు కేరళ మంత్రి మహమ్మద్ రియాస్ ఈ అవార్డులను ప్రదానం చేశారు.

## ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి ఢీకొన్న టెంపో

### ఎస్ఐకి గాయాలు.. కుమార్తె మృతి

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 26, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ ఎస్ఐ గాయపడగా ఆయన కుమార్తె అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పంజగుట్ట పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్పీ ఎఫ్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మేడా శంకర్‌రావు సోమవారం ఉదయం కుమార్తె ప్రసన్నతో కలసి సోమాజీగూడలోని ఎఐజి ఆస్పత్రికి చెకప్ కోసం బయలు దేరాడు. మార్గమధ్యంలో బేగంపేట ఫ్లైఓవర్ ప్రాంతంలోకి వచ్చేసరికి శంకర్‌రావు నడుపుతున్న ద్విచక్రవాహనాన్ని వెనుక నుండి అతివేగంగా వచ్చిన టెంపో ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న శంకర్‌రావు కుమార్తె ప్రసన్న కిందపడి పోయి తీవ్రగాయాలతోపాటు అధిక రక్తస్రావమైంది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆసుపత్రికి తరలించేలోపే ప్రసన్న మృతి చెందింది. గాయాలపాలైన శంకర్‌రావును సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రసన్న మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీఆసుపత్రికి తరలించారు. టెంపో డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పంజగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ క్రీడారంగంలో నం.1గా ఎదగాలి

### నేషనల్ స్పోర్ట్స్‌డే పోస్టర్ ఆవిష్కరణ

### పాల్గొన్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం



**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** తెలంగాణ భవిష్యత్తులో క్రీడారంగంలో నం.1గా ఎదగాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పాఠశాల దశ నుంచి క్రీడల్లో రాణించేలా ప్రోత్స హించాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే పోస్టర్, టీ షర్ట్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ స్పోర్ట్స్ సలహాదారు జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ఈనెల 29న ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ డేలో భాగంగా పోస్టర్, లోగో ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఇటీవల కొరియా దేశం వెళ్లినప్పుడు అక్కడి క్రీడా సంస్థలు, క్రీడాకారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన తరువాత తెలంగాణలో కూడా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ప్రకటించారని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులను వారి నైపుణ్యాలను బయటికి తెచ్చే విధంగా ప్రభుత్వం సంకల్పం తీసుకుందన్నారు. తెలంగాణలో క్రీడలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈనెల 29న గచ్చిబౌలి స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేస్తారనీ, ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్పోర్ట్స్ కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం తెలిపారు.

## రుణమాఫీ కాని రైతుల సర్వే ప్రారంభం

### ఫిర్యాదుదారుల ఇంటికి వెళ్లి వివరాల సేకరణ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రుణ మాఫీ కాని రైతుల వివరాలను నమోదు చేసేందుకు వ్యవసాయ శాఖ సిద్ధమైంది. ఇందుకు తెలంగాణ వ్యాప్తంగా సోమవారం నుండి సర్వే చేపట్టింది. అర్హులై ఉన్నా వారి పంట రుణాలు మాఫీ కాని రైతుల ఇంటికి వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు. ఇందుకోసం రైతు భరోసా పంట రుణ మాఫీ యాప్‌ను వ్యవసాయ శాఖ రూపొందించింది. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులై ఉండి, రేషన్ కార్డు లేక, ఇతర కారణా వల్ల రుణ మాఫీ వర్తించని రైతుల వివరాలను ఈ యాప్‌లో నమోదు చేస్తున్నారు.
రుణ మాఫీ వర్తించని వారి ఇంటికి వెళ్లి సమాచారం తెలు సుకుని యాప్‌లో వాటని రికార్డు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. నమోదు అనంతరం రైతుల నుండి ధృవీకరణ పత్రం తీసుకోవడంతో పాటు, స్థానికి పంచాయితీ కార్యదర్శి సతకం కూడా తీసుకుంటున్నారు. కాగా 2 లక్షల రూపాయల వరకూ రుణ మాఫీ చేసినా తమకు వర్తించ లేదని రైతులు వ్యవసాయ, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు. వారి ఖాతాలను తనిఖీ చేసినప్పుడు రేషనల్ కార్డు లేకపోవడం, కుటుంబ నిర్ధారణ కాకపోవడం తదితర సమస్యలు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో ఫిర్యాదలు ప్రకారం ఇంటికవి వెళ్లి వారి రుణఖాతాలు, ఆధార్ కార్డులను తనిఖీ చేస్తున్నారు. అనంతరం కుటుంబ సభ్యుల వివరాలను తీసుకుని యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. రుణాలున్న వారే కాకుండా 18 ఏళ్ల దాటిని వారి కుటుంబ సభ్యుల ఫొటోలు కూడా సేకరిస్తున్నారు. దీంతో పాటు, యజమాని రుణ ఖాతా, బ్యాంకు బ్రాంచి వివరాలతో పాటు, రుణ మాఫీ కోసం కుటుంబ సభ్యుల వివరాను ఇష్టపూర్వకంగా రాసి ఇస్తున్నట్లు పేర్కొంటూ సతం చేస్తున్నారు.

## అసెంబ్లీ స్పీకర్ సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎక్స్ వేదికగా వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమర్ సోషల్ మీడియా ఎక్స్ ఖాతాను కొందరు హకింగ్ చేశారు. హ్యాకింగ్ జరిగిన సమయంలో హ్యాకర్ ముష్కరులు కొని వీడియోలను పోస్టు చేశారు. ఈ విషయాన్ని స్పీకర్ టెక్నికల్ టీమ్ వెంటనే అందుకు సంబంధించిన చర్యలు తీసుకొంది.ఈ విషయం స్వయంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎక్స్‌వేదికపై నుంచి ట్వీట్ చేశారు. ఎక్స్‌వేదికను హ్యాకర్‌లు వారి అదుపులోకి తీసుకొని నా వ్యక్తిగత ఖాతాల నుంచి అభ్యంతరకరమైన వీడియోలు పోస్ట్ చేశారనిదానికి నాకు ఏలాంటి సంబంధంలేదని ఆయన తెలిపారు.

### సెప్టెంబర్ 1 నుంచి ధరల పెరుగుదలపై

## దేశవ్యాప్త నిరసనలు

### హైడ్రా కొనసాగిస్తేనే సిఎం రేవంత్‌కు ప్రజల మద్దతు: సిపిఐ నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్టు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 1 నుంచి 7వ వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో అక్రమ కూల్చివేతలు పులి మీద స్వారీ లాంటిదని.. దానికి భయపడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పులి మీదనుంచి దిగితే పులి ఆయననే తినేస్తుందని.. అలా కాకుండా కూల్చి వేతలతో ముందుకెళితే ప్రజల మద్దతు లభిస్తుందని నారాయణ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో పార్టీ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాష, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాలమల్లేష్‌తో కలిసి నారాయణ మీడియాతో మాట్లాడారు. గవర్నర్ చేత కర్ణాటక ప్రభుత్వాన్ని దెబ్బకొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని.. ఇది ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తుందని.. ఇటువంటి చర్యలు ప్రమాదకరమని, బీజేపీనే మోడీపై తిరుగు బాటు చేస్తుందని నారాయణ హెచ్చరించారు. బడాబాబుల కట్టడాలను కాపాడుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలను సాకుగా చూపే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైడ్రా అంశంలో రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని అయితే.. పేదలు, మధ్యతరగతి వారి ఇళ్లస్థలాల జోలికి వెళ్లకూడదని సూచించిన నారాయణ.. వారి స్థలాలను క్రమబద్ధీకరించాలని లేదా వారికిప్రత్యామ్నాయం చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హీరో నాగార్జున తాము చెరువుల్లో నిర్మించలేదని, టేపులతో కొలవాలని చెబుతున్నారని.. చెరువులు కబ్జాచేసిన తరువాత ఇంకా టేపు లతో కొలవడం ఏమిటని నారాయణ ప్రశ్నించారు. కేంద్రం కొత్తగా తీసు కొచ్చిన న్యాయచట్టాల్లో కొన్ని ప్రజలపై దౌర్జన్యం చేసేలా ఉన్నాయని మరో జాతీయ కార్యదర్శి అజీజ్ పాష విమర్శించారు. బేషరతుగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ తెలిపారు.

## సింధుదుర్గ్ జిల్లాలో కుప్పకూలిన ఛత్రపతి భారీ విగ్రహం





**ముంబయి, ఆగస్టు 26:** ప్రధాని నరేంద్రమోడీ గత ఏడాదిఅట్టహాసంగా ప్రారంభించిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం కుప్పకూలింది. సోమవారం హటాత్తుగా ఈ 35 అడుగులవిగ్రహం కూలి పోవడంపై విపక్షాల విమర్శలకు కేంద్రంగా మారింది. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లా రాజ్‌కోట్ పోర్ట్‌లో ఈ విగ్రహం మధానయహ్నం ఒంటిగంట ప్రాంతంలో కూలిపోయినట్లు అదికారులు తెలిపారు.
విగ్రహం కూలిపోవడానికి ఇదమిద్ధమైన కారణం తెలియరాలేదు. అయితే గడచిన రెండుమూడు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు ఈదురుగాలులు అందుకు కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. సీనియర్ అధికా రులు జిల్లా యంత్రాంగం హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకోగా విగ్రహం కూలిపోవడానికి కారణాలు ఏమేరకు నష్టం జరిగిందనే దానిపై నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గత ఏడాది డిసెంబరు నాలుగున నేవీడే సందర్భంగా ఈ విగ్రహం ఆవిష్కరించారు.
రాజ్‌కోట్ పోర్టులో జరిగిన వేడుకల్లో కూడా ఆనాడు పాల్గొన్నారు. విగ్రహం కూలిపోవడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ మంత్రి జయంత్‌పటేల్ ఆరోపించారు. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వం పెద్దగా పట్టించు కోలేదని కేవలం ప్రధానితో విగ్రహావిష్కరణ చేయిం చడంపైనే దృష్టిపెట్టిందని విమర్శించారు. కొత్త టెండర్లు పిలవడం, కమిషన్లు తీసుకుని కాంట్రాక్టులు ఇవ్వడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఎద్దేవాచేసారు.
కాగా విగ్రహ నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటించారని శివసేన థాకరే ఎమ్మెల్యే వైభవ్ నాయక్ ఆరోపించారు. బాధ్యతనుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, విగ్రహ నిర్మాణం, ఏర్పాటు చేసిన వ్యక్తులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్‌చేసారు. భారీ విగ్రహం కుప్పకూలిన ఘటనపై సమగ్ర సమాచారం తనకు రాలేదని మహారాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కర్ తెలిపారు.
అయితే ఘటనపై సమగ్ర విచారణజరుపుతామని సింధుదుర్గ్ గార్డియన్ మంత్రి అయిన ప్రజాపనులశాఖ మంత్రి రవీంద్రచవాన్ చెప్పినట్లు వివరించారు.


## త్వరలో రెగ్యులర్ డిహెచ్ నియామకం

### ప్రభుత్వానికి ఐదుగురి పేర్లతో జాబితా

### వారం రోజుల్లో ప్రధాన ఆస్పత్రులకు సూపరింటెండెంట్లు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజారోగ్య సంచాలకుడి (డైరెక్టర్ ఆఫ్ హెల్త్) పోస్టు రెగ్యులర్ హోదాలో త్వరలో భర్తీ కానుంది. ప్రస్తుతం ఇన్‌చార్జి డిహెచ్‌గా డా.రవీందర్ నాయక్ కొనసాగుతున్నారు. ఇటీవలే వైద్య, ఆరోగ్య శాఖలో బదిలీల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం రెగ్యులర్ డిహెచ్ నియామకంపై దృష్టి సారించింది. ఈ పోస్టుకు అర్హత ఉన్న వారి జాబితాను పంపాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా ఇన్‌చార్జి డిహెచ్‌ను ఆదేశించారు. దీంతో ఇన్‌చార్జి డిహెచ్ సీనియార్టీ ప్రకారం ఐదుగురి పేర్లతో జాబితాను పంపారు. ఈ జాబితాలో ప్రస్తుతం ఇన్‌చార్జిగా కొనసాగుతున్న డా.రవీందర్‌నాయక్‌తో పాటు అమర్‌సింగ్ నాయక్, మోజీరాం రాథోడ్, డా.కె.పద్మజ, డా.పుష్ప ఉన్నారు.
కాగా, సీనియార్టీ ప్రకారం ముందు వరుసలో ఉన్న వారికి డిహెచ్ బాధ్యతలు అప్పగించాలనే నిబంధనలు ఉన్నందున డా.రవీందర్ నాయక్‌కే ఆ పదవి దక్కే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం కూడా సీనియార్టీనే ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని 18 బోధనాసుపత్రులకు ఈనెలాఖరు నాటికి శాశ్వత ప్రాతిపదికన సూపరింటెండెంట్ల నియామకం జరుగనుంది. గత నెల చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా ఈ ఆసుపత్రుల సూపరిం టెండెంట్లు ఇతర చోట్ల నియమితులయ్యారు. దీంతో ప్రస్తుతం ఆయా ఆసుపత్రుల్లో ఇంచార్జిలు సూపరింటెండెంట్లుగా కొనసాగుతున్నారు.
అదనపు వైద్య విద్య సంచాలకుల హోదా ఉన్న వారిని బోధనాసుపత్రులకు సూపరింటెండెంట్లుగా నియమించాలనే నిబంధనలు ఉన్నాయి. దీంతో వారందరి జాబితా తయారు చేసి త్వరలోనే పదోన్నతులు ఇచ్చి సూపరింటెండెంట్లుగా నియమించే అవకాశం ఉంది.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి



### సభ్యత్వ నమోదులో గుజరాత్‌తో పోటీపడాలి

### రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ ఎంపి రఘునందనరావు పిలుపు

### జాతీయవాదం ఉన్న ఏకైకపార్టీ బిజెపి: చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**మొయినాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** బిజెపి పుట్టినప్పుడు దేశంలో రెండు ఎంపీ సీట్లు గెలిచింది, అది ఒక్కటి గుజరాత్, తెలంగాణలో మాత్రమే గెలిచిందని, గుజరాత్‌లో బిజెపి 7 సార్లు అధికారంలోకి వచ్చింది, తెలంగాణలో ఏమైందని తెలంగాణలో అధికారంలోకి రావడం ఇంకా ఎంతో దూరంలో లేమని, గట్టిగా పనిచేసి సభ్యత్వ నమోదును సక్రమంగా చేయగలిగితే వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, స్థానిక ఎన్నికల్లో సత్తా చాటితే వచ్చే ఎన్నికల్లో అధికారం మనదేనని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. సోమవారం మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ చౌరస్తాలో ఉన్న చాందిని గార్డెన్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హజరయ్యారు, ఈ సందర్భంగా రఘునందర్‌రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యాకర్తల పునాదుల నుండి ఎదిగిన పార్టీ అని, పార్టీ ఎదుగాలంటే పార్టీ బలం సభ్యత్వ నమోదు ప్రధానమైనదన్నారు. అధికారానికి బిజెపి దగ్గరలో ఉందని, 16 ఎంపీల్లో 8 గెలిచామన్నారు, రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలంటే సభ్యత్వనమోదు అతికీలకమన్నారు. సభ్యత్వ నమోదులో గుజరాత్‌తో తెలంగాణ పోటీ పడాలన్నారు, తెలంగాణలో రంగారెడ్డి జిల్లా ముందుండాలన్నారు, నాకు పార్టీ పెద్దలు రంగారెడ్డి జిల్లా కు సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌గా ఏ నమక్కంతో పంపించారో, రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకులు, కార్యాకర్తలు ఆ నమ్మకం నిలబెట్టాలన్నారు, సెప్టెంబర్ 1న దేశప్రధాని నరేంద్ర మోడీ, నడ్డా సమక్షంలో మొదటి సభ్యత్వ నమోదు తీసుకోని ఈ కార్యాక్రమానికి ప్రారంభిస్తారని తెలంగాణలో సెప్టెంబర్ 3న మొదలవుతుందన్నారు. చేవెళ్ల ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు 18కోట్ల పైన బిజెపి పార్టీ కి మాత్రమే ఉందన్నారు, దేశంలో జాతీయవాదం ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీనే అన్నారు, కాంగ్రెస్ పార్టీకి ఏ వాదం ఉందో వారికి తెలియని స్దితిలో ఉన్నారని, రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని, రంగారెడ్డి జిల్లాకు రఘునందన్ లాంటి మంచి మేదస్సు కలిగాన వ్యక్తిని ఇన్‌చార్జ్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎబివిపి నాయకులను కూడ బాగస్వామ్యం చేయాలన్నారు.


**ఇ-వేలం ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి సమాచారం నిమిత్తం ప్రకటించునది ఏమనగా సికింద్రాబాద్, 01 EME సెంటర్ యొక్క 2వ శిక్షణా బెటాలియన్ వద్ద నిలబడి ఉన్న 203 నం॥ల ఆకుపచ్చని వివిధ కేటగిరీల చెట్లు 17.09.2024న ఉ.11.00 గం.లకు ఇ-వేలం ద్వారా విక్రయ పరిష్కారం చేయబడునని తెలియ జేయబడడమైనది. కాంట్రాక్టర్‌కు, ఆ చెట్లు 09.09.2024 నుండి 10.09.2024 ఉ.11.00 గం. వద్ద చూపబడును. కాగోరు బిడ్డర్, స్థానిక మిలటరీ అథారిటీ (మొబైల్ నం: 9024710690, 8639895052)తో సంప్రదించడం ద్వారా సదరు చెట్లు మరియు లొకేషన్‌ను తనిఖీకి, చూడడానికి అనుమతింపబడుదురు. ఇ-వేలంలో పాల్గొనడానికి ఇ-వేలం పద్ధతి ప్రభుత్వ పోర్టల్ https://eauction.gov.in/eAuction/app దయచేసి దర్శించండి.

సం/- (C. దినేష్ కుమార్ రెడ్డి, IDES)
డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్
T & AP సర్కిల్, సికింద్రాబాద్

**NMDC Limited**
(A Government of India Enterprise)
Khanij Bhavan, 10-3-311/A, Castle Hills, Masab Tank, Hyderabad – 500 028.
Corporate Identity Number (CIN) : L13100TG1958GOI001674

**CONVENING OF 66th ANNUAL GENERAL MEETING THROUGH VC/OAVM**

NOTICE is hereby given that the 66th Annual General Meeting (AGM) of the members of the Company will be held on **Tuesday, 24th September, 2024 at 11.30 A.M.** through Video Conferencing ("VC")/Other Audio Visual Means ("OAVM") without physical presence of members at a common venue, in compliance with applicable provisions of the Companies Act, 2013, Rules made thereunder and SEBI (Listing Obligations & Disclosure Requirements) Regulations, 2015 read with all applicable circulars issued by Ministry of Corporate Affairs (MCA) and SEBI, from time to time, to transact the businesses set out in the Notice of the said AGM.

Members may note that in compliance with the aforementioned circulars, the Notice of 66th AGM and Annual Report for the financial year 2023-24 will be sent only by email to all the members of the Company whose email addresses are registered with the Company's Registrar and Transfer Agent ("RTA")/ Depository Participant(s). Further, the said documents will also be made available on the company's website i.e. **www.nmdc.co.in** and website of the Stock Exchanges i.e. **www.nseindia.com** and **www.bseindia.com.**

The detailed instructions for attending the AGM, remote e-voting for shareholders holding shares in dematerialized mode, physical mode and for those whose email IDs are not registered, will be provided in the Notice of AGM in due course. Shareholders will have an opportunity to join and participate in the 66th AGM through VC/OAVM facility only and cast their vote on the items of business as set forth in the Notice of AGM through remote e-voting prior to AGM and through electronic voting system during the AGM.

Members holding shares in physical mode and who have not registered/updated their e-mail IDs/mobile number/bank details for receiving dividends, are requested to update the same by sending an email at **info@aarthiconsultants.com** with a signed letter mentioning folio no., name of shareholder(s), address, mobile no., bank details, scanned copy of share certificate (front and back), self-attested copy of PAN and address proof etc. Further, Members who are holding shares in demat mode and have not registered/updated their e-Mail ID/mobile numbers/bank details are requested to update the same with their respective Depository Participant.

For NMDC Limited
Sd/-
A S Pardha Saradhi
Executive Director &
Company Secretary

Place: Hyderabad
Date : 26.08.2024

వార్త

నిరంతరం నిన్ను ఎవరో కనిపెట్టి చూస్తున్నారన్న స్పృహతో నీవు ప్రవర్తించు.

-ఎమర్సన్

# సూత్రధారులే మూలం!


ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా, మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్ర చందనం దుంగల స్మగ్లింగ్‌ను నియంత్రించలేకపోతున్నారు. అరుదైన, ప్రపంచంలో ఎక్కడా దొరకని ఎర్ర చందం వృక్షసంపదను కాపాడేందుకు పాలక పెద్దలు తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన అన్ని హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు ఆ వృక్షసంపదను కాపాడేందుకు కృషి చేస్తున్నారు. పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెలువడడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడం లేదు. ఇందుకు వారు తుపాకులువంటి మారణాయుధాలను కూడా వాడుతున్న విషయం వారివద్ద నుండి స్వాధీనం చేసుకుంటున్న తుపాకులే సజీవ సాక్ష్యం. ఈ యేడాది ఫిబ్రవరిలో ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే సహచర ఉద్యోగులు ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని వెంబడించి కొంతదూరం వెళ్లిన తర్వాత పట్టుకోగలిగారు. అందులో ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. నిందితులను తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన ఈవృక్ష సంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలి కోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్నకూలీలే పట్టుబడుతున్నారు తప్పవారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరిది ఉందో కథలుకథలుగా చెప్తారు. అయినా పాలక పెద్దలు ఆవైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ప్రపంచంలో ఎక్కడా దొరకని ఈ ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో మాత్రమే ఈ వృక్షసంపద విస్తరించి ఉంది. వీటిని 1973లో అరుదైన వృక్షాల జాబితా సైట్స్ (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్‌డేంజర్డ్ స్పైస్)లోకి చేర్చారు. ఆనాటి నుంచి ఎర్రచందం దుంగలు ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈవృక్షాలను సంరక్షించేందుకు పాలకులు పటిష్టమైన చర్యలే తీసుకున్నారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి భారత్‌లో పెద్ద గిరాకీలేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడం కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడం ఎర్రచందనాన్ని స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్రమార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుంచి సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డు మార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు.ఢిల్లీ, చండీఘడ్ గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదే కాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచి కూడా ఈ రవాణా యధేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. ఈచెట్లు కేవలం వెలుగొండ, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణం ఏమిటో ఇప్పటికీ మన శాస్త్రవేత్తలు కనుక్కోలేకపోతున్నారు. 1700 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధ ప్రాంతాలకు చివరకు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. చెట్లు అనుకున్న రీతిలో పెరగడం లేదు. పెరిగినా నాణ్యత లభించడం లేదు. ఇక ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? తదితర విషయాల్లో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత తప్పని తేలిపోయింది. అణుఇంధన తయారీలోనూ, శృంగార సామాగ్రి తయారీలోనూ వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ తాము వాటిని ఎందుకు కొంటున్నామో, ఎందుకు ఉపయోగిస్తున్నామో తదితర అంశాలు ఏవీ బయటకు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్ల రూపాయల వరకు ధరపలుకుతుందని చెప్తారు.అందుకే రాయలసీమలోని కొన్ని మాఫియా ముఠాలు కొందరు ఫ్యాక్షన్‌నేతలు, మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీ పోలీసుశాఖ సిబ్బంది,అధికారుల్లో కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి.చట్టాల్లోనిలోపాలు, లొసుగులుకూడా స్మగ్లర్ల పాలిటవరంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. కడుపు కూటికోసం ఈ చెట్లను కూల్చేందుకు వస్తున్న కూలీలు పాత్రధారులే. వీరివెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ స్మగ్లింగ్ ఆగుతుంది.

> తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



శామ్యూల్‌జాన్సన్

> ధనం ఉండి మిత్రులను సంపాదించడం సులభం. అది లేకుండా మిత్రులను కలిగి ఉండటం గొప్పతనం.



బర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### అప్పరహిత భారత్ సాధ్యమేనా?

ఒక్కమాటలో నిర్భయంగా చెప్పాలంటే అప్పు చేయనిది ఉప్పులేని పప్పుకూడు కూడా పుట్టదు. ఒక్కపూట కూడా గడవదు గాక గడవదు అన్న విధంగా ఉంది నేడు మన భారతదేశ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులు.ఎందుకంటే 2014లో ఎన్డీయే అధికారంలోకి వచ్చేసరికి భారతదేశ అప్పు 45లక్షల కోట్లు. ప్రస్తుతం మనదేశం అప్పు దాదాపు ట్రిలియన్ అంటే 120 లక్షల కోట్లు దాటింది. ఇక 70 యేళ్లకు 45 లక్షల కోట్లు అయితే కేవలం ఏడేళ్లలో 75 లక్షల కోట్లు అయింది. ప్రతిరోజు 500 కోట్లు అప్పు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, వంట గ్యాస్ సిలిండర్ల ధరలు ఆకాశాన్ని అంటడం,ప్రభుత్వ ఆస్తులఅమ్మకం ఈ డబ్బంతా ఎక్కడికిపోతుంది అనేది సమాధానం లేని మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతున్నది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### హామీలను అమలుపరచండి

మేము అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలవరకుక్రాప్‌ఎలోను మాఫీచేస్తామని ఎన్నికలకు ముందు వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పథకాన్ని ప్రకటించడంతోపాటు, ఎన్నికల ప్రకారంలోరేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9తారీఖు రైతులందరికి ఒకే దఫాలో రెండులక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించినందుకు రైతులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల తర్వాత రుణమాఫీకి శ్రీకారం చుట్టిన రేవంత్‌రెడ్డి 2018డిసెంబర్ నుండే రుణమాఫీ అంటూ సన్నాయినొక్కులు నొక్కడంతో అంతకుముందు బిఆర్‌ఎస్‌పార్టీ హయాంలో రుణమాఫీ అమలుకానీ రైతులను ప్రస్తుత ప్రభుత్వం ముంచిందని విమర్శలు చేస్తున్నారు.

-బూర్గుపల్లి కృష్ణయాదవ్, హైదరాబాద్

### రైతు ప్రభుత్వం

దేశవ్యాప్తంగా వేలాది మంది మానసిక క్షోభకు వందలాది మంది రైతుల మరణాలకు కారణం అవటం తప్ప బిజెపి రైతులకి చేసిందేమీ లేదు. ఇప్పుడు తెలంగాణ రైతుల కోసం పోరాటాలు చేస్తామంటున్నారు. వారి కోసం ఎలాంటి త్యాగాలు చేయడానికైనా సిద్ధమంటున్నారు. అంతా బూటకం. రైతులు వీరిని నమ్మరు.

-మిథునం, హైదరాబాద్

### అభివృద్ధికి మరో కోణం

మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. అందులో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంతో దురదృష్టకరం. ఇది మరవకముందే మరో పేలుడు సంభవించింది. ఇది ముమ్మాటికీ ఫ్యాక్టరీ యాజమానుల నిర్లక్ష్యమే. గత ప్రభుత్వంయెడాపెడా ఫ్యాక్టరీలకు అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వంఅన్నిపరిశ్రమలో ముమ్మర తనిఖీలుచేపట్టాలి. కేవలం పరిశ్రమలతోనే అభివృద్ధి జరుగుతుంది అనిభావించే ఏ రాష్ట్రంలోనైనా ఇటువంటి సంఘటనలు మరో కోణాన్ని చూపిస్తాయి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పొరుగుసేవల సిబ్బందికి న్యాయం చేయాలి

ప్రభుత్వ యంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఏళ్లతరబడి వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుంది. అతి తక్కువ జీతాలతో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈసిబ్బందిపై ప్రభుత్వం దయచూపాలని కోరుతున్నారు. కనీస వేతన ఫార్ములాని అమలుపరిచి సిబ్బందికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ కుటుంబం బతకడానికి కావలసిన కనీస అవసరాలను, ఆర్థికసూచీని ఆధారం చేసుకొని వేతనాలను కనీసం 28వేల నుంచి 35వేల వరకు పెంచవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు అన్ని శాఖల్లో కూడా పొరుగు సేవలు సిబ్బంది రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

-బడగల సురేష్, శ్రీకాకుళంజిల్లా

### దేవాలయాల భూములను కాపాడాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక దేవాలయాల భూములు అక్రమంగా ఆక్రమించబడి,అనవసరమైన నిర్మాణాలకు ఉపయోగపడుతున్నాయి.ఈకారణంగా దేవాలయాలు తమ పూజా కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి. భూముల ఆక్రమణలను నివారించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలి. భూముల రక్షణ కోసం ముఖ్యమైన చట్టాలు, నిబంధనలు ఉండాలి. ఇలాంటి చట్టాలు రూపొందించి, వాటిని కఠినంగా అమలు చేయడం అవసరం. దేవాలయాల భూములను కాపాడేందుకు ప్రత్యేక ఆర్డినెన్స్‌లు కూడారూపొందించాలి. దేవాలయాల భూముల రక్షణకు ప్రజల సహకారం చాలా ముఖ్యం. దేవాలయాలు, వారి నిర్వాహకులు, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తే, భూముల పరిరక్షణ సాధ్యమవుతుంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# ఉక్రెయిన్, రష్యా పోరుతో ప్రపంచ శాంతికి ముప్పు!

***మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరుపక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకుతోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!.***



రావులపాటి సీతారాంరావు

ఇండియా 'న్యూట్రల్' కాదు'శాంతి' వైపు ఉంటుంది అన్న ఒక్క సౌక్యంతో ప్రధాని మోడీ ఉక్రెయిన్ ప్రసిడెంట్ జెలెన్‌స్కీతో మనదేశం విదేశాంగ విధానాన్ని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ విధమైన విధానం పాటించడం ఎంతవరకు ఆచరణాత్మకంగా ఉండటంతోపాటు ఆమోదయోగ్యంగా ఉంటుందనేది భవిష్యత్తు నిర్ణయిస్తుంది. గ్లోబల్ ఆధితప్యం కోరే చైనా ఈ విధానానికి ఎంతవరకు మనదేశానికి ఆచరణలో అడ్డుపడకుండా ఉంటుందో ముందు ముందు తెలుస్తుంది. రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత మన ప్రధాని జెలెన్‌స్కీతో ఉక్రెయిన్ దేశంలో కలవటం విదేశాంగా విధానంలో 'బాలెన్సింగ్ యాక్ట్'గానే నిపుణులు చెప్పటంలో ఆశ్చర్యపడాల్సిన అవసరమేమీలేదు! ఫిబ్రవరి2022 సంవత్సరంలో రష్యా, ఉక్రెయిన్ దేశంలో యుద్ధం మొదలు పెట్టింది. ఇండియా ఈ రెండు దేశాలకూ ఆ విషయంలో సమాన దూరంలోనే ఉంది ఇంతవరకూ! యుఎన్‌ఓ తీర్మానాలు ముఖ్యంగా రష్యాను విమర్శించే విషయంలో చర్చకు వచ్చినప్పుడు ఇండియా పాల్గొనలేదు.పశ్చిమ దేశాలు రష్యా ఆయిల్ దిగుమతులు యుద్ధ పరికరాలు లాంటి వాటిపై సాంక్షన్లు విధించినప్పుడూ మౌనాన్నే పాటించింది. జి-20 సమ్మిట్‌లో గత సంవత్సరం తమదేశాన్ని చేర్చమని ఉక్రెయిన్ అడిగినప్పుడూ స్పందించలేదు. రష్యాకు సంబంధించినంతవరకూ ఉక్రెయిన్ విషయంలో ఇప్పటివరకూ ఆచితూచి అడుగేయడం నిస్సందేహంగా ఉక్రెయిన్‌కు నచ్చటం లేదు. ఈ విషయంలో ఇండియా మరింత చొరవ తీసుకొని రష్యా దాడులను అదుపులో ఉంచేందుకు ఉక్రెయిన్ సహకరించాలని కోరుతున్నందువల్ల ప్రధాని మోడీ రష్యా పర్యటనను కూడా స్వాగతించలేదు. అయితే 1991లో ఉక్రెయిన్ స్వాతంత్ర్య సముపార్జన తర్వాత ఇండియా ప్రధాని, మొదటి పర్యటన కావించటం ఒకవిధంగా గమనించదగ్గ పరిణామమే అని ఉక్రెయిన్ కూడా భావిస్తున్నది. ఈ పర్యటన ఇండియా పాలసీలో కొంత మార్పుకు దారితీస్తుందేమోనని కూడా ఆ దేశం ఆశాభావంతో ఉన్నది. పర్యటన దినాలు తక్కువే అయినా ఇరుదేశాల నాయకులు రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాల గురించి సంఘర్షణ గురించి మనసు విప్పి మాట్లాడుకోవటం జరిగిందని విదేశాంగ విధాన నిపుణులు ఒక అంచనాకు వచ్చారు. ఇద్దరు నాయకులు యుద్ధంలో చిన్న పిల్లల మృతి సందర్భంగా ఏర్పరిచిన మెమొరియల్ సందర్శించి నివాళులు అర్పించారు. అయితే ఇతర విదేశీ నాయకులు 2022 నాటి నుంచి సందర్శించే విధంగా యుద్ధంలో చనిపోయిన వారి బంధువులను కానీ గాయ పడిన వారిని కానీ, సివిలియన్స్‌ను కానీ మోడీ కలిసే ప్రయత్నం చేయలేదు. ఇరుపక్షాలు మాత్రం నాలుగైదు ఒడంబడిక పత్రం మీద సంతకాలు చేశాయి. వ్యవసాయం, మెడికల్, కల్చర్, కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పాటులాంటి విషయాల్లో ఈ అగ్రిమెంట్లు జరిగాయి. మరింత లోతుగా మరిన్నిముఖ్య విషయాలు చర్చల్లో వచ్చినట్లుగా లేవు. స్ట్రాటజిక్ స్నేహం కానీ, టెలికాం, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్‌లాంటివి ఉక్రెయిన్ రిక్వెస్ట్ చేసిన విషయాలు మాట్లాడుకోవడం జరుగలేదు. నవంబర్‌లో దేశ రాజధాని క్యైవ్‌లో సమ్మిట్ జరపాలని, అందులో ఇండియా చొరవతీసుకొని



ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చేందుకు గణనీయమైన రోల్ పోషించే విషయంలో ప్రధాని మోడీ ఒక మార్గాన్ని చూపించాలని ఉక్రెయిన్ అభిలషిస్తున్నది. ప్రధాని మోడీ అంతర్జాతీయ స్థాయిలో పెద్ద నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచదేశాల నాయకులలో వేళ్లమీద లెక్కపెట్టే ఇద్దరు ముగ్గురు నాయకులలో ఒకరుగా ఉన్నారు. శాంతి ప్రతిపాదనలు మోడీ అగ్రదేశాలకు సూచిస్తే కచ్చితంగా ఈ సంఘర్షణ సమిసిపోవడానికి అమెరికా, చైనా లాంటి దేశాలు కూడా కాదనలేని పరిస్థితి. గ్లోబల్ సౌత్‌కు సంబంధించిన అగ్రనాయకుడిగా మోడీచొరవ తీసుకోవటం కూడా ఇండియాకు లాభమేమో.యూరప్ దేశాలపై యుద్ధ నీలినీడలు తొలగిపోవటం వల్ల విధించిన సాంక్షన్లు తొలగిపోయే అవకాశం ఉంది. దానివల్ల అభివృద్ధి దిశలో నడుస్తున్న ఆసియా దేశాలకు అభివృద్ధి కుంటుపడకుండా ఆర్థికంగానే మేలు జరుగుతుంది. అయితే ఇండియా ఈ విషయంలో సంఘర్షణలో ఇరుక్కున దేశాలకు సందేశాలు పంపటం తప్ప పూర్తి చొరవతో పరిష్కారంలో భాగం కావాలనే దృక్పథాన్ని కనపర్చలేదు. ఇరుదేశాలు ప్రత్యక్షంగా చర్చలు చేయాలనే కోరికతోనే ఇండియా ఇప్పటి వరకూ ఉంది. ప్రధాని ఈ పర్యటన అందుకు దారితీస్తుందని అనుకున్నారు కానీ ఆ సంకేతాలు మనదేశం ఇవ్వలేదు. రష్యాకు అలాంటి మనదేశ వైఖరి ఊరటను కలిగిస్తే ఉక్రెయిన్‌కు నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. అమెరికా, యూరప్ దేశాలు తమ చేతులలోంచి సమస్య పోకూడదనే ధోరణితోనే వ్యవహరిస్తున్నాయి.కానీ ఇండియా పరిష్కారం కోసం చొరవ ప్రదర్శించడం పెద్దగా ఆ దేశాలకు రుచించకపోవచ్చు. చైనా సరేసరి, రష్యాకు సహకరించటమే చైనా ప్రణాళికలో ఒక భాగం అని తెలుసు. బంగ్లాదేశ్ పరిణామాలతో ఇండియా విదేశాంగ విధానం, అంతర్జాతీయ విషయాలలో మరింత మెలుకువగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. హసీనా పదవీచ్యుతి, ఆమె మనదేశానికి అకస్మాత్తుగా రావటం, విభ్రాంతి కలిగించిన సంఘటన. ఆ దేశంలో ఇప్పటికే భారతదేశం అంటే మండిపడుతున్న స్థితి. అక్కడి హిందువులకూ, మైనార్టీలకూ అత్యంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. వారికి మన పూర్తి సహాయ సహకారం ఇవ్వాల్సిన ప్రాథమిక బాధ్యతను కాదనలేనిస్థితి. ఇలాంటి పరిస్థితులలో శాంతి సందేహాలను ఇవ్వడం మినహా సంఘర్షణను పరిష్కరించే చొరవను భారతదేశం ఎలా తీసుకోగల్గుతుంది. అమీర్ ఖుస్రూ మొహమ్మద్ చౌదరి (బంగ్లాదేశ్‌లోని హసీనా పార్టీకి వ్యతిరేక పార్టీ బి.యన్.పి ప్రముఖ నాయకుడు) ఇప్పటికే భారతదేశం బంగ్లా పాలసీ పూర్తిగా విఫలమైంది అని విమర్శిస్తున్నారు. రాజకీయంగా అస్థిరత ఆ దేశంలో ఏర్పడటానికి ఇండియా హసీనా బలాన్ని అంచనా వేయకుండా ఆమెనాయకత్వాన్ని బలపర్చటంవల్ల కూడా అని మనదేశాన్ని తప్పుపట్టున్నారు. ఆయన ఆ విధంగా విమర్శించడం భారతదేశం పట్టించుకోవాల్సిన అవసరం లేదు కానీ మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరుపక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకు తోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!. ●

# ఆహారంలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యం

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

ఇటీవల టాక్సిక్స్ లింక్ అనే పర్యావరణహిత సంస్థ విడుదల చేసిన మైక్రోప్లాస్టిక్స్ ఇన్ సాల్ట్ అండ్‌షుగర్' అధ్యయన నివేదికలో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న ఉప్పు, చక్కెరలకు సంబంధించిన ప్రతిపరీక్ష నమూనాలలో సూక్ష్మ ప్లాస్టికలు ఉన్నాయని వివిధ జాతీయ మీడియా బృందాలు కూడా తమ నివేదికలో వారు ఆ అధ్యయన ఫలితాన్ని వెల్లడించారు. ఈ ప్రకటన అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ సూక్ష్మప్లాస్టిక్‌ల ఉనికి ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రతల మీద ఎంతో ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు భావిస్తున్నారు. భారతీయ కిచెన్‌లో ఉపయోగించే అత్యంత ముఖ్యమైన వస్తువుల్లో ఒకటి ఉప్పుకాగా, మరొకటి చక్కెర. ఈ రెండింటిలో మైక్రోప్లాస్టిక్ ఉన్నాయని తాజా నివేదిక తేల్చింది. ఈ మైక్రోప్లాస్టిక్ కణాలు 0.1 నుండి 5మిల్లీ మీటర్లు ఉండి, చిన్నా పెద్దా,ప్యాక్ట్ లేదా అన్‌ప్యాక్డ్ అనే తేడా లేకుండా ఇండియాలో అందుబాటులో ఉన్న అన్ని ఉప్పు,చక్కెర బ్రాండ్లలో ఈ మైక్రోప్లాస్టిక్ ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. టాక్సిక్ లింక్ సూచించిన ప్రకారం ప్రతిభారతీయుడు రోజుకు సగటున10.98 గ్రాముల ఉప్పు భుజిస్తున్నారని,ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసిన రోజుకు ఐదు గ్రాముల పరిమితికి రెట్టింపు భుజిస్తున్నారనీ మనకు తెలుస్తోంది. ఈ పరిశీలనలను బట్టి మనదేశంలో ప్రతివ్యక్తి రోజుకి సగటునసుమారు పదిస్పూన్ల చక్కెర వినియోగంతో, ప్రతిసంవత్సరం దాదాపు 18కిలోల చక్కెర భుజిస్తాడని వారి నివేదిక తేల్చి చెప్పింది. దీనిని



బట్టి చూస్తే మైక్రోప్లాస్టిక్‌లు మనకు తెలియకుండానే మన శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని విశదమైంది.బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హాల్ పరిశోధకుల ప్రకారం అధిక స్థాయిలో మైక్రోప్లాస్టిక్స్ తీసుకోవడం మానవ కణాలపై మైక్రోప్లాస్టిక్స్ టాక్సికాలజికల్ ప్రభావాన్ని చూపి, కణనష్టం, వాపు, అలర్జీలకు దారితీయవచ్చు.చిన్న సైజుగల మైక్రోప్లాస్టిక్‌లు మెదడులోకి ప్రవేశించి ప్రవర్తనలో మార్పులకు దారితీస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ చక్కెర, ఉప్పులో మైక్రోప్లాస్టిక్‌ల ఉనికిని గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రో ప్లాస్టిక్‌ల ప్రాబల్యం ఉన్నప్పటికీ, భారతదేశంలో వీటి ఆరోగ్యంపై ప్రభావం గురించి ఇంకా పూర్తి సమాచారం అవసరమని నివేదిక స్పష్టం చేసింది. ఆహారంలో పెరుగుతున్న మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ఫుడ్‌సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆగస్టు 18న న్యూఢిల్లీలో కొత్త ప్రాజెక్టును ప్రారంభించింది. మైక్రోప్లాస్టిక్ కాలుష్యం పెరుగుతున్న ముప్పు అని, దీనిపై తక్షణం దృష్టిసారించాల్సిన అవసరం ఉందని వారుగుర్తించారు. ప్లాస్టిక్‌ను వాడకూడదని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ దానిని ఇంకా ఉపయోగించడం ఆందోళనకరం. ఒక విధంగా మన ఆరోగ్యంపట్ల మనమే నిర్లక్ష్యం చేస్తున్నాం. ఆహార ఉత్పత్తులలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడానికిప్రభుత్వం కఠినమైన నిబంధనలు, పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేయాలి. ఉప్పు, చక్కెరలలో మైక్రోప్లాస్టిక్లను అనుమతించ దగిన పరిమితులను సూచించి క్రమం తప్పక పర్యవేక్షణలు జరిపి, సాధ్యమైనంతవరకు వాటిని దూరంగా ఉంచే ప్రయత్నంచేయాలి. ఈహానికర సూక్ష్మ ప్లాస్టిక్‌ల వినియోగాన్ని ఎంతవరకు తగ్గించుకోగలిగితే ఆరోగ్యాన్ని అంతవరకు కాపాడుకోగలమని నిపుణులు సూచిస్తున్నారు. ●

# ప్రైవేట్ రంగంలోకి బొగ్గుగనులు!

బొలిముంత సాంబశివరావు

భారతదేశంలో అనేకరకాల ఖనిజ సంపదలు అపారంగా ఉన్నాయి. బొగ్గుఖనిజం వాటిల్లో ఒకటి.దేశంలో ఉన్న సహజ వనరులను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నట్లుగానే బొగ్గు గనులను కూడా మోడీ ప్రభుత్వం ప్రైవేట్‌రంగానికి బదలీ చేస్తున్నది. ఫలితంగా దేశంలో బొగ్గు కొరత ఏర్పడి విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. ప్రపంచంలో భూగర్భ బొగ్గునిల్వలున్న దేశాలు అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, చైనా, భారతదేశాలు బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో చైనా తర్వాత భారతదేశం రెండవ స్థానంలో ఉంది. జార్ఖండ్, ఒడిశా,ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలలో అతిపెద్ద బొగ్గు గనులున్నాయి. దేశంలో 32,900 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని బొగ్గు మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇది దేశ అవసరాలకు సరిపోతుంది. అలాంటప్పుడు బొగ్గు దిగుమతి అవసరం ఎందుకు ఏర్పడింది. నేషనల్ కోల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1956లో ప్రభుత్వరంగంగా ఏర్పడింది.అప్పటి ఉక్కు,గనుల శాఖమంత్రి ఎస్. మోహన్ కుమార మంగళం జాతీయం చేసిన జాబితాను, లక్ష్యాలను విడుదల చేశాడు. ప్రభుత్వ జాతీయ ఇంధన విధానంతో భారతదేశంలోని బొగ్గుగనుల జాతీయ నియంత్రణ రెండు దశల్లో జరిగింది. కోకింగ్ కోల్ చట్టాన్ని 16అక్టోబర్ 1971న ప్రకటించి (అప్పటి ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కో., టాటా స్టీల్, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, క్యాప్టివ్ బొగ్గు గనులు మినహాయించబడ్డాయి) మొత్తం 226 కోకింగ్ బొగ్గు గనుల నిర్వహణను భారత ప్రభుత్వం చేపట్టి వాటిని జాతీయం చేసింది. 1972మే 1న భారత కోకింగ్ కోల్ లిమిటెడ్ ఏర్పడింది.1973 జనవరిలో కోల్‌మైన్స్ ఆర్డినెన్స్ ప్రకటించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మొత్తం 711 నాన్ కోకింగ్ బొగ్గు నిర్వహణ చేపట్టింది. జాతీయికరణ తర్వాత దశలో ఈ గనులు 1973 మే 1 జాతీయం చేయబడ్డాయి. ఈ నాన్ కోకింగ్ గనులను నిర్వహించడానికి కోల్‌మైన్స్ ఆధారిటీ లిమిటెడ్ అనే ప్రభుత్వ సంస్థఏర్పడింది. ఈ రెండు కంపెనీ నిర్వహణ బాధ్యత కోసం 1975లో కోల్ ఇండియా లిమిటెడ్ ఏర్పడింది.గనులను జాతీయం చేసినతర్వాత ప్రభుత్వ రంగ సంస్థలే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. కోల్ ఇండియానే 70 శాతం దాకా ఉత్పత్తి చేసింది. కొన్ని పెద్ద కంపెనీలకు క్యాప్టివ్ బొగ్గు గనులను కేటాయించగా ఉత్పత్తి చేసే బొగ్గును వాటి ప్లాంట్లలోనే వినియోగిస్తాయి. 2018-19లో మొత్తం బొగ్గు ఉత్పత్తి 730 మిలియన్ల టన్నులు కాగా, అందులో సిఐఎల్ 606 టన్నులు ఉత్పత్తి చేసింది. గనుల స్వాధీనం, జాతీయికరణ సమయంలో 76 లేక 77 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి మాత్రమేఉంది. దీన్ని గమనిస్తే బొగ్గు ఉత్పత్తిలో సిఐఎల్ ఎంత అభివృద్ధి సాధించింది వెల్లడవుతుంది. బొగ్గు డిమాండ్ పెరిగినప్పుడల్లా



సిఐఎల్ బాగా పనిచేసింది. వార్షిక పెరుగుదల 6-7 శాతం సాధించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో వివిధ పన్నుల పేర 44,07,581 కోట్లు కేంద్రానికి చెల్లించటమే కాకుండా 12,70,217 కోట్ల నికరలాభం గడించింది. దేశంలో సరళీకృత ఆర్థిక విధానాల అమలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందం వలన ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. 2014లో మోడీ నాయకత్వాన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల అమ్మకాలు తీవ్రమైనాయి. అందులో భాగంగా బొగ్గు గనుల వేలం ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వ బొగ్గు గనుల అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తిచేస్తూ లాభాలలో ఉండగా, 2017-18 సంవత్సరంలో బొగ్గు కొరత ఏర్పడిందని మోడీ ప్రభుత్వ బొగ్గు గనులశాఖ ప్రకటించడం ఆశ్చర్యం కలిగించింది. బొగ్గుకొరత రీత్యా ఐదేసంవత్సరం 235 మిలియన్ టన్నుల విదేశీ బొగ్గు దిగుమతి చేసుకోవడం జరిగింది.బొగ్గు కొరతకు కోల్ ఇండియా లిమిటెడ్ కారణం కాదు. బొగ్గు వెలికితీసే ప్రభుత్వ సంస్థలకు మోడీ ప్రభుత్వ సహకారం అందకపోవడం, సిఐఎల్ కొత్త బొగ్గు గనులు కేటాయించమని కోరినా కేటాయించకపోవడం, ప్రైవేట్ విద్యుత్ సంస్థలకు కేటాయించిన బొగ్గుగనుల్లో ఆ సంస్థలు ఉద్దేశపూర్వకంగా నామమాత్రపు ఉత్పత్తి చేయడం విద్యుత్ కేంద్రాలు చెల్లించాల్సిన వేలాది కోట్ల బకాయిలు చెల్లించకపోవడం బొగ్గు కొరతకు కారణంగా ఉంది. ప్రభుత్వ సహకారంఉంది అంటే దేశంలో అపారంగా ఉన్న నిల్వలను కోల్ ఇండియా లిమిటెడ్ బయటకు తీసి కొరత అనే మాటకు ఆస్కారం లేకుండా చేసేది. బొగ్గు ఉత్పత్తి తగ్గేలా చేసి, బొగ్గు కొరత పేరుతో దేశ, విదేశీ ప్రైవేట్ సంస్థల ప్రయోజనం కోసం బొగ్గు కొనుగోలుకు ఎన్డీయేప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుంది. అనేక దేశాల్లో బొగ్గుధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మనదేశ ధర కంటే 30 శాతం ఎక్కువ ధరకు దిగుమతి చేసుకుంటున్నాం.ఆస్ట్రేలియాలో 250శాతం ధర పెరిగింది. ఇండోనేషియా నుంచి భారతదేశం అత్యధికంగా బొగ్గు కొనుగోలు చేస్తున్నది. టన్నుధర 60డాలర్ల (రూ.4500) నుంచి 200 డాలర్లకు (15వేలకు) పెరిగింది. కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్టీపిసి 8,308కోట్ల విలువచేసే 6.25 మిలియన్ టన్నుల బొగ్గును ఒకప్రైవేట్ ఎంటర్‌ప్రైజేస్ ద్వారా కొనుగోలు చేసింది. దీనికిముందు కూడా 5.75మిలియన్ టన్నుల బొగ్గును రూ. 8,422 కోట్లకు సరఫరా చేయడానికి అదే గ్రూపుతోనే ఒప్పందం చేసుకుంది. ఎన్టీపిసి మొత్తం 20వేల మిలియన్ టన్నుల కొనుగోలుకు సిద్ధమైంది. దిగుమతిచేసుకున్న బొగ్గు విలువ 9 బిలియన్ల డాలర్ల దాకా ఉంది. దేశంలో బొగ్గు తవ్వకాల్లో అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. 1993 నుంచి రెండు దశాబ్దాల కాలంలో బొగ్గుకలిగి ఉన్నప్రాంతాలను తప్పుగా కేటాయించడంపై కోల్గేట్ కుంభకోణం యూపిఏ2 ప్రభుత్వాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. ఆగస్టు 2012లో భారత కంట్రోలర్ ఆడిటర్ జనరల్ బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణ, ప్రభుత్వ కంపెనీలకు కేటాయింపులు పారదర్శకంగా లేని ఏకపక్ష విధంగా ఉన్నాయని కేంద్రప్రభుత్వంపై అభియోగాలు మోపింది. 2014లో సుప్రీంకోర్టు 218 బొగ్గు బ్లాకుల్లో 214 బ్లాకులు రద్దు చేయాలని ఆదేశించింది.ఇంకా అనేక ఒప్పందాలను రద్దుచేస్తూ తీర్పుఇచ్చింది. కేంద్రంబొగ్గు గనులప్రత్యేక కేటాయింపుల చట్టానికి,గనుల ఖనిజాల చట్టానికి సవరణలుచేసి దాన్ని ఆమోదింపచేసింది. ఆ విధంగా సుప్రీంకోర్టు తీర్పునువ్యతిరేకించింది. ప్రభుత్వమే బొగ్గు వెలికితీసి విక్రయిస్తే 33వేలకోట్లకన్నా ఎక్కువ లభిస్తుంది. ●

# పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుని తప్పుడు సమాధానాలు

## కోలకతా వైద్యురాలి హత్యాచార ఘటన..

**కోల్‌కతా, ఆగస్టు 26:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కి ఇటీవల పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా ప్రస్తుతం అతడు కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైల్లో ఉండగా అక్కడే ఈ లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇందులో నిందితుడు ఏం చెప్పారన్న వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుడు అసత్యం, పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాను వెళ్లేసరికే వైద్యురాలు చనిపోయిందని అతడు చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న ఈ దారుణం వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే



సివిక్ వాలంటీర్ అయిన సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ కోర్టు ఆదేశాలతో నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష సమయంలో సంజయ్ అనాలోచితంగా, ఆత్రుతగా ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అధికారులు అడిగిన ప్రశ్నలకు అవాస్తవాలు, సరిపోలని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ఆధారాలు చూపించినప్పుడు ఆ సమయంలో తాను అక్కడ లేనని నిందితుడు చెప్పాడట. అంతేగాక, తాను సెమినార్ హాల్‌కు వెళ్లేసరికి వైద్యురాలు అప్పటికే చనిపోయి ఉందని, భయంతో తాను అక్కడి నుంచి పారిపోయానని సంజయ్ చెప్పినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. మరోవైపు, నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించే సమయంలో అతడి తరఫు డిఫెన్స్ లాయర్ లేకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై న్యాయవాది స్పందిస్తూ పరీక్ష ఎక్కడ నిర్వహిస్తామన్నది అధికారులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, ఇది మానవహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని ఆరోపించారు. కాగా, వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడింది తానేనంటూ అంతకుముందు కోల్‌కతా పోలీసుల ఎదుట నిందితుడు నేరం అంగీకరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి చెందిన వైద్య బృందం నిందితుడి మానసిక తీరును విశ్లేషించింది. ఘటన సమయంలో ప్రతి నిమిషం చోటుచేసుకున్న విషయాలను నిందితుడు గుక్కతిప్పకుండా మొత్తం ఎపిసోడ్‌ను వివరించాడని, అతడిలో పశ్చాత్తాపమే లేనట్లు కనిపించిందని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సిబిఐ అధికారి చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే ఆ తర్వాత అతడిని కోర్టులో హాజరుపరచగా సంచలన ఆరోపణలు చేశాడు. తానే తప్పు చేయలేదని, కావాలనే తనను ఇందులో ఇరికించారని న్యాయస్థానంలో కన్నీళ్లు పెట్టుకున్నాడు.

# భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు

**ఢాకా, ఆగస్టు 26:** బంగ్లాదేశ్‌లో అనిశ్చిత పరిస్థితుల వేళ భారత్‌లోని రాయబార కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్‌లో ఫస్ట్ సెక్రటరీగా కొనసాగుతున్న షబాన్ మహ్మద్, కోల్‌కతాలోని బంగ్లాదేశ్ కాన్సులేట్‌లో పనిచేస్తున్న రంజన్ సేన్‌పై ఈ వేటు వేసింది. తన పదవీకాలం ముగియడానికి ముందే రాజీనామా చేయాలని షబాన్‌ను బంగ్లా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రంజన్‌ను విధుల నుంచి తొలగించింది. ఇటీవల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర హింసాత్మకంగా మారి వందల మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణల నేపథ్యంలో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి దేశాన్ని వీడాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆమె భారత్‌లోనే ఉన్నారు. హసీనా ప్రభుత్వం రద్దవడంతో అక్కడ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటయింది. తమ ప్రభుత్వం అన్ని దేశాలతో స్నేహసంబంధాలు కొనసాగి



స్తుందని యూనస్ తెలిపారు. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్‌లో అడపాదడపా అల్లర్ల ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఢాకాలో విద్యార్థులకు పారామిలిటరీ దళమైన అన్సార్ సభ్యులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో కనీసం 50 మంది వరకు గాయపడ్డారు. విలేజ్ డిఫెన్స్ ఫోర్స్‌గా పిలిచే అన్సార్ సభ్యులు తమ ఉద్యోగాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆందోళన చేపట్టారు. దీనిపై తాత్కాలిక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వారు ఆందోళన విరమించారు. ఇది తెలుసుకున్న విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టాయి. ఢాకా యూనివర్సిటీ నుంచి సెక్రటేరియట్ వరకు మార్చ్ చేపట్టాయి. దీన్ని అన్సార్ సభ్యులు అడ్డుకున్నారు. తాత్కాలిక ప్రభుత్వంలో అడ్వైజర్‌గా ఉన్న విద్యార్థి నాయకుడు నహీద్ ఇస్లామ్ సహా పలువురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే విద్యార్థులు మళ్లీ ఆందోళన చేపట్టారు. ఇది కాస్త హింసాత్మకంగా మారి ఘర్షణకు దారితీసింది.

# లడఖ్‌లో 5 కొత్త జిల్లాలు..

## అమిత్ షా కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ కొత్తగా అయిదు జిల్లాలను ఏర్పాటుచేసుకుంది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన లద్దాఖ్‌ను నిర్మించాలనే ప్రధాని మోడీ సంకల్పంలో భాగంగా ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో అయిదు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. కొత్తగా ఏర్పాటు చేయబోయే జన్‌స్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, చాంగ్‌థాంగ్ జిల్లాలతో ప్రభుత్వ పాలన మరింత పటిష్టమవుతుంది. ప్రతిఇంటికి ప్రభుత్వ ఫలాలు అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు అవకాశాలను సమృద్ధిగా అందించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అమిత్‌షా అన్నారు. తాజా నిర్ణయంపై ప్రధాని మోడీ స్పందించారు. లద్దాఖ్ ప్రజల శ్రేయస్సు, మెరుగైన పాలనకు ఇదో ముందడుగు. కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు అవకాశాలు, సేవలు మరింత చేరువవుతాయి అని మోడీ హర్షం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలకు అభినందనలు తెలియజేశారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన సంగతి తెలిసిందే. శాసనసభ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా లద్దాఖ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాలనా నియంత్రణలో ఉంటుంది. ప్రస్తుతం అక్కడ లేహ్, కార్గిల్ రెండు జిల్లాలు ఉన్నాయి. తాజా నిర్ణయంతో ఈ జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనుంది. లడక్‌లో కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రధానినరేంద్రమోడీ ఆజిల్లాలప్రజలకు అభినం దనలు తెలిపారు. కొత్తజిల్లాలతో ప్రజలు మరిం త మేలయిన సేవలు అందుతాయని ఆయన ఆకాంక్షించారు.

# అభిషేక్ బెనర్జీ కుమార్తెకు అత్యాచార బెదరింపులు..

## బాలల హక్కుల కమిషన్ సీరియస్

**కోల్‌కతా, ఆగస్టు 26:** కోల్‌కతా వైద్య విద్యార్థిని ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఓ వ్యక్తి తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కుమార్తెను అత్యాచారం చేస్తామని, అలా చేసిన వారికి భారీ రివార్డు అందచేస్తానని బెదిరించడం కలకలం రేపింది. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఆ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించింది. నిరసనల్లో పాల్గొన్న ఓ వ్యక్తి అభిషేక్ బెనర్జీ మైనర్ కుమార్తెపై అత్యాచారం చేస్తామని బెదిరించినట్లు వినిపించింది. అంతేకాకుండా అలా చేసిన వ్యక్తికి



భారీ నగదు అందచేస్తానని బహిరంగంగా ప్రకటించాడు. ఈ అసభ్యకరమైన వ్యాఖ్యలు, అతడి నీచమైన ఉద్దేశాన్ని తెలియచేస్తున్నాయి. అవి సదరు మైనర్ బాలిక గౌరవానికి భంగం కలిగించడంతో పాటు చిన్నారి భద్రతకు ముప్పు కలిగించేవే అని పశ్చిమ బెంగాల్ బాలల పరిరక్షణ కమిషన్ పేర్కొంది. ఈ ఘటనపై పోక్సో చట్టం కింద చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీసులకు విజ్ఞప్తి చేసింది.



# సూడాన్‌లో కూలిపోయిన డ్యామ్..

## పదుల సంఖ్యలో స్థానికుల గల్లంతు

**కైరో, ఆగస్టు 26:** భారీ వర్షాల కారణంగా సూడాన్‌లో ఓ డ్యామ్ కుప్పకూలింది. దీంతో సమీప గ్రామాల్లోకి భారీగా వరద చేరింది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఆచూకీ లభించని వారితోపాటు ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య భారీగానే ఉన్నట్లు అంచనా వేసింది. సూడాన్‌లోని రెడ్ సీ స్టేట్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు అక్కడి అర్బాత్ డ్యామ్ కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. సుమారు 60 మంది వరకు మరణించి ఉండవచ్చని, అనేకమంది గల్లంతైనట్లు సూడాన్ వార్తా ఛానెల్ పేర్కొంది. మరో వార్తా సంస్థ మాత్రం 100 మంది ఆచూకీ లభించలేదని వెల్లడించింది. మొత్తంగా ఈ ఘటనలో నష్టం తీవ్రస్థాయిలో ఉందని రెడ్ సీ స్టేట్ నీటిపారుదల శాఖ అధికారి పేర్కొన్నారు. మొబైల్ నెట్‌వర్క్ పనిచేయకపోవడంతో సమాచార సేకరణ ఇబ్బందిగా మారినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# 44 మందితో తొలిజాబితాను రద్దు చేసిన బిజెపి

## మళ్లీ 12 మందితో జాబితా విడుదల

## కొత్తనేతలకు సీట్లిచ్చారన్న నిరసనలే కారణం

## జమ్ముకాశ్మీర్‌లో బిజెపికి అంతర్గత అసమ్మతిపోరు

**శ్రీనగర్, ఆగస్టు 26:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ మూడు దశల్లో జరిగే ఎన్నికలకోసం 44 మంది అభ్యర్థు లజాబితాను సిద్ధంచేసిన బిజెపి తర్వాత మళ్లీ వెంటనే తొలగించింది. ఆ తర్వాత కొన్ని గంటలకు మరోజాబితాను విడుదలచేసింది. మొదటిదశ ఎన్నికలకుగాను కేవలం 15మందితోకూడిన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. మొదటిదశ ఎన్నికల్లో అభ్యర్థుల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఆతర్వాత కొన్ని గంటలకు కేవలం ఒకే ఒక్కపేరుతో మరో జాబితానుకూడా విడుదలచేసారు. తొలగించిన జాబితాలో మూడు కీలకపేర్లు గల్లంతయ్యాయి. జమ్ముకాశ్మీర్ బిజెపి అధ్యక్షుడు రవీందర్‌రైనా, మాజీ డిప్యూటి ముఖ్యమంత్రులు నిర్మల్‌సింగ్, కవీందర్‌గుప్తాలపేర్లు కూడా కనిపించడంలేదు. కేంద్రమంత్రి జితేందర్‌సింగ్ సోదరుడు దేవేంద్ర రాణా పేరు కనిపించింది. ఇటీవలే నేషనల్ కాన్ఫరెన్స్‌నుంచి బిజెపిలోచేరిన ఆతనికి సీటు ఇచ్చారు. ఇద్దరు కాశ్మీరీ పండిట్లు, 14 మంది



ముస్లిం అభ్యర్థులతో మొదటి జాబితాను సిద్ధంచేసింది. కాంగ్రెస్‌పార్టీ, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, పాంథర్స్ పార్టీలకు చెందిన అనేకమంది నేతలు బిజెపిలో చేరారు. వీరిపేర్లు కూడా తొలుత ప్రకటించి తర్వాత నిలిపివేసిన జాబితాలో ఉన్నాయి. కొన్ని కీలకమైన తొలగింపులకు కారణాలు కేవలం నాయకులనుంచి వచ్చిన వ్యతిరేకతలేనని తేలింది. మూడుదశలకు ఒకేసారి జాబితాలను ఇవ్వకుండా నిలిపివేసి దశలవారీగానే జాబితాలు ఇవ్వాలని నిర్ణయించింది. అందువల్లనే మళ్లీ మొదటి విడత ఎన్నికల జాబితాను విగులచేసింది. జమ్ముకాశ్మీర్ మూడుదశల్లో ఎన్నికలకు వస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబరు నాలుగో తేదీ ఓట్లలెక్కింపునకు వస్తుంది. బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ ఖరారుచేసినతర్వాత మొదటి జాబితా విడుదలయింది. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి చీఫ్ జెపినడ్డాలు ముందురోజు కీలక సమావేశం జరిపి అభ్యర్థుల జాబితాను ఖరారుచేసారు. 2014లో ఎన్నికలు జరిగిన జమ్ముకాశ్మీర్ తర్వాత 370వ అధికరణం రద్దు కావడం రాష్ట్రపతి పాలనకువెళ్లడం వంటివి తెలిసిందే. ఆనాటి ఎన్నికల్లో బిజెపి జమ్ముప్రాంతంలో 25స్థానాలు గెలిచింది. పిడిపి 28 స్థానాలతో గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చింది. నేషనల్ కాన్ఫరెన్స్ 15 స్థానాలు, కాంగ్రెస్ 12 స్థానాలు గెలిచాయి. ఆ తర్వాత పిడిపి, బిజెపి కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసినాకొన్నాళ్లకే పరిమితం కాగా ప్రభుత్వానికి బిజెపి మద్దతు ఉపసంహరించి రాష్ట్రపతిపాలన విధించారు. ఇపుడు నేటి ఎన్నికల్లో జమ్ముకాశ్మీర్‌లో త్రిముఖ పోటీ నడుస్తోంది. బిజెపి పిడిపి నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్‌ల కూటమి మధ్య పోటీ జరుగుతోంది. దీనితో బిజెపి గట్టిపోటీ ఎదుర్కొంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అంతకుముందు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, ఇడియా కూటమి లోకసభ నేత రాహుల్‌గాంధీ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు ఫరూక్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు ఓమర్ అబ్దుల్లాలనుకలిసి సంప్ర దింపులు జరిపి తమ పొత్తులనుప్రకటించారు. జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్సీ కూటమి పేకమేడలా కూలిపోతుందని బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జి తరుణ్ ఛుగ్ ఎద్దేవా చేసారు.

# ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ చేతికి 'సూసైడ్ డ్రోన్'

## ప్రయోగాన్ని స్వయంగా పర్యవేక్షించిన నియంత!



**సియోల్, ఆగస్టు 26:** నిత్యం క్షిపణులు, శక్తిమంతమైన బాంబుల పరీక్షలతో వార్తల్లో నిలిచే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ చేతికి మరో కొత్త ఆయుధం చిక్కింది. అదే సూసైడ్ డ్రోన్. వీటి పనితీరును కిమ్ శనివారం స్వయంగా పర్యవేక్షించారు వీటికి సంబంధించిన చిత్రాలను ఆ దేశ అధికారిక మీడియా సోమవారం విడుదల చేసింది. తమ యుద్ధ సన్నద్ధతను మరింత మెరుగుపర్చుకోవడానికి సూసైడ్ డ్రోన్ల తయారీని వేగవంతం చేస్తామని కిమ్ వెల్లడించారు ఎక్స్ ఆకారపు రెక్కలు ఉన్న ఓ తెల్లటి డ్రోన్.. దక్షిణ కొరియాకు చెందిన కె-2 యుద్ధ ట్యాంకును పోలి ఉన్న లక్ష్యాన్ని ధ్వంసం చేసినట్లు ఫొటోల్లో కనిపిస్తోంది. సాధారణ డ్రోన్లు లక్ష్యానికి కొంత దూరంలో ఉండి క్షిపణుల ద్వారా దాడి చేస్తాయి. తాజాగా ఉత్తర కొరియా ప్రయోగించినవి మాత్రం అవే నేరుగా లక్ష్యంలోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టిస్తాయి.

ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియా, అమెరికాకు తరచూ అణ్వస్త్ర ప్రయోగ బెదరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఇరు దేశాలు కలిసి సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్నాయి. తద్వారా తమ ఆత్మరక్షణ సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటున్నాయి. యుద్ధ సన్నద్ధతను పరీక్షించుకుంటున్నాయి. ఈ తరుణంలో కిమ్ సూసైడ్ డ్రోన్ల ప్రయోగాలు తెరపైకి రావడం గమనార్హం. వివిధ దూరాలను ప్రయాణించగలిగే సామర్థ్యం ఉన్న పలు రకాల డ్రోన్లను శనివారం పరీక్షించినట్లు కెసిఎన్ఎ వెల్లడించింది. భూమితోపాటు సముద్రంలోని లక్ష్యాలను సైతం ఈ డ్రోన్లు ఛేదిస్తాయని పేర్కొంది. లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో దాడి చేయడానికి ముందు ఈ డ్రోన్లు వివిధ మార్గాల్లో ప్రయాణించాయని తెలిపింది. అంతర్జాతీయ సైనిక సామర్థ్యాలు, ఆత్మరక్షణ వ్యవవస్థలను పరిశీలిస్తే డ్రోన్ల వంటి అత్యాధునిక సాంకేతికత ఎంత అవసరమో తెలుస్తోందని కిమ్ అన్నారు. ఈ నేపథ్యంలో వీటిని వీలైనంత త్వరంగా సైన్యంలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. యావత్ ప్రపంచం రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్‌లపై దృష్టి సారించిన తరుణంలో కిమ్ తమ అణ్వస్త్ర సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించారు తరచూ అమెరికా, దక్షిణ కొరియాకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అమెరికాలోని లక్ష్యాలను సైతం చేరుకునే దీర్ఘశ్రేణి క్షిపణులను రూపొందిస్తున్నారు. అదే సమయంలో పొరుగున ఉన్న దక్షిణ కొరియాను లక్ష్యంగా చేసుకునే స్వల్పశ్రేణి ఆయుధాలను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. అమెరికాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆ దేశంపై ఒత్తిడి పెంచాలనేనే కిమ్ లక్ష్యమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తద్వారా తమ దేశాన్ని అణ్వస్త్ర దేశంగా గుర్తించాలని కిమ్ ఆశిస్తున్నారని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక, సైనికపరమైన ఆంక్షలనుంచి ఉపశమనం పొందాలనేది ఆయన లక్ష్యమని వివరించారు.

# వరదనీటిలో కొట్టుకుపోయిన ట్రాక్టర్ ట్రాలీ


## 10మందిని రక్షించినా, ఏడుగురి ఆచూకీ గల్లంతు

**అహ్మదాబాద్, ఆగస్టు 26:** ట్రాక్టర్‌ట్రాలి ఒకటి వరదల్లో కొట్టుకనిపోవడంతో మొత్తం 17 మంది వరదల్లో చిక్కుకున్నారు. గుజరాత్‌లోని ధవానా గ్రామంలో భారీ వర్షాలకు వచ్చిన వరదలకుగాను ప్రయాణీకులతో వస్తున్న ట్రాక్టర్‌ట్రాలీ కొట్టుకనిపోయింది. ఈ సంఘటనలో పదిమందిని రక్షించిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది మరో ఏడుగురి




ఆచూకీకోసం గాలిస్తున్నారు. కేంద్రానికి సమాచారం అందడంతో హోంమంత్రి అమిత్‌షా వెంటనే ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌తో చర్చలు జరిపారు. రాష్ట్ర హోంమంత్రి హర్ష్‌సంఘావి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు భారీ వర్షాలు మరికొన్ని రోజులు ఉంటాయని వాతావరణ శాఖ నివేదికలను అందచేసారు. కాగా ట్రాక్టర్‌ట్రాలీ ఘటనకు సంబంధించి మోర్బి కలెక్టర్ ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక ఇచ్చారు. కాజ్‌వేను భారీ వరదనీరు ముంచెత్తడంతో ఈప్రమాదం జరి గిందని, ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బందికూడా ఇప్పటివరకూ పదిమందిని రక్షించారని, మిగిలిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈసంఘటనతో ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులతో విడియో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ 17,827 మందిని ఖాళీచేయించారు. 1653 మందిని వరదనీటిలో కొట్టుకనిపోకుండా కాపాడగలిగారు. ఎన్డీఆర్ఎఫ్ 13 దళాలుంటే ఎస్డీఆర్ఎఫ్ 22 టీమ్‌లు న్నాయి. మొత్తం 33 జిల్లా ల్లోని 244 తాలూకాల్లో ఈ తుపాను ప్రభావం ఉంది. ఇటీ వలికాలంలోనే 63.36 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. నవ్ సారి జిల్లాలోని ఖేర్‌గామ్‌లో అత్యధికంగా 356 మిల్లీమీటర్లు కురిసింది. మొత్తం 206 రిజర్వాయర్లలో 59 రిజర్వాయర్లు పూర్తిగా నిండిపోయాయి. ప్రస్తుతం 72 రిజర్వాయర్లు హై అలర్ట్‌లో ఉన్నాయి. 22 సాధారణ అలర్ట్‌లు జారీచేసారు. తొమ్మిది రిజర్వాయర్లకు వరదహెచ్చరికలు ఉన్నాయి. ఏడు నదులు పొంగి ప్రవహిసున్నాయి. సర్దార్ సరోవర్ డామ్ 88.75శాతం స్టోరేజి సామర్థ్యంతో ఉంది.

7009 గ్రామాలకు విద్యుత్‌సరఫరాల్లో తరచూ అంతరాయం ఏర్పడింది. ఇప్పటివరకూ 6977 గ్రామాల్లో పునరుద్ధరించారు. 6090 విద్యుత్ స్తంభాలు కూలిపోగా వాటిలో 5961 వరకూ పునరుద్ధరణ జరిగింది. 523రోడ్లు పూర్తిగా మూసి వేసారు. సూరత్, నవ్‌సారి, వల్సాద్, తాపి, డాంగ్; ఛోటౌదేపూర్ జిల్లాలు తీవ్రస్థాయి వాతావరణ పరిస్థితులకు గురయి అపార నష్టం జరిగింది.



# గర్ల్‌ఫ్రెండ్ కదలికలపై నిఘాతోనే టెలిగ్రామ్ సిఇఒ అరెస్టు

**పారిస్, ఆగస్టు 26:** టెలిగ్రామ్ సిఇఒ పావెల్ దురోవ్ అరెస్టుకు ఆతని స్నేహితురాలే కీలకంగా వ్యవహరించిందా, దురోవ్‌తో ఉన్న ఫోటోలను ఆమె ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో దర్యాప్తు అధికారులకు దురోవ్ ఉన్న లొకేషన్లు క్లియర్‌గా తెలిసిందని, అందువల్లనే ఎయిర్‌పోర్టులోనే దురోవ్‌ను అరెస్టుచేయగలిగారని అనుమానాలువ్యక్తం అవుతున్నాయి. రష్యా మార్క్‌జుకర్ బెర్గ్‌గా పిలిచే దురోవ్ టెలిగ్రామ్‌కు 90 కోట్లమంది యూజర్లు ఉన్నారు. అయితే టెలిగ్రామ్‌లో నేరపూరిత సమాచారం వ్యాప్తిచేస్తున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఇపుడు తాజాగా దురోవ్ అరెస్టు సమయంలో ఆతను ఒక్కడే లేడని ఆతని వెంట ఒక మహిళ కూడా ఉందని తేలింది. దురోవ్ గర్ల్‌ఫ్రెండ్‌పైనే నిఘా సంస్థలు ఫోకస్ పెట్టాయని అందువల్లనే దురోవ్ కదలికలు సులువుగా తెలుసుకున్నాయని తెలుస్తోంది. 24 ఏళ్ల జులి వావిలోవా పేరు ఇపుడు ఇంటర్నెట్‌ను షేక్‌చేస్తోంది. క్రిప్టోకోచ్, స్ట్రీమర్ దబాయ్ కేంద్రంగా ఆమె పనిచేస్తోంది. ఆమెకు 20వేలమందికిపైగా ఫాలోవర్లు ఉన్నారు.

# ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు మంజూరుచేస్తే అవి ఇప్పటికీ పనిచేయలేదు

## బెంగాల్ సిఎం మమతా లేఖపై కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవి స్పందన

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖపై కేంద్రం వెంటనే స్పందించింది. దేశంలో చోటుచేసుకుంటున్న అత్యాచార సంఘటనలు ప్రస్తావించిన మమతా దీదీకి కేంద్రం తక్షణ స్పందన ఇచ్చింది. బెంగాల్‌కు 123 ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు మంజూరు చేసామని, చిన్నారులపై లైంగిక వేధింపులు, అత్యాచారాల కేసులు సత్వర విచారణకు మంజూరుచేస్తే ఇప్పటికీ అనేక కోర్టులు వాటిలో పనిచేయడంలేదని కేంద్రం వివరించింది. కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణదేవి మమతా లేఖపై స్పందించారు. కొత్తగా వచ్చిన భారతీయ న్యాయసంహిత చట్టంలోనే నిందితులకు కఠిన శిక్షలువిధించేవిధంగా వచ్చాయన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులపరంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకం ఒకటి ప్రవేశపెట్టామని 2019 అక్టోబరులోనే ప్రారంభించామన్నారు. మొత్తం 409 పోక్సో ప్రత్యేక కోర్టులు 30 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో



పనిచేస్తున్నా యన్నారు. ఇప్పటివరకూ 2.53 లక్షలకేసులు పరిష్కారం అయ్యాయన్నారు. ఈ స్కీం కింద పశ్చిమబెంగాల్‌కు 123 కోర్టులు వచ్చాయని, వాటిలో 20 పోక్సో కేసుల విచారణ కోర్టులు న్నాయని, 103 ఎఫ్‌టిఎస్‌సి కోర్టులు కూడా ఉన్నాయన్నారు. అయితే ఈ కోర్టుల్లో ఏ ఒక్కటి కూడా ఇప్పటికీ పనిచేయ డంలేదని మంత్రి గుర్తు చేసారు. ఏడు ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు ప్రారంభిస్తామని బెంగాల్‌ప్రభుత్వం చెప్పిందని మొత్తం 17 ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు మళ్లీ సవరించి మంజూరయితే వీటిలో ఆరు పోక్సో కోర్టులున్నాయన్నారు. ఇప్పటికీ 48,600 అత్యాచారాలు, పోక్సో కేసులు న్నాయని, మిగిలిన 11 ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో పెండింగ్‌లోనే ఉన్నట్లు తెలిపారు. మిగిలిన 11 కోర్టులప్రారంభించేందుకు బెంగాల్‌ప్రభుత్వం ఎటుంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంతేకా కుండా తృణమూల్‌కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ఏర్పాటుచేసిన హెల్ప్‌లైన్ నంబరును కూడా ప్రారంభించలేదని మహిళలు, చిన్నారులనుంచి నేరుగా ఫిర్యాదులకోసం ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ నంబరు బెంగాల్‌లో ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆమెప్రశ్నించారు. 181 మహిళా హెల్ప్‌లైన్, అత్యవసర స్పందన వ్యవస్థ 112, ఛైల్డ్‌హెల్ప్‌లైన్ 1098, సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930వంటివి కేంద్రంఏర్పాటు చేసిందని, బెంగాల్‌లో వీటిని ఏర్పాటు చేసారా అని ప్రశ్నించారు. మహిళలు, చిన్నారులపైజరిగే అత్యాచారాలు, దాడులను, హింసను అరికట్టేందుకు కేంద్రప్రభుత్వం కృతనిశ్చయంతోఉందని, బెంగాల్ ప్రభుత్వం కలిసి రావాలని ఆమె కోరారు.

# పొత్తుల్లో తకరారు..కాశ్మీర్‌కు కాంగ్రెస్ ట్రబుల్ షూటర్లు..

**శ్రీనగర్, ఆగస్టు 26:** అసెంబ్లీ ఎన్నికలకు కేంద్రపాలితప్రాంతం జమ్ముకాశ్మీర్ సిద్ధం అవుతోంది. ఈక్రమంలో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌లమధ్య పొత్తులు కుదిరాయి. అయితే సీట్ల పంపకాలపై ఇరుపార్టీల్లో చర్చలవేళ విభేదాలు వచ్చాయి. అభ్యర్థులను ప్రకటించే సమయం సమీపిస్తున్న తరుణంలో ఈసమస్య పరిష్కరించేందుకు కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈక్రమంలోనే పార్టీలోని ఇద్దరు సీనియర్ నాయకులను ట్రబుల్ షూటర్లుగా శ్రీనగర్‌కు పంపించింది. ఎన్సీ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా కాంగ్రెస్‌తో పొత్తుకు అంగీకరించిన సంగతి తెలిసిందే. తొలి విడత ఎన్నికల నామినేషన్ల దాఖలుప్రక్రియకు రేపే తుదిగడువు. దీనితో విభేదాలు తొలగించేందుకు హస్తం పార్టీ సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, సల్మాన్ ఖుర్షీద్‌లను శ్రీనగర్‌కు పంపించింది. ఫరూక్ అబ్దుల్లాతోపాటు ఆయన కుమారుడు ఓమర్ అబ్దుల్లాతో భేటీ కానున్నట్లు సమాచారం. ఇటీవల రెండు పార్టీల సమావేశంలో కశ్మీర్‌లోయలో కాంగ్రెస్‌కు ఐదు స్థానాలు జమ్ముకాష్మీర్‌లో 28 నుంచి 30 సీట్లలో పోటీచేయాలనిఎన్సీ



ప్రతిపాదించింది. అయితే దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిన కాంగ్రెస్ మరికొన్ని స్థానాలు కావాలని డిమాండ్ చేసింది. దీనితో ఈ అంశం ఇరుపార్టీలమధ్య విభేదాలకు కారణం అయింది.

# సిఎం రేవంత్‌రెడ్డిని ఇబ్బంది పెట్టాలని కుట్రలు




సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** హైడ్రాతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెరువుల పరిరక్షణకు పూనుకొంటే ప్రతిపక్షాలు ఆయనను ఇబ్బంది పెట్టాలని కుట్రలు చేస్తున్నాయని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి విమర్శించారు. గాంధీ భవన్‌లో భవానిరెడ్డి, జ్ఞాన సుందర్, అల్లం భాస్కర్, పద్మలతో కలిసి కోదండరెడ్డి మీడియాతో మాట్లాడారు. బిఆర్‌ఎస్, బిజెపి ఎంఐఎం పార్టీలు విచిత్రంగా మాట్లాడుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో తానే స్వయంగా చెరువుల కబ్జా ఫిర్యాదు వచ్చినా పట్టించుకోలేదని దుయ్యబట్టారు. తొమ్మిది న్నరేళ్ల బిఆర్‌ఎస్ కబ్జాలు చేసే వారిని ప్రోత్సహించారని చెరువుల కబ్జాలను ఆపలేకపోయిందో చెప్పాలని కెటిఆర్‌ను ఆయన ప్రశ్నించారు. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు వ్యవస్థలను నాశనం చేశారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాన్ని బలహీన పరిచేలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడు తున్నారని ఆవేదన చెందారు. ప్రజలు హైడ్రాను స్వాగతిస్తున్నారని అన్నారు. రాబోయే 50 ఏళ్ళలో హైదరాబాద్‌లోపెరిగే జనాభాని దృష్టిలో పెట్టుకొని రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని కోదండరెడ్డి అన్నారు. 1982లో హైదరాబాద్‌లో మంచినీటి కొరత ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తీసుకొన్న గొప్ప నిర్ణయం ఏదైనా ఉందంటే హైడ్రా ఏర్పాటు మాత్రమే అని కోదండరెడ్డి తెలిపారు. జివో99తో చెరువులను తాగునీటి వనరులను కాపాడటానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసింది. రాష్ట్ర సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులు కుంటలు నాలాలు రక్షిస్తుంది. దూరదృష్టితో హైడ్రాను ఏర్పాటు చేసింది రాజకీయాలకు అతీతంగా హైడ్రా పనిచేస్తుంది అని ఆయన అన్నారు. ప్రొటెక్షన్ ఆఫ్ లేక్స్ కమిటీ కూడా గతంలో వేసిందే అని ఆయన తెలిపారు. హుస్సేన్ సాగర్ కాపాడటానికి విజయభాస్కర్‌రెడ్డి కాలంలోనే బుద్ధపూర్ణిమా నక్లెస్ రోడ్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. రానున్న 30 యేళ్లలో తాగునీటి ఎద్దడిలేకుండా మాస్టర్ ప్లాన్ వేశామని తెలిపారు.

# నేడు, రేపు లాసెట్ వెబ్‌ఆప్షన్లు

## 29న ఎడిట్ సౌకర్యం.. 31న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా నేడు(మంగళవారం), రేపు(బుధవారం) వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. లాసెట్ కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి ఈ నెల24 వరకు అవకాశం కల్పించారు. జులై 24న కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఈ నెల 5 నుంచి 24 వరకు విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ఆదివారం ప్రకటించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారు నేడు, రేపు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. 29న ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 31న చేపడతారు. సీటు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాష్ట్రంలోని లా కాలేజీలకి అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. గత ఏడాది రాష్ట్రంలో 30 కాలేజీలకు అనుమతి ఉండగా.. వాటిలో 3 సంవత్సరాల లా కోర్సు కాలేజీలు 25 ఉంటే .. వాటిలో 4910 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 5 సంవత్సరాల లా కోర్సుకు సంబంధించి 22 కాలేజీలు ఉండగా.. వాటిలో 2280 సీట్లున్నాయి. పీజీ లా కోర్సుకు సంబంధించి 19 కాలేజీలుంటే.. వాటిలో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# టిజిఎస్ఆర్టీసీలో యూనియన్లను అనుమతించాలి

## ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టియుసి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** టి ఆర్టీసీలో పెండింగ్ సమస్యలను ఒక్కొక్కటిగా దశల వారీగా పరిష్కారం చేయాలని ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టియుసి విజ్ఞప్తి చేసింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినందున వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ప్రచార కార్యదర్శి యాదయ్య సీఎం రేవంత్ రెడ్డి, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీకి విజ్ఞప్తి చేశారు. 2013 వేతన సవరణ బాండ్ల డబ్బులను ఒక్క డ్రైవర్ క్యాటగిరికే మాత్రమే ఈ ఏడాది ఏప్రిల్‌లో చెల్లించడం జరిగిందని, మిగతా కండక్టర్లకు, మెకానిక్‌లకు, సెక్యూరిటీ, సూపర్‌వైజర్స్, ఆఫీస్ మెడికల్ తదితర సిబ్బందికి ఇప్పటికీ చెల్లించక పోవడం వల్ల కార్మికులు ఎప్పుడు ఇస్తారని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. గత కేసీఆర్ పాలనలో ఆర్టీసీలో యూనియన్లను అనుమతించకుండా వెల్ఫేర్ కమిటీలను ప్రోత్సహించారనీ, కాంగ్రెస్ పార్టీ యూనియన్లను అనుమతిస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడచినందున వెంటనే యూనియన్లను అనుమతించాలని కోరారు. అలాగే, అసంపూర్తిగా ఉన్న ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తి చేయాలనీ, విలీన కమిటీలో యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలనీ, లేదంటే రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేసి పోరాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా యాదిరెడ్డి, యాదయ్య పేర్కొన్నారు.

# నగరంలో 8.5 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 26, ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం నగర పోలీసు కమిషనర్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా బిట్రగుంటకు చెందిన కుంచాల నాగరాజు అతని సహాయకులు వినోద్‌కుమార్‌గౌడ్, కంతి శ్రీశైలం బొలేరో వాహనంలో మత్తు పదార్థాలు రవాణా చేస్తున్నారు. దీనిపై పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. నగర పోలీసు అధికారులు, హెచ్‌ఎన్‌యూ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి పోలీసుల సహకారంతో సుచిత్ర నుండి ప్యారడైజ్‌కు వెళ్లే క్రమంలో డైరీ ఫామ్‌కు వెళ్లే దారిలో అనుమానాస్పదంగా వెళుతున్న బొలేరో వాహనాన్ని వెంబడించి తనిఖీలు నిర్వహించగా భారీగా మాదకద్రవ్యాలు లభించాయని కమిషనర్ వెల్లడించారు. దాదాపు 8.50 కిలోలు ఉన్నాయని వీటివిలువ ఎనిమిది కోట్లకు పైగానే ఉంటుందని ఆయన వివరించారు. పోలీసులకు చిక్కిన నిందితులను విచారించగా తమకు సంగారెడ్డికి చెందిన అంజిరెడ్డి అనే వ్యక్తికి సంబంధించిన ఫ్యాక్టరీలో ఈ సరుకు తీసుకున్నట్లు తెలిపారన్నారు. అయితే సంగారెడ్డికి చెందిన అంజిరెడ్డి రెండునెలల క్రితం ఆల్ప్రాజోలమ్‌ను అక్రమంగా రవాణా చేస్తూ సంగారెడ్డి పోలీసులకు దొరికిపోవడంతో అతనిని పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుండి అంజిరెడ్డి జైలులోనే ఉన్నాడు. కోర్టు అనుమతితో పీటీవారంట్ ద్వారా అంజిరెడ్డిని పోలీసు కస్టడీకి తీసుకుని విచారిస్తే తప్ప పూర్తి వాస్తవాలు బయటపడే అవకాశంలేదని కమిషనర్ వివరించారు. ప్రస్తుతం ఈ విషయం గురించి సమగ్ర విచారణ చేపడుతున్నామని, దొరికిన వారు కాకుండా ఇంకెవరైనా ఈ సప్లయి చైన్‌లో ఉన్నారనే విషయం విచారణలో తెలుతుందన్నారు. ప్రస్తుతమైతే మాదకద్రవ్యాలతోపాటు, బొలేరో వాహనాన్ని సీజ్ చేశామని కమిషనర్ వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందిని అభినందిస్తూ పోలీసు శాఖ నుండి వారికి రివార్డులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కెవి.రమణాచారి, టి.గౌరీశంకర్, లక్ష్మణరేఖ గోపాలకృష్ణ, రఘుశ్రీ, సాధనా నర్సింహాచార్య తదితరులు

# శ్రీకృష్ణతత్వమే భగవద్గీత సారం

## ప్రభుత్వ మాజీ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 26, ప్రభాతవార్త:** మానవజీవితం ధర్మం, ప్రేమ, సహనంతో ముడిపడి ఉన్నదని, శ్రీరాముడు, శ్రీకృష్ణుడి అవతార సారాంశమని ప్రభుత్వ మాజీ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీకృష్ణమందిరంలో 'శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు' నిర్వాహకులు టి.గౌరీశంకర్, టి.రాధాకిషన్ ఆధ్వర్యంలో జరిగాయి. మూడురోజులపాటు జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కె.వి.రమణాచారిముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించి ప్రసంగించారు. వైవిధ్యభరితమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తూ సర్ణోత్సవాన్ని జరుపుకుంటున్న శ్రీకృష్ణమందిరం నిర్వాహకులు డాక్టర్ త్రిమూర్తుల గౌరీశంకర్ కుటుంబసభ్యులు ధన్యులన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక రచయిత్రి డాక్టర్ కెవి.కృష్ణకుమారి మాట్లాడుతూ శ్రీకృష్ణతత్వాన్ని మనసావాచా ఆచరించడం ద్వారా ప్రతి కుటుంబంలో సంతోషం విజయాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీదర్శకులు 'లక్ష్మణరేఖ' గోపాలకృష్ణ, సాధాన నరసింహాచారి, డాక్టర్ రఘుశ్రీ, వి.జనార్ధనరావు, నవనీతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పుణ్యాహవాచనం, హోమం, గోమాతపూజ, పూజార్చనలు, భక్తిసంగీతం, దోలారోహణం, పవళింపు సేవ శాస్త్రోక్తంగా జరిపారు. భక్తి సంగీత కార్యక్రమంలో భాగంగా కామేశ్వరి మ్యూజిక్ అకాడమి గురువులు సాయి సరయు, వాసుదేవశర్మ, మోహన్‌కుమార్ బృందం భక్తి సంగీత విశేషంగా ఆకట్టుకుంది. కృష్ణమందిరం నిర్వాహకులు టి.గౌరీశంకర్ కుటుంబ సభ్యులు పూజాదికాలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.

# దేశంలో బలమైన శక్తిగా బిజెపి

## ప్రధాని నరేంద్రమోడీతోనే సుస్థిర పాలన

## పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి

**తాండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** దేశంలో బలమైన శక్తిగా భారతీయ జనతాపార్టీ ఏర్పడిదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని దుర్గా గ్రాండర్ హోటల్ లో పార్టీ సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ స్థాయి సీనియర్ నాయకులు, పార్టీ బూత్ ఇంచార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, మాజీ అధ్యక్షులు సదానందరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్‌కుమార్, శివరాజ్, జిల్లా సభ్యత్వ నమోదు ప్రోగ్రాం కన్వీనర్ వివేకానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందిందని తెలిపారు. 2014కు ముందు మన దేశ పరిస్థితులు, 2014నుండి ఇప్పటి వరకు దేశ పరిస్తితులు ఎలా ఉన్నాయో దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీపై సంపూర్ణ విశ్వాసంతోనే దేశ ప్రజలు మూడో సారి ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వాన్ని బలపర్చారని గుర్తు చేశారు. దేశంలో సుస్తిర పాలన ప్రధాని నరేంద్రమోడితోనే సాధ్యమన్నారు. గతంలో గ్రామాలలో పూర్తి స్థాయిలో విద్యుత్ లేని పరిస్థితులు ఉండేదని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో విద్యుత్ కాంతులు జిగేలుమంటున్నాయని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టిన ఘనత బిజెపిదే అని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు చేశారని, 500ఏళ్ల క్రితం నాటి రామమందిర సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. ప్రస్తుతం 2023ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే పార్టీపై వ్యతిరేకతలు ప్రారంభమయ్యాయని అన్నారు. 2024పార్లమెంటల్ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ 8ఎంపి స్థానాలను గెలుచుకొని కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా నిలిచిందన్నారు. ఓటు బ్యాంకులో కూడా రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో బిజెపికి 30శాతం ఓటు బ్యాంకు ఉందని తెలిపారు. అదేవిదంగా బిజెపి భలోపేతానికి సబ్యత్వ నమోదు కీలకమని అన్నారు. రాష్ట్రంలో బిజెపి సభ్యత్వ నమోదును పార్టీ బూత్ పదా ధికారుల నుండి సామాన్య కార్యకర్త వరకు ఉత్సాహంగా చేపట్టాలని సూచించారు. గత సంవత్సరం దేశంలోనే అత్యధిక సభ్యత్వ నమోదు చేసిన పార్టీ బిజెపి అని ఆమె తెలిపారు. ఈ కార్యరకమంలో నియోజకవర్గస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో జాతీయ రహదారి పనులు పూర్తిచేస్తాం

## తొండుపల్లి ప్రజలకు ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హామీ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**శంషాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ మండలంలోని తొండుపల్లి వద్ద మూడు సంవత్సరాలుగా నత్తనడకన కొనసాగుతున్న బిడ్జి నిర్మాణం పనులను నెల రోజుల్లో పూర్తి చేస్తానని స్థానిక బిజెపి నాయకులు ప్రజలకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. కొనసాగుతున్న పనులు అత్యంత ఆలస్యం కావడంతో స్థానిక బిజెపి నాయకులు కొండా పరమేష్‌గౌడ్ తదితరులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను ఎంపి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సంబంధిత అధికారులతో కలిసి ఆయన సోమవారం దుండుపల్లి వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానికంగా ఉన్న సమస్యల కారణంగా నిర్మాణంలో ఆలస్యం జరుగుతుందని అధికా రులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు మధ్యలో ఇరు వైపులా మసీదు దర్గా దేవాలయాలు సమాధులు ఉండడంలో నిర్మాణానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత మత పెద్దలతో మాట్లాడి వాటిని తొలగించడానికి తనవంతు కృషి చేస్తానని విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఔటర్ రింగ్‌రోడ్డు జాతీయ రహదారి విస్తర ణలో దాదాపు 3000 వలకు హిందు వుల సమాధులను తొలగించడం జరిగిందని అక్కడ 30వరకు ఉన్న ముస్లింల సమాధులను తొలగిస్తే మొత్తం సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి మతాలకు కులాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజక వర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి భీమార్జున్‌రెడ్డి కొండా పరమేష్‌గౌడ్ స్థానిక కౌన్సిలర్లు కొండ ప్రవీణ్‌గౌడ్ పారేపల్లి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ పెదిరిపాటి రాణి యాదయ్యగౌడ్ బిజెపి నాయకులు బాతుకు శ్రీనివాస్ యాదవ్ దేవేందర్ జగ్జీవన్‌రెడ్డి సురేందర్ (సుఖ) రాహుల్ గాజుల వీరేందర్‌రెడ్డి ప్రదీప్‌రెడ్డి స్థానిక నాయకులు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎదిరి పాటి ప్రవీణ్‌గౌడ్ మహేష్ యాదవ్ కొమ్మ గంటి రాజుగౌడ్ ఇంజమూరి రాజుగౌడ్ రేనట్ల అశోక్‌గౌడ్ వెంకటేష్‌గౌడ్ పెంటయ్యయాదవ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ చట్టాన్ని అమలు చేయాలి

## ఎఐటియుసి డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 26, ప్రభాతవార్త:** కేంద్ర కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాలుగా పాత పెన్షన్ చట్టాన్ని అమలు చేయాలని పోరాటాలు చేస్తుంటే కేంద్రం పాత పెన్షన్ చట్టాన్ని రద్దుచేసి ఉద్యోగ వ్యతిరేక విధానాలతో నూతన పెన్షన్ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేస్తామని ప్రకటించడాన్ని ఎఐటియుసి రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది. కొత్త చట్టం వల్ల ఉద్యోగ, కార్మికులకు ప్రయోజనం కలిగించకపోగా అనేక ఆర్థిక నష్టాలకు దారితీస్తుందని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం కొత్త జాతీయ పెన్షన్ విధానాన్ని తీసుకురాకుండా, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకుండా ఏకీకృత పెన్షన్ పథకాన్ని తీసుకువచ్చేందుకు కేంద్ర క్యాబినేట్ కొత్త పెన్షన్ చట్టానికి పచ్చజెండా ఊపి కోట్లాది మంది ఉద్యోగ, కార్మికుల ప్రయోజనాలను రద్దు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. కేంద్రం అనాలోచితంగా పాత పెన్షన్ చట్టాన్ని రద్దు చేస్తూ కొన్నింటిని కొత్త పెన్షన్ చట్టానికి ఏకీకృతం చేసి అమలు చేస్తామని చెప్పడం కార్మికులు, ఉద్యోగులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న పాత పెన్షన్ చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కొత్త పెన్షన్ చట్టాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ చట్టాన్ని అమలు చేయాలని బాల్‌రాజ్ డిమాండ్ చేశారు.

# హైడ్రా ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదరాబాద్ (మూసాపేట్), ఆగస్టు 26, ప్రభాతవార్త:** చెరువుల పరిరక్షణకు హైడ్రా ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు తెలిపారు. సోమవారం ఆయన నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ చెరువుల సంరక్షణకు నాళాల ఆక్రమణలు కూడా తొలగించి, చెరువులను అభివృద్ధి చేయాలని, కూకట్‌పల్లిలో ఓ చెరువులో ఉన్న శ్మశానవాటికకు, 40 సంవత్స రాలుగా ఉన్న ఆలయానికి నోటీసులు ఇవ్వటం శోచనీయమన్నారు. చెరువుల ఆక్రమణలు తెలియక, అన్ని అనుమతులున్నాయని ఇళ్లను కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం ఏ పరిష్కారం చూపిస్తుందని ఆయన ప్రశ్నించారు. కూకట్‌పల్లి మైసమ్మ చెరువలో ఉన్న రాజీవ్‌గాంధీనగర్‌లో పట్టాలు కాంగ్రెస్‌నప్రభుత్వం మంజూరు చేసింది. అక్కడ హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. చెరు వుల ఆక్రమణలు తెలియక కొనుగోలు చేసిన పేద, మధ్యతరగతి వారికి ప్రభుత్వం ఏవిధంగా న్యాయం చేస్తారని, చెరువుల పరిరక్షణకు ఓ నోడల్ ఆఫీసర్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిటీలు ఏర్పాటు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వానికి సూచించారు.

**మూడు లోపాలను సరిదిద్దుకోవాలి: చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**శంషాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైడ్రా చేపడుతున్న కూల్చివేతల కార్యక్రమాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమర్ధించారు. అయితే ఎంపిలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి సూచించిన విధంగా అందులో కొన్ని లోపాలను సవరించి మందుకుసాగితే మంచి ఫలితాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. సోమవారం శంషాబాద్‌లోని తొండుపల్లి వద్ద మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా చేపట్టిన హైదరాబాద్ ఆపరేషన్‌ను అభినం దించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన మూడు సూచనలు చేశారు. ఆక్రమణలకు పాల్పడితే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కూల్చివేసిన ప్రాంతాల్లోనే వ్యర్థ పదార్థాలను వారి ఖర్చులతోనే తొలగించి చెరువులు కాలువలకు యథాస్థితిని తీసుకురావాలని విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. అదే సమయంలో బిల్డర్ల దగ్గర ప్లాట్లు ఖరీదుచేసి నష్టపోయిన వారిని బాధితులుగా గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని సూచించారు. ఆక్రమాలకు పాల్పడిన వారితోపాటు వారికి సహకరించిన ప్రభుత్వ అధికారులపై కూడా కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# విషజ్వరాలు, డెంగ్యూ నివారణకు చర్యలు తీసుకోవాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రికి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రబలుతున్న విషజ్వరాలను నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహాకి సోమవారం లేఖ రాశారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్ గున్యాతోపాటు విష జ్వరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని తమ్మినేని మంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. గ్రామాల్లో అలాగే పట్టణాల్లో కూడా కుటుంబాలకి కుటుంబాలే మంచానపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాలైన ఆదిలాబాద్, మంచిర్యాల, భద్రాద్రికొత్తగూడెం, ములుగు, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, భూపాలపల్లి తదితర జిల్లాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపించడం వల్ల పరిస్థితి ఇంకా తీవ్రంగా మారిందన్నారు. ప్రతి ఏడాది సీజనల్ వ్యాధులపై తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు. అధికారికంగా నమోదైన కేసుల సంఖ్య కంటే వాస్తవంగా చాలా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. డెంగ్యూ, విష జ్వరాల వల్ల అక్కడక్కడా మరణాలు కూడా సంభవిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైనన్ని మందులు, బెడ్లు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, వైద్య పరికరాలు లేవని.. హైదరాబాద్‌లోనూ హాస్పిటల్స్ రోగులతో నిండిపోతున్నాయని. చాలా చోట్ల ప్లేట్‌లెట్స్ నిర్ణయించి పరికరాలు అందుబాటులో లేకపోవడంతో.. పేద, మధ్యతరగతి రోగులు ప్రైవేటు హాస్పిటల్స్‌కి వెళ్లాల్సిన పరిస్థితి దాపురిస్తుందన్నారు. ప్రజారోగ్యం క్షీణిస్తున్న ప్రస్తుత తరుణంలో తక్షణమే అన్ని గ్రామాలు, గిరిజన ప్రాంతాలు, గూడేల్లో మొబైల్ టీమ్‌ల ద్వారా వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి.. వైద్య సహాయం అందించాలని మంత్రికి రాసిన లేఖలో తమ్మినేని కోరారు. అవసరమైన చోట సంచార వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించాలని కోరుతూ తమ్మినేని వీరభద్రం మంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పశుగ్రాసానికి కొరత

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ప్రస్తుతం వర్షాకాలం అయినా రాష్ట్రంలో పశుగ్రాసం కొరత ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా భూముల విలువ పెరగడం తోపాటు, సాగు భూములను రియల్‌ఎస్టేట్, ఇతర కార్యకాపాలకు వినియోగించడం, వివిధ వాణిజ్య పంటల సాగుతో పశువుల మేతకు అవసరమైన వాటిని సాగు చేయకపోవడంతో పశువుల మేతకు కొరత ఏర్పడింది. దీనికి తగినట్లుగా వరి నూర్పిడి సమయంలో హార్వెస్టర్లతో కోతలు కోస్తుండటంతో ఆ గడ్డి పశువుల మేతకు పనికిరాకుండా పోతోంది. ఇప్పుడే ఇలా ఉంటే వచ్చే వేసవి కాలంలో పశుగ్రాసానికి గడ్డుకాలం తప్పదని రైతాంగంలో ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పశుగ్రాసం కొరత కారణంగా మూగ జీవాలు అర్థాకలితో అలమటిస్తున్నాయి. దీంతో మూగ జీవాల అమ్మకం జోరుగా సాగుతోంది. ఒక్క ఉమ్మడి నల్లగొండ జిల్లాఓ 14 లక్షలకు పైగా పశు సంపద ఉండగా, ప్రస్తుతం అది 10 లక్షలకు పడిపోయింది. దీనికి తగినట్లుగా మేత దొరక ఇతర నప్రాంతాల నుండి గడ్డిని అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ట్రాక్టర్ గడ్డికి 2,500 రూపాయల నుండి 3 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది.

# విద్యుత్ షాక్‌కు గురైన మహిళ మృతి

## అపస్మారక స్థితిలో భర్త

**పినపాక, ఆగస్టు 26, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన కొమరం సమ్మక్క సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కిరాణా షాపు నడుపుతున్న కొమరం సర్వేశ్వరరావు సోమవారం ఉదయం దుకాణంలో సరుకులు సర్దుతున్న సమయంలో ప్రమాదశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. గమనించిన స్థానికులు అతన్ని రక్షించగా అదే సమయంలో విద్యుత్ ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగెకు భార్య కొమరం సమ్మయ్య ప్రమాదశాత్తు తగలగా స్పృహ తప్పి పడిపోయింది. గమనించిన స్థానికులు వెంటనే ప్రైవేట్ వాహనంలో మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రికి షాక్ గురైన భార్యాభర్తలను తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు జరిపిన వైద్యులు అప్పటికే సమ్మక్క మృతి చెందినట్లు తెలిపారు. మరొకరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మృతురాలికి 5 సంవత్సరాల బాబు, 4 సంవత్స రాల పాప ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఇ బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదుచేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# 8న తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్‌కు ఎన్నికలు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఎన్నికలకు తేదీ ఖరారైంది. సెప్టెంబరు 8వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి నోటిఫికేషన్ విడుదైంది. సెప్టెంబరు 1వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఫిల్మ్ ఛాంబర్‌లో 1,000 కి పైగా నిర్మాతలతో పాటు, సినిమాలోని 24 విభాగాలకు చెందిన వారు సభ్యులుగా ఉన్నారు. దీంతో ఫిల్మ్ ఛాంబర్‌లో మొత్తం 16 వేల మంది సభ్యులు ఉన్నారు. కాగా తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రస్తుత అధ్యక్షుడు పి రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఫిల్మ్ ఛాంబర్ ఏర్పడి 14 ఏళ్ల అయిందన్నారు. తమ కమిటీ పదవీ కాలం ముగుస్తుండటంతో ఎన్నికలు జరగనున్నాయని చెప్పారు. తమ హయంలో అభివృది, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా ఫిల్మ్ ఛాంబర్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్‌తో పాటు, వారి పిల్లిలకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు వెల్లడించారు. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలి

## ముఖ్యమంత్రికి వి.హనుమంతరావు సూచన




**హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త:** హైదరాబాద్‌ను స్పోర్ట్స్‌సిటీగా అభివృద్ధి పరచాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజ్యసభ మాజీ ఎంపి, పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంత రావు డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ స్పోర్ట్స్ సిటిగా డెవలప్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన సూచించారు.

హైదరాబాద్ యువత క్రీడల్లో రాణించడానికి వీలైన వాతవర్ణం ఉండాలని ప్రతి జిల్లా కేంద్రంలో 10 నుంచి 12 ఎకరాల వైశాల్యంతో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గచ్చిబౌలి వరకు మారథాన్ లో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఆయన హర్షం వ్యక్తంచేశారు.

**నేడు అమీర్ అలీ ఖాన్‌కు సన్మానం**

ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు రవీంద్రభారతిలో మంగళవారం ఉదయం 11 నుంచి 2 గంటల వరకుసన్మానం జరుపుతున్నారు. దీనికి మాజీ ఎంపి వి.హనుమంతరావు అధ్యక్షత వహిస్తారు. రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. సిడబ్ల్యుసి సభ్యుడు తారిఖ్ అనవర్ విశిష్ఠ అతిథిగా ఉంటారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్, దానంనాగేందర్, షబ్బీర్ అలీ,రోహిన్‌రెడ్డి పాల్గొంటారు.

# విసిల కోసం విద్యార్థుల ఎదురు చూపులు

**విద్యాసంవత్సరం ఆరంభమై 3నెలలు గడచినా ఇంకా జరగని నియామకాలు**

**సెర్చ్ కమిటీలు వేసినా నిర్వహించని మీటింగ్‌లు**

**10 విసి పోస్టులకు 1382 దరఖాస్తులు**

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకి రెగ్యులర్ ఉప కులపతులు(వీసీ) లేకపోవడంతో పాలన పడకేసింది. చిన్న ఫైల్‌కి సైతం యూనివర్సిటీ అధికారులు ఇన్‌ఛార్జ్ ఐఏఎస్‌ల కార్యాలయాలకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. హైదరాబాద్‌లో కాకుండా జిల్లాల్లో ఉన్న యూనివర్సిటీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వారంలో ఒక రోజు వారు ఫైల్స్‌ను తీసుకొని.. అంతకుముందే ఇన్‌ఛార్జ్ ఐఏఎస్ అపాయింట్‌మెంట్ తీసుకొని హైదరాబాద్ వచ్చి వాటిపై సంతకాలు చేయించుకొని తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ఇందుకోసం యూనివర్సిటీ ఒకరిని కేటాయించడమే కాకుండా అందుకోసం ప్రత్యేకంగా ఒక వాహనం ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ, కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ, నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీ, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీ, నల్లగొండలో మహాత్మా గాంధీ యూనివర్సిటీలు ఇలాగే వారానికి ఒకసారి ఫైల్స్‌ని హైదరాబాద్‌కి తరలించి సంతకాలు తీసుకోవల్సి వస్తోంది. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమై ఇప్పటికే మూడు నెలలు కావస్తోంది. ఇప్పటి వరకు రెగ్యులర్ వీసీలు లేకపోవడంతో.. అడ్మినిస్ట్రేషన్ సవ్యంగా సాగడం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభమైన సమయంలోనే యూనివర్సిటీలకి వీసీల అవసరం ఎక్కువగా ఉంటుంది. అడ్మిషన్ల సమయంలో విధానపరమైన నిర్ణయాలు తీసుకోవల్సి ఉంటుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలో అడ్మిషన్లతోపాటు హాస్టల్స్‌లో చేరే విద్యార్థుల కోసం నిర్ణయాలు తీసుకోవాలి.. అలాగే రెగ్యులర్ ఫైల్స్‌ని చూడాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలు లేకపోవడంతో పాలన అస్తవ్యస్తంగా మారుతోంది. రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకి రెగ్యులర్ వీసీల పదవీ కాలం ఈ ఏడాది మే నెల 21తో ముగిసింది. దీంతో 10 వర్సిటీలకి సీనియర్ ఐఏఎస్ అధికారులను ఇన్‌ఛార్జ్ వీసీలుగా నియమిస్తూ వీసీల పదవీ కాలం ముగియడానికి వారం ముందుగానే.. మే 15న ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ ఉత్తర్వుల్లో జూన్ 15వరకే అంటూ జీవో ఇచ్చారు. జూన్ 15 వరకే అన్నారు కాబట్టి ఆ లోపుగా యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలు వస్తారని ఇటు విద్యార్థులు, అటు వర్సిటీల బోధన, బోధనేతర సిబ్బంది సంతోషించారు. అయితే జూన్ 15 వరకే ఎఫ్ఏసీ బాధ్యతలు ఇస్తూ గతంలో ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. జూన్ 15తో గడువు ముగియడంతో రెగ్యులర్ వీసీల నియామకం జరగకపోవడంతో మరోసారి ఇన్‌ఛార్జ్ వీసీల గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సారి జారీ చేసిన ఉత్తర్వుల్లో తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు.. రెగ్యులర్ వీసీలు వచ్చే వరకు కొనసాగుతారని జీవోలో పేర్కొన్నారు. దీంతో మే 22 నుంచి ఇప్పటి వరకు రెగ్యులర్ వీసీలు లేకుండానే యూనివర్సిటీలు కొనసాగుతున్నాయి. ఉస్మాని యా, జేఎన్‌టీయూ, జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, కాకతీయ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ యూనివర్సిటీలకి రెగ్యులర్ వీసీలు లేరు.

**9 వర్సిటీలకి సెర్చ్ కమిటీలు..**

ఇన్‌ఛార్జ్ వీసీల ఉత్తర్వులు వచ్చిన తరువాత 9 వర్సిటీలకి సెర్చ్ కమిటీలను సైతం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పటి వరకు సెర్చ్ కమిటీల సమావేశాలు జరగలేదు. సెర్చ్ కమిటీల సమావేశాల కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది. మరో పది, 15 రోజుల్లో యూనివర్సిటీలకీ వీసీలను నియమిస్తామని సోమవారం జరిగిన ఒక మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం విద్యా శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరనే ఉంది. ముఖ్యమంత్రి లోక్‌సభ ఎన్నికల కోసం సుమారు రెండు నెలలపాటు అదేపనిలో బిజీగా ఉన్నారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రితోపాటు పీసీసీ చీఫ్‌గానూ కొనసాగుతున్నందున ప్రభుత్వ పాలనా వ్యవహారాలతోపాటు.. పార్టీ వ్యవహారాలను చూసుకోవల్సి వస్తుంది. దాంతోపాటు వీసీలనియామకంలో రిజర్వేషన్లను అమలు పరచడంతోపాటు మహిళలకి ప్రాధాన్య తను ఇవ్వడం, మైనారిటీలకి అవకాశం కల్పించడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్న నేపథ్యంలో కొంతఆలస్యం అవుతున్నట్టు తెలుస్తోంది. అయితే గతంలో నియమించిన వీసీల మూలంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతో ఈసారినియామకాల్లో అటువంటి పరి స్థితులురాకుండా ఉండాలని చూస్తున్నట్టున తెలుస్తోంది.

**వీసీ పోస్టులకి 1382 దరఖాస్తులు..**

ఈ నేపథ్యంలోనే ఇప్పటికే యూనివర్సిటీల్లో వీసీల నియామకం కోసం అర్హులైన ప్రొఫెసర్ల నుంచి ఇప్పటికే దరఖాస్తులను స్వీకరించారు. 10 యూనివర్సిటీల్లో వీసీలపోస్టులకు 1382 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ పోస్టుకు 208 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా సుమారు 280 మందికిపైగా ప్రొఫెసర్లు వీసీల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఉస్మానియాకి 193, కాకతీయ 149, పాలమూరు159, మహాత్మా గాంధీ 157, శాతవాహన 158, తెలంగాణ యూనివర్సిటీ135, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగువిశ్వ విద్యాలయం 66, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ208, జేఎన్‌టీయూహెచ్ 106, జేఎన్ఏఎఫ్ఏకి 51 దరఖాస్తులు కలిపి మొత్తం 1382 దరఖాస్తులు వచ్చాయి.



నీలిమ ఆసుపత్రి ఎదుట ధర్నా చేస్తున్న బాధితుడు కళ్లెం ప్రభాకర్‌రెడ్డి. పల్లా అనుచరులు, బాధితుల మధ్యతోపులాట దృశ్యం

**పల్లా 4 ఎకరాలు కబ్జా చేశాడని**

# ప్రభాకర్‌రెడ్డి ధర్నా

**నీలిమ ఆసుపత్రి ఎదుట ఆందోళన, ఉద్రిక్తత**

**ఇరువర్గాల తోపులాట, పోలీసులకు ఫిర్యాదు**

**ఘట్‌కేసర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తమ కు చెందిన 4 ఎకరాల భూమిని ఆక్రమంచుకున్నారని ఆరోపిస్తూ బాధితుడు కుంట్లూరు మాజీ సర్పంచ్ కళ్లెం ప్రభాకర్‌రెడ్డి సోమవారం నీలిమ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని సర్వే నంబర్ 796 లోని 11-21 ఎకరాల భూమిలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి గాయత్రీ ట్రస్టు పేరుతో 7-20 ఎకరాలు కొనుగోలు చేసి నీలిమ ఆసుపత్రి నిర్మించారని మిగతా 4ఎకరాల తమకు చెందినదిగా కాగా తమను భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనకు చెంది న4 ఎకరాల భూమిని సర్వేచేయించగా ఇక్కడ నీభూమి లేదు వైభవ్ కాలనీ వైపు ఉందని గత 3 సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూఆక్రమణ దారుల పట్ల కటినంగా వ్యవహరించి చట్టప్రకారం తమ భూమిని పల్లా చెర నుంచి ఇప్పించాలని ఆయన కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్‌కు సన్నిహితంగా ఉంటూ పల్లా బఫర్‌జోన్‌లో కళాశాల భవన నిర్మాణం చేశాడని, నాలాలను కబ్జా చేశాడని, 59 జీఓ కింద 2 ఎకరాల ప్రభుత్వభూమిని తీసుకున్నాడని ఆరోపించారు. బాధితుడు ప్రభాకర్‌రెడ్డి తన అనుచరులు రాకేశ్‌రెడ్డి, నర్సింహ్మలతో వచ్చి భూమిలో ప్రెస్‌మీట్ నిర్వహిస్తుండగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనురాగ్ విశ్వవిద్యాలయంకు చెందిన సిబ్బంది చేరుకొని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ప్రభాకర్‌రెడ్డికి, పల్లా అనుచరులు సతీష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రామారావులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకొని దుర్భాషలాడుకున్నారు. మీడియా సమక్షంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి బూతుమాటలు తిట్టుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ఈక్రమంలో మీడియా ప్రతినిధుల పట్ల పల్లా అనుచరుడు సతీష్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించడంతో కొద్ది సేపు విలేకరులతో వాగ్వివాదం జరిగింది. విషయం తెలుసుకున్న పోచారం ఐటీసీ ఎస్ఐ నాగార్జునరెడ్డి సిబ్బందితో చేరుకొని ఇరువర్గాలతో చర్చించి శాంతిపజేశారు. దీంతో ఇరువర్గాలు పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకోగా పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## కేఫ్ యజమానితో వాగ్వాదం-కాల్పులు జరిపిన నిందితులు, ఐదుగురు అరెస్టు

**న్యూఢిల్లీ,ఆగస్టు 26:** వాయవ్య ఢిల్లీలోని సత్యా నికేతన్ ప్రాంతంలో ఒక కేఫ్ బయట జరిగిన వాగ్వాదంలో కాల్పులు జరిగాయి. ఇందుకు సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టుచేసారు. గ్లాస్ టేబుల్‌పై కూర్చునే అంశంపై కేఫ్ యజమానితో వాగ్వాదానికి దిగిన వ్యక్తులు చివరకు కాల్పులు జరిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లిన పోలీసులు అహ్మద్, ఔరంగజేబ్ అలియాస్ మంగల్ అలియాస్ మోను అనే వ్యక్తులను అరెస్టుచేసారు. మరో ముగ్గురిని అతుల్, జావేద్, ఆదిల్‌గా గుర్తించి వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఈశాన్య ఢిల్లీలోని జహంగీర్‌పురికి చెందినవారని, అహ్మద్ పుట్టినరోజును జరుపుకునేందుకుఈ కేఫ్‌కు వచ్చినట్లు తేలింది. జావేద్ ముందు కేఫ్ ఓనర్‌పై




కాల్పులు ప్రారంభించాడు. ఆతనిపై పాత నేర చరిత్రకూడా ఉందని, ఆదిల్ అయితే నిరుద్యోగి అని తేలింది. అహ్మద్‌ఒక పన్నీర్ వెండార్ అని ఆతడు మహీంద్రా థార్ వాహనాన్ని ఈపార్టీకోసం మిత్రులకోసం తెచ్చినట్లు తేలింది. ఆతని మేనమామపేరిట ఈ వాహనం రిజిస్టరు అయి ఉంది. డిసిపి రోహిత్‌మీనా మాట్లాడుతూ నిందితుడి ఎస్‌యువిలో అక్రమ ఆయుధాలు ఉన్నాయని, అందువల్లనే వీటన్నింటినీ జప్తుచేస్తున్నట్లు తెలిపారు. రాత్రి తొమ్మిది గంటలకు సౌత్ క్యాంపస్ పోలీస్ స్టేషన్‌కు కాల్‌వచ్చిందని వెంటనే అప్రమత్తం అయినట్లు తెలిపారు. కేఫ్ సిబ్బంది మాట్లాడుతూ కొందరు వ్యక్తులు రాత్రి 8.30 గంటలకు కేఫ్‌లో తినేందుకు వచ్చారని, ఒక గ్లాస్ టేబుల్‌పై ఒకరు కూర్చున్నారని, కేఫ్ యజమాని అభ్యంతరంచెప్పాడని అక్కడినుంచి ఘర్షణ మొదలయిందని డిసిపి తెలిపారు. ఆ తర్వాత మరికొందరుఅక్కడికి వచ్చి ఘర్షణ పెద్దదిచేసారని, వచ్చినవారిలో ఒకరు గాలిలోకి కాల్పులు జరిపినట్లు కేఫ్ సిబ్బంది తెలిపారు. వాగ్వాదం చిలికి చిలికి పెద్దది అయిందని, అదే కాల్పులకు దారి తీసిందన్నారు. మంగళ్, అతుల్ ఇద్దరూ కూడా వారాంతపు మార్కెట్లలో చెప్పులు అమ్ముతుంటారని డిసిపి తెలిపారు. పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకుని ఆధారాలను రాబడుతున్నారు.



## ఘాట్‌లో ఘోర ప్రమాదం

**కారును ఢీకొన్న లారీ**

## ఐదుగురు అక్కడికక్కడే మృతి

**కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై గువ్వల చెరువు వద్ద దుర్ఘటన**

**రామాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కర్నూలు - చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులోని నాలుగో మలుపు వద్ద కారు లారీని ఢీకొని వెంకటమ్మ, నాగలక్ష్మి, నాగయ్యతో పాటు లారీ డ్రైవరు కార్ డ్రైవరు మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం కొండివారిపల్లె కుప్పం గ్రామానికి చెందిన చిన్న వెంకటమ్మ భర్త సత్యనారా యణ ఇటీవల చనిపోగా వెంకటమ్మ తన వరుసకు కోడలు ఐన నాగలక్ష్మి తమ్ముడు నాగ య్యతో కలిసి కారు బాడుగకు తీసుకుని కారులో వేంపల్లె, కడప నుండి చక్రాయపేటకు వెళుతుండగా గువ్వలచెరువు ఘాట్‌రోడ్డు వద్దకు రాగానే రాయ చోటివైపు నుంచి కడప వైపు వెళ్తున్న అమరరాజా బ్యాటరీకి చెందిన లారీ ఢీకొని డ్రైవర్‌తో సహా ఐదుగురు మర ణించారు. లారీ లోయలో పడి లారీ డ్రైవర్ కూడా మరణించారు. ఐదు మంది అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలాన్నికడపజిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు లక్కిరెడ్డి పల్లె సిఐ కొండా రెడ్డి, రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి, సిబ్బంది,సికెదిన్నె ఎస్ఐ సిఐమృతులను కారులో నుండి బయటకు లాగి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి తెలిపారు.

# ఆలయంలో విగ్రహం విధ్వంసం

**త్రిపురలో చెలరేగిన మతపరమైన ఉద్రిక్తతలు: భారీగా పోలీసుల మోహరింపు**

**అగర్తలా, ఆగస్టు 26:** ఆలయంలో విగ్రహాన్ని దుండగులు ధ్వంసంచేసారు. ఈ నేపథ్యంలో ఆందోళనకారులు రెచ్చిపోయారు. పలు ఇళ్లు వాహనాలకు నిప్పుపెట్టారు. దీనితో ఉద్రిక్తతలను నివారించేందుకు అక్కడ భారీగాపోలీసులను మోహరించారు. పశ్చిమ త్రిపురలోని రాణిర్‌బజార్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. ముందురోజు రాత్రి కైతుర్ బారి ప్రాంతంలోని కాళీదేవి విగ్రహాన్ని కొందరు ధ్వంసంచేసారు. దీనితో మత ఘర్షణలు చెలరేగాయి. సుమారు 12 ఇళ్లతోపాటు పలు వాహనాలకు ఆందోళన కారులు నిప్పుపెట్టారు. అల్లరిమూకను చూసి స్థానికులు భయంతో పారిపోయారు. కాగా ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేసారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు నివారించేందుకు నిషేధాజ్ఞలు విధించారు. ఈ సంఘటనలపై పోలీసులు వివిధ కేసులు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. జరిగిన నష్టాన్ని అంచనా



వేస్తున్నారు. ఒకవైపు వరదలతో అల్లాడుతున్న త్రిపురలో మత ఘర్షణలు చెలరేగడంపై రాజకీయ నేతలు ఆందోళన వ్యక్తం చేసారు. శాంతి స్థాపనకు కలిసి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. త్రిపురను అకాల వర్షాలు ముంచెత్తడంతో అపార నష్టం జరిగింది. సుమారు 15 వేల కోట్లకుపైగా ఉంటుందని ముఖ్యమంత్రి మాణిక్ సాహా వెల్లడించారు. 24 మంది మృతి చెందగా 1.28 లక్షలమంది సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్నారు.

## కేంద్ర వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించిన తెలంగాణ వక్ఫ్ బోర్డు

**సిఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసి**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు26:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర వక్ఫ్ బోర్డు వ్యతిరేకించింది. ప్రతిపాదిత బిల్లు వక్ఫ్ సంస్థలను దెబ్బతీసేలా ఉందని వక్ఫ్‌బోర్డు సమావేశం అభిప్రాయపడింది. వక్ఫ్‌బోర్డు రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని నేతృత్వంలో సోమవారంనాడు సమావేశమైంది. సమావేశంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. చట్ట సవరణ కోసం ఏర్పాటు చేసిన జాయింట్ వర్కింగ్ కమిటీని కలిసి బోర్డు అభిప్రాయం తెలపాలని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు నిర్ణయించింది. అదేవిధంగా బిజెపియేతర రాష్ట్రాల వక్ఫ్‌బోర్డుల చైర్మన్లు,సీఈవోలతో సదస్సు సమావేశం నిర్ణయించినట్లు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. కేంద్రం తీసుకువచ్చిన అప్రజాస్వామిక వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తిరస్కరించిన మొదటి బోర్డు తెలంగాణ వక్ఫ్ బోర్డుగా అసదుద్దీన్ ఓవైసి పేర్కొన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు తిరస్కరణకు మద్దతు ఇచ్చిన సిఎం రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా ఎంపీ ధన్యవాదాలు తెలిపారు.

ముస్లింల హక్కులను కాలరాసే కుట్ర:వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ పేరిట కేంద్ర ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తోందని అసదుద్దీన్ ఓవైసీ ఆదివారం మండిపడ్డారు. ఆస్తుల స్వాధీనం కుట్రకు తెరలేపిందని ఆరోపించారు. కేంద్రం తెస్తున్న వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు తరఫున బిజెపి యేతర రాష్ట్రాల సిఎంలను,బిజెపి పాలిత రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీల నేతలను కలిసి ఉద్యమిస్తామని తెలిపారు.

దేవాలయాల్లో హిందూమతానికి చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మాత్రమే ఉండాలి, కాశీ విశ్వనాథ ఆలయానికి సభ్యులు కావాలంటే హిందువులే అర్హులు,మరి వక్ఫ్ బోర్డులో మాత్రం ముస్లింలతో పాటు ఇద్దరు హిందూ అధికారులను నియమించడం అనేది ఎంత వరకు సమంజసమన్నారు. దేశంలో 32 వక్ఫ్ బోర్డుల్లోని ఏ ఒక్క దానికైనా కేంద్రం నయాపైసా నిధులు ఇచ్చిన దాఖలా లేదన్నారు. ముస్లింలను ఓట్ల యంత్రంగా ఉపయోగించుకునే పార్టీలు ఇప్పుడెందుకు మౌనం వహిస్తున్నాయి' అని అసదుద్దీన్ ప్రశ్నించారు.

# సినీ నటుడు దర్శన్‌కు రాచమర్యాదలు

**కర్ణాటక జైళ్లశాఖలో ఏడుగురు అధికారుల సస్పెన్షన్**



**బెంగళూరు, ఆగస్టు 26:** నగరంలోని పరప్పన అగ్రహార జైలులో ఉన్న సినీ నటుడు దర్శన్‌కు జరుగుతున్న రాచమర్యాదలపై విచారణచేసిన కర్ణాటక ప్రభుత్వం ఏడుగురు జైళ్లశాఖ అధికారులు సిబ్బందిని సస్పెండ్‌చేసారు. జైలులో దర్శనకు విఐపి మర్యాదలు చేయడంపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. కస్టడీలో ఉండగానే దర్శన్‌కు, కన్నడ నటి తూగుదీపలకు రాచమర్యాదలు చేస్తున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. పోలీసులు అక్కడికి వెళ్లి విచారణ చేసారని, ప్రాథమిక విచారణలో ఏడుగురు అధికారులకు ఈ రాచమర్యాదల్లో ప్రమేయం ఉందని గుర్తించినట్లు తెలిసింది. అందువల్ల ముందుగా వారు ఏడుగురినీ ప్రభుత్వం సస్పెండ్‌చేసింది. ఇపుడు సమగ్ర విచారణజరుపుతున్నట్లు కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర్ తెలిపారు. జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న దర్శన్‌కు పరప్పన అగ్రహార సెంట్రల్ జైలులో రాచమర్యాదలు అందుకుంటున్నట్లు కనిపిస్తున్న ఫోటోలు వైరల్ కావడంతో ప్రభుత్వం వెంటనే అప్రమత్తం అయింది. బయటికి వచ్చిన చిత్రాల్లో దర్శన్ ఎంతో దర్పంగా ఉన్నట్లు కనిపిస్తోంది. చేతిలోసిగరెట్టు, కాఫీకప్‌తో మరెట ముగ్గురు వ్యక్తులతో కూర్చుని ముచ్చటిస్తున్న ఫోటోలు కనిపించాయి. దర్శన్‌తోపాటు మరో నేరస్తువిల్సన్ గార్డెన్ నాగా, నటుడి మేనేజర్ నాగరాజు, సహనిందితుడు కూళ్ల సీనా మరో జైలు ఖైదీలు ఇక్కడ కనిపించారు. దర్శన్‌తోపాటు ఆతని స్నేహితురాలు పవిత్రగౌడలు ప్రస్తుతం రేణుకస్వామి హత్యకేసులో జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్నారు. దర్శన్‌కు సెలబ్రిటీ హోదా ఉండటంతో ఈకేసు ప్రాధాన్యం పెరిగింది. 33 ఏళ్ల రేణుకస్వామి నటుడికి వీరాభిమాని, పవిత్రగౌడకు అసభ్యకర సందేశాలు పంపించడంతో దర్శన్ రెచ్చిపోయాడు. బ్ రాఘవేంద్ర రేణుకస్వామిని ఒకషెడ్డువద్దకు తీసుకువచ్చాడని, ఆర్‌ఆర్‌నగర్‌లోని ఈ షెడ్‌వద్దకు దర్శన ప్రోద్బలంతోనే తీసుకువచ్చినట్లు దర్యాప్తులో తేల్చారు. ఆ తర్వాత బాధితుడిని హింసించి కొట్టి చంపివేసారని తేలింది. పోస్టుమార్టం నివేదికలో కూడా రేణుస్వామి షాక్‌తోను, మెదడులో రక్తం గడ్డకట్టడంవల్లనే చనిపోయాడని, అంతేకాకుండా శరీరంపై తీవ్రస్థాయి గాయాలున్నాయని, వాటి ప్రభావంతోకూడా మరణించి ఉండవచ్చని నివేదిక ఇచ్చింది. చివరకు రేణుస్వామి హత్యకు దారితీసింది. మరుసటిరోజు అంటే జూన్ 9వ తేదీ అభిమాన మృతదేహం వరదనీటి మురుగు కాలువలో కనిపించింది. రేణుకస్వామి తండ్రి కాశీనాథ్ రాచమర్యాదలపై ఫిర్యాదులుచేసారు. అసలు దర్శన్ జైలులో ఉన్నాడోలేడోనన్న అనుమానం ఉందని ఆయన అన్నారు. సామాన్య ఖైదీలవలే చూడాల్సిందిపోయి ఆతనికి రాచమర్యాదలుఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.

## మియాపూర్ ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు26:** మియాపూర్ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం ఘనంగా జరిగింది. మియాపూర్, హెచ్‌ఎంటి స్వర్ణపురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం ఉదయం మంగళహారతి,సామూహిక హరేకృష్ణ చాంటింగ్,భాగవతం శ్రావణంతో మహోత్సవం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీకృష్ణ నామ సహస్ర వాలి యజ్ఞం,కలస అభిషేకం నిర్వహించారు. వివిధ పోటీలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. రేరా చైర్మన్ సత్యనారాయణ, మియాపూర్ ఇస్కాన్ టెంపుల్ ప్రెసిడెంట్ శ్రీరామదాస, ఎండోమెంట్ అధికారి సోమరాజు,స్థానికి ప్రతినిధులు రవియాదవ్,దేవందర్‌రావు, రాములు, ఇస్కాన్ మెంబర్స్,ప్రభుజీలు, మాతాజీలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేటి నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు26:** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. తొలి రోజు ఉదయం యాదాద్రి ఆలయం దర్శించుకోనన్న ఆయన అక్కడి నుంచి నేరుగా ములుగు జిల్లాకు చేరుకుంటారు. ములుగు జిల్లాలో వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన అవార్డు గ్రహీతలతో సమావేశమవుతారు. యునెస్కో గుర్తింపు పొందిన కాకతీయ కళాఖండం రానున్న ఆలయాన్ని వీక్షించి లక్నవరంకు వెళ్లనున్నారు.

రాత్రి లక్నవరంలో బస చేసి మరుసటి రోజు హనుమకొండలో పేరొందిన కళాకారులు, ప్రముఖులతో సమావేశం కానున్నారు. అనంతరం వరంగల్ ఖిల్లాను, భద్రకాళీ, వేయిస్తంభాల ఆలయాలను సందర్శిస్తారు.రాత్రి వరంగల్ నిట్ గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు. మూడో రోజు జనగామ జిల్లాలో కవులు, కళాకారులతో సమావేశమై అక్కడి నుంచి కొలనుపాకను సందర్శిస్తారు.

గవర్నర్ పర్యటనకు నాలుగు జిల్లాల యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేశారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో మంత్రి సీతక్క... అధికారులు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## కమిటీని నియమించి రిపోర్ట్ ఆధారంగా అందరికీ న్యాయం

**మాల సామాజిక వర్గం ప్రజాప్రతినిధులకు సిఎం రేవంత్ హామీ**



సోమవారం సచివాలయం సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాలసామాజికవర్గం ప్రతినిధులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు26:** ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాల సామాజిక వర్గం ప్రజాప్రతినిధులు,మాల మహానాడు నేతలు కోరారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు.ఎస్సీ వర్గీకరణపై కోర్టు డైరెక్షన్‌కు అనుగుణంగా మాల మాదిగలకు సరైన న్యాయం జరిగేలా చూడాలని నేతలు కోరారు. కమిటీని నియమించి ఆ రిపోర్ట్ ఆధారంగా అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని సిఎం రేవంత్ హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రితో భేటీ అయిన వారిలో ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, మట్టా రాగమయి, వంశీకృష్ణ,నాగరాజు,మాల మహానాడు నేతలు చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## రష్యా దాడులను తిప్పికొట్టేందుకు సహకరించాలి

**యూరోపియన్ దేశాలకు జెలెన్‌స్కీ విజ్ఞప్తి**

**కీవ్, ఆగస్టు 26:** రష్యా చేస్తున్న వైమానిక దాడులను తిప్పికొట్టేందుకు యూరోపియన్ దేశాలు సహకరించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడువోలోదిమిర్ జెలెన్‌స్కీ విజ్ఞప్తిచేసారు. వందకుపైగా క్షిపణులు, మరో వందకుపైగా డ్రోన్లసాయంతో రష్యా ఏకకాలం దాడులను ప్రారంభించిందని, వీటివల్ల యూరోపియన్ దేశాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల్లోనే విపరీత నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని మా కీలక ప్రాంతాలతోపాటు మ ఏవియేషన్ రంగం, యూరోపియన్ పొరుగుదేశాలు సమిష్టిగా కృషిచేస్తున్నామని, ఎఫ్ 16 యుద్ధవిమానాలు మాకు వైమానిక రంగంలో రక్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఇదే సమైక్యత కొనసాగితే మధ్యప్రాచ్యంలో యూరోప్‌కు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతిచోటా కూడా జీవితాలకు, ప్రాణాలకు సమాన విలువలే



ఉంటాయని ఆయన అన్నారు. ఇరాన్ క్షిపణులను కూల్చివేసేందుకు ఏవిధంగా అమెరికా ఇజ్రాయిల్‌కు సాయపడుతున్నదో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతర భాగస్వామ్యదేశాలు మాకు సాయం అందించే సామర్థ్యంతో ఉన్నాయని, ఈ ఉగ్ర వాదం నిలిపివేసేందుకు వాటికి అపారమైన అవకాశాలున్నట్లు జెలెన్‌స్కీ పేర్కొన్నారు.

# 'వెంకటేష్, ఐశ్వర్య రాజేష్'లపై లవ్లీ హస్బెండ్, వైఫ్ సాంగ్

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి కలిసి రెండు వరుస హిట్‌లను అందించిన తర్వాత, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ తమ హ్యాట్రిక్ చిత్రానికి పనిచేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన కొత్త షెడ్యూల్ ప్రస్తుతం పొల్లాచ్చిలో జరుగుతోంది. ప్రస్తుతం పొల్లాచ్చిలోని కొన్ని అందమైన ప్రదేశాలలో వెంకటేష్, ఐశ్వర్య రాజేష్‌లు పోషించిన భార్యభర్తలపై ఒక అందమైన పాట చిత్రీకరించారు. సంగీతంలో ఫారమ్‌లో ఉన్న భీమ్స్ సిసిరోలియో చార్ట్‌బస్టర్ పాటను సంగీతం అందించారు. భాస్కరభట్ల సాహిత్యాన్ని సమకూర్చారు. డ్యాన్స్ కొరియోగ్రఫీని భానుమాస్టర్ పర్యవేక్షిస్తున్నారు. భార్యాభర్తల ప్రేమను తెలిపే ఉత్తమ పాటల్లో ఇది ఒకటి కానుంది. ఈ చిత్రంలో వెంకటేష్ మాజీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారు. ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా నటిస్తుండగా, మీనాక్షి చౌదరి మరో నాయికగా నటిస్తోంది. ఈ త్రికోణ క్రైమ్ డ్రామాలో అతని మాజీ ప్రేయసిగా ఆమె కనిపించనుంది. ఈ సినిమాకు సమీర్‌రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. ఎడిటింగ్ తమ్మిరాజు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ స్క్రీన్‌ప్లేకు సహకరించారు. వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఇంకా పేరు పెట్టని ఈ చిత్రం 2025 సంక్రాంతి సందర్భంగా థియేట్రికల్ విడుదలకు సిద్ధం కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి.



# పెక్యులర్ లవ్‌స్టోరీ 'సుందరకాండ'

హీరో నారా రోహిత్ ల్యాండ్ మార్క్ 20వ మూవీ 'సుందర కాండ' డెబ్యుటెంట్ వెంకటేష్ నిమ్మల పూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్స్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్న పొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్‌ని లాంచ్ మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. నారా రోహిత్ ఇందులో సిద్ధార్థ్ అనే సింగిల్ మ్యాన్ పాత్రలో కనిపించారు. తను మ్యారెజ్ ఏజ్ దాటినప్పటికీ, ఐదు క్వాలిటీస్ కలిగి ఉన్న పార్ట్నర్ కోసం సెర్చ్ చేయడం, తన మ్యాచస్ కోసం పేరెంట్స్ కూడా విసిగిపోవడం టీజర్‌లో హిలేరియస్‌గా అనిపించింది. క్యారెక్టరైజేషన్, కామిక్ టైమింగ్‌తో



హ్యూమర్ అందించే నారా రోహిత్‌కి ఈ క్యారెక్టర్ ట్రైలర్ మేడ్‌గా కనిపిస్తుంది. అతని జోడిగా వృతివాఘని ఆకట్టుకుంది. శ్రీదేవి విజయ్ కుమార్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. నరేష్ విజయ్ కృష్ణ రోహిత్ తండ్రి పాత్రలో ఆకట్టుకున్నారు. వాసుకి ఆనంద్ మరో కీలక పాత్రలో కనిపించారు. టీజర్‌లో చూపినట్లుగా, ఈ కథ ప్రతి వ్యక్తికి రిలేట్‌గా చేసుకునేలా వుంది. వెంకటేష్ నిమ్మలపూడి ఫన్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని రూపొందించారని టీజర్ ప్రామిస్ చేస్తోంది. ప్రదీప్ ఎమ్ వర్మ సినిమాటోగ్రఫీ వైబ్రెంట్‌గా వుంది. లియోస్ జెమ్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హ్యూమర్‌ని ఎలివేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రోహన్ ఎడిటర్ కాగా, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నారారోహిత్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. వెంకీ నాతో ఐదేళ్లుగా జర్నీ చేస్తున్నాడు. ఇదొక సెక్యులర్‌లవ్‌స్టోరీ. కమ్ బ్యాక్ మూవీగా ఈ స్క్రిప్ట్‌నే లాక్ చేశాం. ఈ సినిమా జర్నీ చాలా స్పెషల్.వెంకీ బ్రిలియంట్ కథ రాశారు. ఈ స్టేజ్ మీద వున్న అందరినీ కథే తీసుకొచ్చింది. టీజర్ మీ అందరికీ నచ్చిందే అనుకుంటున్నాను. లియాస్ జేమ్స్ మంచి ఆల్బంఇచ్చాడు. మంచి పాటలు కుదిరాయి. మున్ముందు సినిమా నుంచి మరింత కంటెంట్ రాబోతోంది. థాంక్యూ ఆల్ అన్నారు. డాక్టర్ నరేష్ వికే మాట్లాడతుతూ, 'సుందరకాండ' లాంటి లవ్‌స్టోరీ తెలుగులో చూడలేదు. నాకు తెలిసి ఇండియన్ స్క్రీన్ మీద ఇప్పటివరకు రాలేదు. ఇలాంటి లవ్‌లవ్ స్టోరీ ఎవరూ ఉహించలేదు. ఈ టీజర్ నాలుసార్లు చూడాలనిపిస్తుంది. చాలా ప్లెజెంట్‌గా వుంది. ఇది థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరు పేరున థాంక్స్.యాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ, అందరినీ మళ్లీ కలవడం ఆనందంగా వుంది. నాకోసం ఇంత మంచి క్యారెక్టర్ డిజైన్ చేసిన డైరెక్టర్ వెంకీకి థాంక్. మా నిర్మాతలక థాంక్స్. ఇది చాలా కలర్‌ఫుల్ ఫ్యామిలీ ఫిల్మ్. చాలా హ్యాపీగా ఎంజాయ్ చేస్తూ చూసే సినిమా ఇది ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. నిర్మాత సంతోష్ చిన్న పొల్ల మాట్లాడుతూ, అందరికీ థాంక్ యూ రోహిత్ అన్న థాంక్యూ ఆయన ముందుండి నడిపించారు. వెంకీపెద్ద డైరెక్టర్ అవుతారు. అందరికీ పేరుపేరున థాంక్యూ అన్నారు.

# సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక'

దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా జనక అయితే గనక. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. సంగీర్తన హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమా ఫైనల్ వెర్షన్‌ని చూసిన సుహాస్, యుఎస్‌ఎ హక్కులను సొంతం చేసుకున్నారు. సుహాస్ మాట్లాడుతూ, ఫైనల్ వెర్షన్ చూశాను. చాలా బాగా నచ్చింది. వెంటనే యుఎస్‌ఎ హక్కులను తీసుకున్నాను. పక్కా ఎంటర్‌ట్రైనింగ్ సినిమా అవుతుంది. ప్రతి దానికీ లెక్కలు చెప్పే మిడిల్ క్లాస్ అబ్బాయిగా ఈ సినిమాలో కనిపిస్తాను. తప్పకుండా ప్రేక్షకులు పడీ పడీ నవ్వుకుంటారు. మా డైరెక్టర్ చాలా మంది సినిమా చేశారు. దిల్‌రాజు సపోర్ట్‌చేసిన తీరుమర్చిపోలేం అన్నారు. నటీనటులు: సుహాస్, సంగీర్తన, రాజేంద్ర ప్రసాద్, గోపరాజు రమణ తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: దిల్‌రాజు ప్రొడక్షన్స్, సమర్పణ: శిరీష్, నిర్మాతలు: హర్షిత్ రెడ్డి, హన్షితా రెడ్డి, రచన- దర్శకత్వం: సందీప్ బండ్ల, సంగీతం: విజయ్ బుల్గానిన్, డిఒపి: సాయి శ్రీరామ్, ఎడిటర్, కోదాటి పవన్ కల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: అరసవిల్లి రామ్‌కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్: భరత్ గాంధీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అకుల్.



# 'ఈమె సుబ్బమ్మ ఇదియే ఈమె కథ' షురూ..

ఎంఎం ఆర్ ఆర్ట్ క్రియేషన్స్ ప్రొడక్షన్ పతాకంపై కిరణ్ దర్శకత్వంలో ప్రొడ్యూసర్ మంద మల్లికార్జున రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'ఈమె సుబ్బమ్మ ఇదియే ఈమె కథ' సినిమా హైదరాబాద్ రామానాయకుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కిరణ్ ఎఎన్‌కె, ప్రొడ్యూసర్ మంద మల్లికార్జున రెడినడ, హీరో శ్యామ్ షెల్వన్, హీరోయిన్స్ హాన్విక, రితిక, గ్రీష్మ, హీరోయిన్ ఎస్తేర్, జి.ఎల్.ఫనీకాంత్, తదితరులు పాల్గొన్నారు. డిఓపి గాజుల శివ, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మోహన్ కృష్ణ, లిరికల్ రైటర్ రాము కుంభగిరి కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎల్ ఫణి కాంత్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, ప్రొడ్యూసర్ మంద మల్లికార్జున రెడ్డి క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ, నేను కొత్త వాడినైనా మా నిర్మాత మల్లికార్జున్ రెడ్డి ఈ కథను నమ్మి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ఆయనకు నా ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియచేస్తున్నాను. ఈచిత్రం లవ్ స్టోరీతో పాటు మంచి మెసేజ్ కూడా ఉంటుంది. ఈ చిత్రం డెఫినెట్‌గా యూత్‌తో పాటు టోటల్ కుటుంబ సమేతంగా చూసే విధంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాము అన్నారు. చిత్ర నిర్మాత మంద మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం కథ విన్న వెంటనే చాలా ఎక్సైటింగ్‌గా అనిపించింది. సెప్టెంబర్ ఫస్ట్ నుంచి రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనున్నామన్నారు.

# '35-చిన్న కథ కాదు' చిత్రం 6న విడుదల

35 – చిన్న కథ కాదు చిత్రం అనేది నివేదాథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన కొత్త-యుగం క్లీన్ ఫ్యామిలీ డ్రామా. నందకిషోర్ ఈమని రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్ వాల్టేయిర్ ప్రొడక్షన్స్ పతాకాలపై నిర్మించారు. టీజర్,పాటలు,ఇతర ప్రోమోలకు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో సినిమా ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌తో వచ్చారు. 35-చిన్న కథ కాదు సెప్టెంబర్ 6న రెండు వారాల్లోపు సినిమాల్లోకి ఈ సినిమా తెలుగు,



తమిళం,మలయాళభాషల్లో ఒకేసారి విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలను ముమ్మరం చేయనున్నారు. ఈ సినిమాని ఎంపిక చేసిన కొద్ది మందికి ప్రదర్శించగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఇది ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతుంది. విడుదలతేదీ పోస్టర్‌లలో ప్రధాన తారాగణం యొక్క సంతోషకరమైన భావాన్ని వెలిబుచ్చారు. గ్రామీణ నేపథ్యంలో సెట్ చేయ బడిన, 35-చిన్న కథ కాదు హాస్యం, భావోద్వేగ లోతు యొక్క సమ్మేళనంతో సాపేక్షమైన కథ నాన్ని అల్లింది, అర్థవంతమైన సందేశాన్ని అందిస్తుంది. నికేత్ బొమ్మి కెమెరా కాగా, వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు. ప్రొడక్షన్‌డిజైన్: లతా నాయుడు, ఎడిటింగ్, టీసీ ప్రసన్న. తారాగణం: నివేదా థామస్, ప్రియ దర్శి, విశ్వదేవ్, గౌతమి.

# 13న 'కళింగ'

కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధృవవాయు.. ఇప్పుడు కళింగఅంటూ కొత్త కాన్సెప్ట్ తో హీరోగా, దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మిస్తున్న ఈ సినిమా మీద ఇప్పటికే మంచి హైప్ ఏర్పడింది. టీజర్, పోస్టర్‌లు, గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టు కున్నాయి. తాజాగా ఈ మూవీని సెప్టెంబర్ 13న విడుదల చేయబోతున్నామంటూ ప్రకటిస్తూ ఓ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో.. 'హీరో, దర్శకుడు ధృవ వాయు మాట్లాడుతూ, టీజర్, పోస్టర్ వీటితోనే కళింగ మీద హైప్ పెరిగింది. ఆల్రెడీ అన్ని చోట్లా బిజినెస్ అయింది. కంటెంట్ అందరికీ నచ్చడంతో అన్నిచోట్లా డీల్స్ అయిపోయాయి. ఇది కచ్చితంగా రెగ్యులర్ మూవీలా మాత్రం ఉండదు. అన్ని రకాల అంశాలు




ఇందులో ఉంటాయి. ఎమోషన్స్, లవ్, కామెడీ, హారర్, థ్రిల్లర్ ఇలా అన్నీ కావాలని పెట్టలేదు. టీజర్, సాంగ్స్ చూడని వాళ్లంతా టీ-సిరీస్ యూట్యూబ్ చానెల్‌లోచూడండి. కంటెంట్, స్క్రీన్ ప్లే చాలా టైట్‌గా ఉంటుంది. ఇంత వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో తెలుగులో అయితే రాలేదు. కచ్చితంగా ఈ సినిమాను థియేటర్లో చూసి ఆదరించండి. మా సినిమా సెప్టెంబర్ 13న రాబోతోంది అని అన్నారు. కెమెరామెన్ అక్షయ్ మాట్లాడుతూ, కళింగ సినిమా కోసం టీం అంతా చాలా కష్టపడింది. చాలా వరకు ఫారెస్ట్ ఏరియాల్లోనే షూట్ చేశాం. వర్షం, ఎండ అంటూ ఇలా చాలా కష్టపడాల్సి వచ్చింది. సినిమా మాత్రం అద్భుతంగా వచ్చింది. ఏ ఒక్కర్నీ నిరాశపర్చని మాత్రం గ్యారెంటీ ఇస్తాను' అని అన్నారు. నిర్మాత దీప్తి కొండవీటి మాట్లాడుతూ, కళింగ గురించి అక్షయ్ సగం చెప్పాడు. వంశీ మిగతా సగం చెబుతాడు. సెప్టెంబర్ 13న మా చిత్రం రాబోతోంది. సినిమాను చూసిన తరువాత ఓ మంచి ఫీలింగ్‌తో బయటకు వెళ్తారు. కళింగ అనేది ధృవ వాయుఐడియా. మేం ఆయనకు సపోర్ట్ చేశామంతే అని అన్నారు. 'హీరోయిన్ ప్రజ్ఞా నయన్ మాట్లాడుతూ, కళింగ సినిమా అద్భుతంగా వచ్చింది. చాలా వరకు అవుట్ డోర్‌లో, ఫారెస్ట్ తీశాం. ఈ చిత్రానికి మొదటి హీరో కెమెరామెన్ అక్షయ్. ఆయన ఈ మూవీని అద్భుతంగా క్యాప్చర్ చేశారు. ధృవవాయు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను తీశారు. సెప్టెంబర్ 13న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి'అని అన్నారు.



ప్రియాంక అరుళ్ మోహన్ నయా లుక్

# విడుదలకు రెడీ 'ఉరుకు పటేల'..

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచెర్ల. తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'. 'గెట్ ఉరికి ఫైడ్' సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. సెప్టెంబర్ 7న ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈసినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, 'పట్నం పిల్లా..', "ఒరి మాయలోడా' సాంగ్‌లకు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో ఈ చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. హీరోకి పెళ్లి వయసు వచ్చినా పెళ్లి కావటం లేదని బాధ ఎక్కువ అవుతుంటుంది. అందుకు కారణం.. తనేమీ చదువుకోడు.. కానీ బాగా చదువుకున్న పిల్లనే పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. అతని ఆశలకు తగ్గట్టే మన అందమైన హీరో యిన్ అతన్ని ప్రేమిస్తుంది. చాలా మంది చదువుకున్న అమ్మాయిలకు నచ్చని హీరోని హీరోయిన్ మాత్రం ఎందుకు ప్రేమించిందా! అనేది చాలా మందిలో ఉండే ప్రశ్న. కానీ..కథలో అసలు ట్విస్ట్ అదే. మన హీరోయిన్‌లో మరో కోణం బయటకు వస్తుంది. దెబ్బకు హీరో భయపడతాడు. ఏం చేయాలో తెలియక పారిపోవాలనుకుంటాడు. ఇంతకీ హీరోయిన్ ఏం చేసింది.. ఆమెను చూసి హీరో ఎందుకు భయపడ్డాడు.. చివరకు ఏమైందనేది తెలుసుకోవాలంటే సెప్టెంబర్ 7న రిలీజ్ కాబోతోన్న సినిమాను చూడాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు.



# 'సారంగపాణి జాతకం' టైటిల్ ఖరారు

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహన కృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో ఇదివరకే 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' లాంటి చక్కటి విజయవంతమైన సినిమాలు వచ్చాయి. తాజాగా వాళ్లిద్దరి కలయికలో ప్రియదర్శి కథానాయకుడిగా మరో చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'సారంగపాణి జాతకం' అనే టైటిల్ ఖరారు చేయగా, ఈ రోజు టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. చిత్రనిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ,'మనిషి భవిషత్తు అతని చేతిరేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసేచేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రం 'సారంగపాణి జాతకం' ప్రారంభం నుంచి ముగింపు వరకు నవ్వించే ఓ పూర్తి స్థాయి జంధ్యాల తరహా వినోదాత్మక సినిమా ఇది. మోహనకృష్ణ ఇంద్రగంటి ఈ కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఆయనతో మా సంస్థలో మూడో చిత్రమిది. ప్రియదర్శి, 'వెన్నెల' కిషోర్, వైవా హర్ష, నరేష్ విజయకృష్ణ, తనికెళ్లభరణి, శ్రీనివాస్ అవసరాల వంటి హేమాహేమీలు ఈ కథలో భాగం అయ్యారు. హీరోయిన్ రూపకొడువాయూర్, వడ్లమాని శ్రీనివాస్, రూపాలక్ష్మి, కల్పలతలు కూడా మంచి పాత్రలు చేశారు. ఈ సినిమా సాంకేతికంగా ఉన్నతస్థాయిలో ఉంటుంది. ఇందులో నాలుగు పాటలు ఉన్నాయి. వివేక్‌సాగర్ అద్భుతమైన బాణీలు అందించారు. సంగీతానికి మంచి ప్రాముఖ్యత ఉంది. మా సంస్థంల్లో 15వ చిత్రమిది. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం', 'యశోద'- హాట్రిక్ విజయాల తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకులకి మంచి సినిమా అందివ్వబోతున్నాం. 90 శాతం చిత్రీకరణ పూర్తి అయ్యింది. హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖలో ఇప్పటి వరకు నాలుగు షెడ్యూల్ పూర్తి చేశాం. నేటి నుండి సెప్టెంబరు 5 వరకు రెండు పాటలు, మిగతా సన్నివేశాలు చిత్రీకరణతో సినిమాని పూర్తి చేస్తున్నాం' అని అన్నారు. సారంగపాణి జాతకం ఫస్ట్‌లుక్ విడుదల చేసిన సందర్భంగా దర్శకుడు మోహన్‌కృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ, 'నమ్మకం మనిషికి బలాన్ని ఇస్తుంది. కానీ మూఢనమ్మకం బుద్ధిమంతుడిని కూడా బలహీనుడిని చేసి నవ్వుల పాలు చేస్తుంది. అలా నవ్వుల పాలైన ఓ మధ్యతరగతి మంచి అబ్బాయి కథే 'సాంగరపాణి జాతకం' తన నమ్మకం, తను ఇష్టపడిన అమ్మాయి ప్రేమ మధ్య కొట్టుమిట్టాడి రెండింటికి చెడ్డ రేవడయిపోయాడా? లేదా బయట పడ్డాడా? అనే కథాంశాన్ని ఉత్కంఠభరితంగా కడుపుబ్బా నవ్వించే హాస్యంతో చెప్పాం. హీరో పాత్రలో భావోద్వేగాలను, వినోదాన్ని ప్రియదర్శి తనదైనశైలిలో అద్భుతంగా పండించగా.. అచ్చ తెలుగు అమ్మాయి రూప కడువయూర్ తన అభినయంతో కట్టిపడేస్తుంది. సకుటుంబ సమేతంగా హాయిగా చూడగలిగితే ఒక హాస్య సంబంధం ఈ సినిమా. ఉన్నత సాంకేతిక ప్రమాణాలు అందించే శ్రీదేవి మూవీస్ సంస్థఈసినిమా నిర్మాణంలోనూ ఎక్కడారాజీపడలేదు. పీజీ విందా ఛాయా గ్రహణం, వివేక్ సాగర్, సంగీతం, మార్తాండ్ కె వెంకటేష్ కూర్పు, రవీందర్ కళా దర్శకత్వం ప్రేక్షకులు అందరినీ ఆకట్టుకుంటాయి. అని చెప్పారు. తారాగణం: ప్రియదర్శి, రూపకొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెకళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాలు, 'వెన్నె' కిషోర్, వైవా, హర్ష.



# ఒక డ్యాన్స్ చేద్దామా?



మనసుకు నచ్చినదైనా, కాస్త హుషారెక్కించే పాటైనా చెవుల్లో పడితే చాలు..సంగీతానికి తగ్గట్టుగా కాలు ఆడిస్తుంటాం. ఇక వేడుకల్లో అయిన వాళ్లంతా ఓ చోట చేరితే అందరితో కలిసి శరీరాన్ని కదిలించడమూ మామూలే. ఇక నుంచి ఇంట్లోనూ ఆ సరదాని ప్రయత్నించేయండి. ఎందుకంటే.. ఇంటి పనులు చేస్తున్నాం. ఇక ప్రత్యేకంగా వ్యాయామమెందుకు.. చాలామంది మహిళల అభిప్రాయమిదే! ఇక కొందరు తోడు లేరనో, నలుగురి ముందూ జిమ్ల్లో కుస్తీ పడటం ఇష్టంలేకో ఎక్సర్సైజ్లకు దూరమవుతున్నారు. దీంతో కనీస శారీరక శ్రమ లేక శరీరం, మనసు రెండూ అనారోగ్యాలపాలవుతున్నాయి. ఈ రెంటినీ ఉత్తేజపరిచే సాధనం డ్యాన్స్, అందుకే రోజూ నచ్చిన పాట పెట్టుకుని చిందేయండి. అయ్యో.. మాకు అసలు డ్యాన్సే రాదే' అంటారా? ఇదేమైనా వేదికపై ఇచ్చే ప్రదర్శనా? రాదు అని చింతించడానికి సరదాగా అలా అలా శరీరాన్ని ఊగిస్తూ అలా అలా కదిల్చినా చాలట. పైగా ఇది ఫుల్ బాడీ వర్కవుట్. పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఎవరికైనా అనువైనదే! చదువు, పని ఒత్తిడికితోడు నెలసరి సమయంలో హార్మోనుల్లో మార్పు మనల్ని ఎంత ఉక్కిరిబిక్కిరి చేస్తాయి? పిల్లలు పుట్టాక ప్రతిదీ మర్చిపోవడం, చిన్న చిన్న విషయాలూ త్వరగా గుర్తుకు రాకపోవడం వంటి సమస్యలు సరేసరి. వీటికీ కాలు కదపడానికి మించిన పరిష్కారం లేదట. డ్యాన్స్లో శరీరం మానరతమే కదులుతుంది అనుకునేరు. శరీరాన్ని సమన్వయం చేసుకుంటూనే లయకు తగ్గట్టుగా ఆడటానికి ప్రయత్నిస్తాం కదా.. అది మెదడుకీ వ్యాయామంలా పని చేస్తుందట మ్యూజిక్ని గమనించుకోవడం మారుతున్నదానికి తగ్గట్టుగా స్టెప్పులు మార్చడం, కొత్తవాటిని ప్రయత్నించడం అన్నీమల్టీ టాస్కింగ్ కిందకి వస్తాయట. ఆ ప్రభావం మెదడులోని నరాలపై సానుకూల ప్రభావం చూపుతాయట. కాబట్టి, చిన్న చిన్న మరచిపోవడంలాంటివి తగ్గడమే కాదు. భవిష్యత్తులో కండరాలు పట్టేయడం, మతిమరుపుతోపాటు అల్జీమర్స్నీ దూరంగా ఉంచుతాయట. ఎన్నిలాభాలో కదా.. అందుకే రోజుకో డ్యాన్స్ చేద్దామా మరి? □

# ఆన్లైన్ సేల్స్తో లక్షల ఆదాయం!



యాపిల్స్.. ఇవి మనకు చాలా ఖరీదైన పండ్లు.కానీ స్వర్గధామమైన హిమాచల్ప్రదేశ్లో ఇవి సాధారణ ధరకే లభిస్తాయి. అక్కడ్నుంచి మార్కెట్లోకి చేరి.. ఎంతో మంది దళారుల చేతులు మారేసరికి.. వాటి రేటు తడిసి మోపెడవుతుంది. పోనీ అవి అయినా తాజాగా దొరుకు తాయా? అంటే సంవత్సరం క్రితం పండించి కోల్డ్ స్టోరేజ్ చేసిన పండ్లవి. ఎంతో కష్టపడి తన తల్లిదండ్రులు పండించిన యాపిల్స్కు ఇలాగే దిట్టుబాటు ధర లభించకపోవడం అపరాజితా భన్సాల్ను కలచివేసింది. అందుకే తమ తోటలో పండించిన పండ్లను నేరుగా కస్టమర్ల గడప వద్దకే పంపించేలా ఓ ఆన్లైన్ సేల్స్ సంస్థను స్థాపించిందామె. నెలనెలా వందల కిలోల యాపిల్ని అమ్ముతూ, లక్షల ఆదాయం గడిస్తోన్న ఆమె.. తనతండ్రికి వ్యవసాయంలో మూడింతల లాభాలు రావడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

అపరాజితది హిమాచల్ప్రదేశ్లోని మండి. ఆమెది వ్యవసాయాధారిత కుటుంబం. ఆమె తల్లిదండ్రులు యాపిల్స్ ఎక్కువగా పండిస్తుంటారు. అయితే చిన్నతనం నుంచి చదువు పైనే ఎక్కువ దృష్టి పెట్టిన ఆమె ఒకానొక సమయంలో తన సొంతూనరు వదిలి నగరానికే వెళ్లి స్థిరపడాలనుకుంది. ఈ పల్లెటూళ్లో కెరీర్లో ఎదగడానికి ఎంలాంటి అవకాశాలు ఉండవు. అందుకే ఎప్పటికైనా నగరానికే వెళ్లి స్థిరపడాలనుకున్నా. మనది వ్యవసాయాధారిత దేశమే అయినా.. ఈ వృత్తికి అంత విలువ కూడా లేదనిపించేది. కానీ నగరానికి వెళ్లాక మనసు మార్చుకున్నా. అంటోంది అపరాజిత.

**ధర తెలిసి అవాక్కయ్యా! ...** స్కూలింగ్ పూర్తయ్యాక పై చదువుల కోసం బెంగళూరు వెళ్లిన ఆమెకు.. 2017ఓ కార్పొరేట్ సంస్థలో ఉద్యోమొచ్చింది. మంచి జీతం, ఉన్నత హోదా.. ఇంతకంటే కావాల్సిందేముంది? అనుకుందామె. అయితే ఓసారి తన ఫ్రెండ్స్తో కలిసి అక్కడి వ్యాపారుల్ని అడిగి తెలుసుకుందామె. నెలల క్రితం పండించిన యాపిల్స్ని కోల్డ్ స్టోరేజ్ యూనిట్లలో భద్రపరిచి రవాణా చేయడం, సంవత్సరం పొడవునా వీటిని అమ్మడం గురించి తెలుసుకొని షాకయ్యా. మా ఊళ్లో పండే తాజా యాపిల్స్లో పోల్చితే వీటి ధర దాదాపు మూడింతలు ఎక్కువ. అంత కష్టపడిన మా పేరెంట్స్ కంటే దళారులకే ఎక్కువ ధర లభించడం నన్ను ఆలోచనలో పడేసింది. దీనికి ఎలాగైనా ఏదో ఒక పరిష్కారం కనుక్కోవలనిపించింది. ఇదే 2021లో 'ఫల్ ఫూల్' పేరుతో ఓ సంస్థను ప్రారంభించేదుకు దోహదం చేసింది. అంటోంది అపరాజిత.

**ఆన్లైన్లో... యాపిల్ సేల్స్!..** . తమ తోటలో పండించిన యాపిల్స్ని నేరుగా కస్టమర్ల గడప వద్దకు చేర్చే ఆన్లైన్ వేదిక ఇది. తొలి ప్రయత్నంగా 'హిమ్2హోమ్' పేరుతో అపరాజిత ఆన్లైన్లో అమ్మిన యాపిల్స్ హాట్కేకుల్లా అమ్ముడుపోయాయి. ఆ తర్వాత కూడా ఇలాంటి సేల్స్ని ఆన్లైన్లో నిర్వహించిన ఆమెకు కస్టమర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇదే తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందంటోంది రైతు బిడ్డ. చాలావరకు మార్కెట్లో కోల్డ్ స్టోరేజ్లలో నిల్వ ఉంచిన యాపిల్స్నే విక్రయిస్తుంటారు. ఇక మన దేశంలో దొరకని యాపిల్వెరైటీల్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటారు. ఏడాది పొడవునా ఇవి తాజాగా ఉండేందుకు పలు రసాయనిక పద్ధతుల్నీ ఉపయోగిస్తుంటారు. ఇలాంటి యాపిల్స్ ఆరోగ్యానికి అస్సలు మంచివి కావు. అంత ధర పెట్టి కొని ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడం కంటే తాజా యాపిల్స్ని ఆన్లైన్లో విక్రయిస్తే.. అటు కస్టమర్లూ నష్టపోకుండా ఉంటారు. ఇటు ఇంత కష్టపడిన అమ్మానాన్నలకు గిట్టుబాటు ధర కూడా లభిస్తుంది కదా అనిపించింది. ఈ క్రమంలోనే ఆన్లైన్లో తొలుత ప్రయోగాత్మకంగా నిర్వహించిన సేల్స్కు మంచి స్పందన రావడంతో ఇక వెనుతిరిగి చూడలేదు.. అంటోంది అపరాజిత.



**తానే రైతై ....** తన తల్లిదండ్రులు పండించే యాపిల్స్ని విక్రయించే క్రమంలో అపరాజితకూ వ్యవసాయంపై మక్కువ పెరిగింది. అందుకే హైదరాబాద్లోని 'అరణ్య అగ్రికల్చరల్ ఆల్టర్నేటివ్స్' నుంచి పార్మాకల్చర్ అనే కోర్సు పూర్తి చేసిందామె. వివిధ రకాల మొక్కల్ని ఒకే చోట పెంచడం దీని ముఖ్యోద్దేశం. ఈ రోజుల్లో చాలామంది ఒక ఏడాదిలో ఒకే పంటను పండిస్తున్నారు. కానీ నేను వివిధ రకాల మొక్కల్ని ఒకే పొలంలో సాగు చేయాలను కున్నా. దీని గురించి లోతుగా తెలుసుకోవడానికిప పార్మాకల్చర్ కోర్సు చదివా. చూడ్డానికి అడవి ఎలా ఉంటుందో.. పెర్మాకల్చర్ తోట కూడా అలాగే ఉంటుంది. ఇలా విభిన్న పంటల్ని ఒకే చోట పండించడం వల్ల మట్టి మరింత పోషకభరితంగా మారుతుంది. ఈ ఆలోచనతోనే మా పొలంలోనే కొంత భాగాన్ని తీసుకొని.. వివిధ రకాల పూల మొక్కలు, కాయగూరలు పెంచుతున్నా. వీటినీ ఆన్లైన్లో విక్రయించడంతో పాటు వీటి నుంచి ఉత్పత్తైన విత్తనాల్నీ అమ్మకానికి ఉంచా. ఇలా ఈ ఆన్లైన్ వేదికగా కస్టమర్లకు సహజసిద్ధమైన, ఆరోగ్యకరమైన.. యాపిల్స్ కాయగూరల్ని అందిస్తున్నానన్న సంతృప్తి నాకు దక్కుతోంది.. అంటోందీ యువ రైతు. □

# పనులు పూర్తవడం లేదా?



ఉద్యోగాల్లో కొన్ని సందర్భాలు డెడ్లైన్తో ఉంటాయి. మరో పక్క ఇంట్లో పనులూ ఓ పట్టాన తెమలవు. దీంతో తెలియని ఆందోళన.. దేనిపైనా దృష్టిపెట్టలేకుండా చేస్తుంది. అలాకాకూడదంటే.. మల్టీ టాస్కింగ్ చేయడంలో మహిళలు సమర్థులంటారు! కానీ ఆ అలవాటు అన్ని సమయాల్లోనూ మంచిదికాదు. ముఖ్యంగా పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు దీని జోలికి పోవద్దు అంటారు. కెరియర్ నిపుణులు. దేనికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలో గుర్తించగలిగితే దానిమీదే శ్రద్ధపెట్టి త్వరగా పూర్తి చేయొచ్చు. ఇలా పనులన్నింటికీ ఓజాబితా రాసుకుంటే.. మనలో ఆందోళన తగ్గించడానికి ఈ స్పష్టత చాలు.

✦ పని పూర్తి చేయాలనే తొందరలో విరామం తీసుకోకుండా పనిచేస్తుంటారు కొందరు. దీనివల్ల అనుకున్న లక్ష్యం చేరకపోగా మరింత ఒత్తిడికి గురవుతుంటారు. ఇలాంటప్పుడు పనిని కాసేపైనా వాయిదా వేయడం మంచిదే. ఆ సమయంలో ఓ మంచి కాఫీ తాగండి. నచ్చన మరో అంశంపై దృష్టిపెట్టండి . లేదా ఓ చిన్న కునుకు తీయండి. ఇవన్నీ మీ కంగారుని తగ్గిస్తాయి. తిరిగి ఉత్సాహంగా పనులు మొదలు పెట్టే శక్తినిస్తాయి.

✦ ఒక్కోసారి ఒత్తిడితో కూడుకున్న పనులు రెండుమూడురోజులు కూడా కొనసాగొచ్చు. అలాంటప్పుడు రోజుకి కనీసం గంటైనా ఏదైనా వ్యాయామం చేయండి. అది ఆందోళనని ఎదుర్కొనే శక్తినిస్తుంది. మెదడుని చురుగ్గా మార్చగలిగే బాదం, వాల్నట్స్ వంటివి తినండి. మనసుని ప్రశాంతంగా ఉంచే కొన్ని గుమ్మడి గింజల్ని నోట్లో వేసుకోండి. ఇవన్నీ ఒత్తిడిని తట్టుకుంటూ పనిచేయగలిగే ఏకాగ్రతనీ పెంచుతాయి. □

# సగ్గుబియ్యం మురుకులు



**కావలసినవి :** బియ్యప్పిండి కప్పు, సగ్గుబియ్యం పావుకప్పు,పెరుగు పావుకప్పు, మినపప్పు-రెండు టేబుల్స్పూన్లు, నువ్వులు చెంచా,కారం అరచెంచా, నూనె: వేయించేందుకు సరిపడా, ఉప్పు: తగి నంత,

**తయారీ విధానం :**

పెరుగులో సగ్గుబియ్యం వేసి కనీసం మూడు గంటలసేపు నానబెట్టుకోవాల. తరువాత అందులో నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేసి బాగా కలపాలి. అవసరం అయితే.. నీళ్ల చల్లుకుంటూ మురుకులు పిండిలా చేసుకోవాలి. చివరగా రెండు చెంచాల వేడినూనె కూడా వేసి ఓసారి కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని మురుకుల గొట్టంలో తీసుకుని, కాగుతున్న నూనెలో జంతికల్లా వత్తుకుని ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. □

# మోకాళ్ల నొప్పులా..



చూడ చక్కని లిచీపండు రుచిగా ఉండటమేకాదు.. ఎన్నో పోషకాలనూ అందిస్తుంది. దీన్ని తరచూ తినడం వల్ల పొందే ప్రయోజనాలెన్నో..

◆ దీంట్లో విటమిన్-బి6, విటమిన్-సి, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ఐరన్, ఫాస్ఫరస్, ఫైబర్ ఉంటాయి. ◆ శరీరంలోని ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తుంది. రొమ్ము క్యాన్సర్ బారినపడకుండా కాపాడుతుంది.

◆ రక్తంలో ఉండే చెడు కొలస్ట్రాల్ పరిమాణాన్ని తగ్గిస్తుంది. గుండెపోటుకు గురికాకుండా కాపాడుతుంది. ◆ రక్తంలో ఉండే చెడు కొలస్ట్రాల్ పరిమాణాన్ని తగ్గిస్తుంది. గుండెపోటుకు గురికాకుండా కాపాడుతుంది. ◆ జీర్ణరసాల ఉత్పత్తిని పెంచి.. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. జీర్ణప్రక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది.

◆. మెగ్నీషియం, ఫాస్ఫరస్ ఎముక దృఢత్వానికి దోహదపడతాయి. వృద్ధాప్యంలో ఎముకలు పెళుసులా కాకుండా నియంత్రిస్తుంది. ◆. పిల్లల ఎదుగుదలకు దోహదపడుతుంది.

◆. మోకాళ్ల నొప్పులూ, కాళ్లు, కీళ్ల నొప్పుల బారినపడకుండా కాపాడుతుంది.

◆ పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల అధిక రక్తపోటును నియంత్రిస్తుంది.

◆ ఇనుము, కాపర్ రెండూ ఉండటం వల్ల ఎర్రరక్త కణాల వృద్ధికి తోడ్పడుతుంది. హిమోగ్లోబిన్ను పెంచి రక్తహీనత సమస్య లేకుండా చేస్తుంది. ◆ ముఖం, శరీరం మీద ముడతలు రాకుండా నివారిస్తుంది. వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది.

◆ పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తుంది.

◆ వైరస్లను శరీరంలోకి ప్రవేశించకుండా చేస్తుంది. వాటి వృద్ధినీ అడ్డుకుంటుంది. □

# ఆ భద్రత ఇచ్చారా?

ప్రేమించి అయితేనేం, పెద్దలు చూపించిన వాడైతేనేం.. జీవిత భాగస్వామి విషయంలో తుది నిర్ణయం మాత్రం చాలావరకూ అమ్మాయిల చేతుల్లోనే ఉంటోంది. కానీ చూడటానికి బాగుండీ, బాగా సంపాదిస్తేనే సరిపోదు కదా! కలిసి నడవడానికి మరికొనినన అంశాలు కావాలి. మరి వాటినీ గమనించు కున్నారా? దాంపత్యం కూడా స్నేహం లాంటిదే! ఇక్కడ ఎవరూ ఎక్కువా కాదు, తక్కువ కాదు. కాబట్టి, గౌరవం ఉండాలి. భావోద్వేతాలకు విలువనివ్వాలి ఇబ్బంది తెలుసుకుని సాయం చేయాలి. మరి అతనిలో ఈ లక్షనాలు ఉన్నాయా అని తప్పక గమనించుకోవాలి. ఇప్పట్నుంచే నేను చెబుతాను నువ్వు వినాలి అన్నట్లుగా ప్రవరినతంచడం, ఫీలింగ్స్ని పట్టించుకోకపోవడం, మీ పనికి, ఇష్టాలకు విలువ లేనట్లుగా ఉండటం చేస్తే తరవాత సంగతేంటి? అందుకే మీ చెక్ లిస్ట్లో వీటికీ చోటివ్వండి. ఇక పెళ్లయ్యాక గడప దాటేది అమ్మాయిలే. అప్పటిదాకా ఉన్న కుటుంబాన్ని వీడి కొత్తవారితో జీవించాలి. అలాంటప్పుడు కొన్ని సర్దుబాట్లు తప్పనిసరి. అయితే అది ఇరువైపులా ఉండాలి కదా! ఎంత సేపూ మా వాళ్లకి నచ్చవు. మా ఇంట్లో ఇలా అంటూ ఒకవైపే మాట్లాడుతున్నా ఆలోచించుకోండి. పెళ్లన్నాక కొన్ని సర్దుకుపోవడాలు, అలవాట్లు మార్చుకోవడం లాంటివి తప్పనిసరి. అయితే అది బలవంతంగా కాదు, ఇష్టంగా .. మీకు నచ్చి చేయగలగాలి. అంతేకానీ మీ ఆస్తిత్వానేనన కోలోనపతున్నట్లుగా ఉండకూడదు.మీరు చెప్పిన ప్రతిమాటకీ 'జీ హుజూర్' అనక్కర్లేదు. కానీ ఆ మాటకు విలువనివ్వాలి. తప్పొప్పులు చెప్పగలగలి నమ్మకం అండగా ఉడటం, అర్థం చేసుకోవడం.. లాంటివీకనిపించాలి. అప్పుడే ఓకే చెప్పండి. □



ప్రతి అమ్మాయికీ నాన్నే హీరో కదూ! ప్రతి విషయం లో మనకు అండగా నిలు స్తారు. ఆయన పక్కనుంచే తెలియని భరోసా ఉంటుంది. మరీ చేసుకునే వ్యక్తీ అలాంటి భద్రతా భావన కలిగించారా? స్నేహమో, కొన్నాళ్లు కలిసి పనిచేయడమో కాదు.. నచ్చకపోతే ఆపేయడానికి. ఏళ్లపాటు ఒకరి కొకరుగా కలిసి సాగాలి. అలాంటప్పుడు నమ్మకం, భరోసా తప్పనిసరి. అవి దొరికితేనే అది ముచ్చ టైన కాపురం అవుతుంది.

# చర్మం కూడా అలసిపోతుందట !



కాసేపు పని చేస్తే చాలు. ఎక్కడ లేని అలసట వచ్చేస్తుంది. ఈ అలసట మిగతా శరీర భాగాలకే కాదు.. చర్మానికీ ఉంటుందంటున్నారు నిపుణులు. అవును.. మనం అంతగా పట్టించుకోం కానీ. మన చర్మం కూడా అలసిపోతుందట! అందుకు ఉదాహరణే అప్పుడప్పుడు ముఖం వాడిపోయినట్లు కనిపించడం. మరి, అలసిన చర్మం తిరిగి సాంత్వన పొంది తాజాగా మారాలంటే ఏం చేయాలి? చూద్దాంరండి..

**మృతకణాలు తొలగించాలి....** చర్మం అలసిపోయినట్లు కనిపించడానికి సగం కారణం ముఖంపై ఏర్పడే మృతకణాలే. అందుకే వీటిని ఎప్పటికప్పుడు స్క్రబ్ చేస్తూ తొలగించుకుంటే చరనమం తాజాదనాన్ని సంతరించుకంఉటుంది. చర్మ ఛాయ కూడా మెరుగుపడుతుంది. కనీసం వారానికి ఒకసారైనా ముఖం, చర్మంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం.. ఒక టేబుల్ స్పూను ఓట్స్ పొడి, పావు టీస్పూను ఉప్పు తీసుకొని, దీనికి నీళ్ల లేదా ఆలివ్ ఆయిల్ జతచేసి మెతనతని పేస్ట్లా చేయండి. ఈ మిశ్రమంలో ముఖాన్ని మృదువుగా రుద్దుతూ ముఖంపై పేరుకున్న మురికి, దుమ్ము, మృతకణాల్ని తొలగించుకోవాలి.



**ఐస్ థెరపీ.....** అలసిన చర్మానికి సాంత్వన చేకూర్చడానికి ఐస్థెరపీ ఒక చక్కటి పరిష్కారం అంటూన్నరు నిపుణులు. ఈ క్రమంలో ఐస్ ముక్కల్ని తీసుకుని ముఖంపై మృదువుగా రుద్దండి తద్వారా చర్మానికి రక్తప్రసరణ మెరుగై ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

**నీళ్లు ఎక్కువగా..** నీళ్ల ఎక్కువగా తాగడం వల్లశరీరానికే కాదు.. చర్మ ఆరోగ్యానికీ మంచిది. శరీరంలో నీటిస్థాయిలు తగినంత ఉన్నప్పుడే చర్మం తాజాగా కనిపిస్తుంది. అందుకే రోజుకు కనీసం రెండు లీటర్ల నీళ్లు తాగడం. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్ల వంటి ద్రవాహారం తీసుకోవడం తప్పనిసరి!

**ఉప్పు తగ్గించాలి...** మనం తీసుకునే ఆహారంలో ఉప్పు పరిమాణం పెరిగితే కళ్ల కింద క్యారీ బ్యాగులు, నల్లటి వలయాలు రావడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి నిపుణుల సలహా మేరకు ఉప్పును తగిన మోతాదులో తీసుకోవడం అటు ఆరోగ్యానికి, ఇటు అందానికీ మంచిది.

✸తగినంత నిద్ర లేకపోయినా చర్మం అలసిపోతుంది. అందుకే రోజుకు కనీసం ఎనిమిది గంటలైనా నిద్రకు కేటాయించడం మంచిదంటున్నారు నిపుణులు.

✸చర్మంలో తేమను నిలిపి ఉంచడంలో మాయిశ్చరౌజర్ పాత్ర కీలకం! కాబట్టి ఏ కాలమైనా, రాత్రుళ్లు మేకప్ తొలగించాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోవద్దు.

✸. ఇంట్లో తయారు చేసుకునే సహజసిద్ధమైన ఫేస్ప్యాక్లతోనూ చర్మాన్ని తాజాగా, ప్రకాశవంతంగా మెరిపించుకోవచ్చు. ఈ క్రమంలో మీ చర్మతత్వాన్ని బట్టి ఏ ప్యాక్ వేసుకుంటే మంచిదో నిపుణుల్ని అడిగి తెలుసుకొని ప్రయత్నించచ్చు. □



# కన్నయ్య కనిపించాడు..





అది మధురా నగరం. మాధవుణ్ణి కళ్లారా చూడాలని పండ్లు అమ్ముకునే యువతి ఎదురుచూస్తోంది. కన్నయ్యకు ఏదైనా తినిపించాలని కలలు కంటూ వీధుల్లో వెతుకుతుండేది. ఎప్పట్లాగే పండ్లు.. పండ్లు అని అరుస్తోంటే దూరం నుంచి తాజావేనా? అని వినిపించి వెనుతిరిగింది. బాలగోపాలుడు నవ్వుతూ సైగ చేయగా పరవశంతో చెంతకు వెళ్లి ఒడిలో కూర్చోబెట్టుకుంది. బుట్టలోని పండ్లు తీసి, ఒక్కొక్కటీ ఒలిచి తినిపించింది. కన్నయ్య కనిపించాడు. పండ్లు అరగించాడు అనుకుని పరమానందం చెందింది. ఒక పండు అడిగితే అన్నీ పెట్టేశావు. నువ్వు చాలా మంచిదానివి అంటూ లేచి, చిన్ని కృష్ణుడు చిటికెలో మాయమయ్యాడు. అప్పటికే చీకట్లు కమ్ముకోవడంతో త్వరగా ఇంటికి వెళ్లాలని గంపను అలవోకగా తలకెత్తుకోబోతే.. అది కదల్లేదు. ఖాళీ బుట్ట ఇంత బరువేంటని చూస్తే.. దాన్నిండా వజ్రవైడూర్యాలున్నాయి. కన్నయ్య తాను తిన్న పండ్లకు ఇలా మూల్యం చెల్లించాడా అనుకుని తెల్లబోయింది. కళ్లముందు ఇంకా చిన్న కృష్ణుడే కనిపిస్తున్నాడు. చిరునవ్వులు చిందిస్తున్నాడు. ఆమె గంపను తలకు ఎత్తుకుని, తన ఊరికి బయల్దేరింది. నల్లని యమునా నదిలో తెల్లని నురగలతో అలలు ఎగసిపడుతున్నాయి. ఆనాడు వసుదేవుడు కన్నయ్యను బుట్టలో మోసుకుని యమున దాటాడు. కన్నయ్య మహిమతో తన గంపలో నవరత్నాలు నిండాయి. తండ్రి లాంటి కన్నయ్య కనిపించాడు. ఈ రంగురాళ్లు నాకెందుకు అనుకుని వాటిని యమునలో గుమ్మరించి, ఆనందంగా నది దాటింది. □

ఆధ్యాత్మికం

# గ్రంథాలయాల ఏర్పాటుతో..



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతోన్న ఆకర్షణ.. బంధువులు, మిత్రులు, తెలిసిన వారి వద్దకు వెళ్లి వారు చదివేసిన, వృథాగా ఉంచిన పుస్తకాలను సేకరిస్తుంటుంది. ఇప్పటి వరకూ మొత్తం 9, 836 పుస్తకాలతో 15 చోట్ల గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. పుస్తక పఠనం, సేకరణ, గ్రంథాలయాల ఏర్పాటు హాబీగా ఉన్న ఆకర్షణ విభిన్న రకాల సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుంది. ఈమె ఆసక్తి, ఆలోచనను మెచ్చిన ప్రధాని నరేంద్రమోదీ ఆమె ఏర్పాటు చేయబోయే 25వ గ్రంథాలయాన్ని తానే ప్రారంభిస్తానని మాటిచ్చారు. అంతేకాదు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే 'ఎట్ హోం' రిసెప్షన్ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా రాష్ట్రపతి కార్యాలయం నుంచి విద్యార్థి ఆకర్షణకు ఆహ్వానం రావడంతో అందులో పాల్గొన్నారు. ఇది చెప్పుకోదగ్గ విశేషం. □



## ఆసియా బాలికల సింగిల్స్ ఛాంపియన్ భారత్ షట్లర్ తన్వీ

**న్యూఢిల్లీ:** భారత్ టీనేజ్ షట్లర్ తన్వి పత్రి ఆసియా అండర్-15 బ్యాడ్మింటన్ బాలికల సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌గా అవతరించింది. చైనాలోని చెంగ్డూ నగరంలో ఆసియా బాడ్మింటన్ బాలిక సింగిల్స్ టోర్నీ చివరి రోజు ఆద్యాంతం నిలకడగా ఆడిన ఒడిశాకు చెందిన 13 ఏళ్ల తన్వీ వరుస గేముల్లో గెలిచింది. టాప్ సీడ్ హోదాలో బరిలోకి దిగిన తన్వి తుది పోరులో 22-20, 21-22తో రెండో సీడ్ వియత్నాంకు చెందిన ధిధు ముయోన్ ఎన్గు యెన్‌పై విజయం సాధించింది. టైటిల్ గెలిచిన క్రమంలో తన్వీ టోర్నీ మొత్తంలో తన ప్రత్యర్థులకు ఒక్క గేమ్ కూడా కోల్పోకపోవడం విశేషం. ఈ గెలుపుతో ఆసియా అండర్-15 బాలికల సింగిల్స్ విభాగంలో టైటిల్ సాధించిన మూడో భారత్ క్రీడాకారిణిగా తన్వి గుర్తింపు పొందింది. ఇక ఇదే టోర్నీలో బాలుర అండర్-17 సింగిల్స్ విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన హైదరాబాద్‌కు చెందిన ప్లేయర్ జ్ఞాన దత్తు సెమీ ఫైనల్లో ఓడిపోయి కాంస్య పతకాన్ని సాధించాడు.

## సూపర్ ఓవర్‌లో నైట్ రైడర్స్ విజయం

**న్యూఢిల్లీ:** మహిళల కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో గయానా అమెజాన్ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో నిర్ణీత ఓవర్లు ముగిసే సరికి ఇరు జట్లు 128 పరుగులకు పరిమితం కాగా, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ వికెట్ నష్టపోకుండా 19 పరుగులు చేయగా, ఛేదనలో చేతులెత్తేసిన అమెజాన్ వారియర్స్ 6 బంతుల్లో 2 వికెట్లు కోల్పోయి 5 పరుగులకు మాత్రమే పరిమితమైంది. ఫలితంగా నైట్ రైడర్స్ విజయబావుటా ఎగుర వేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వారియర్స్ ఆది నుండి నిదానంగా ఆడటంతో విజయం సాధించ లేకపోయింది.

# టీమిండియాలో బ్యాడ్‌లక్ ప్లేయర్లు

## తొలి వన్డేనే వీరికి చివరి మ్యాచ్

### ఒకే మ్యాచ్‌తో కెరీర్ ముగిసిన దిగ్గజ ఆటగాళ్లు



**న్యూఢిల్లీ:** భారత్ దేశం తరపున వన్ డే ఇంటర్నేషనల్ ఆడే అవకాశం పొందిన నలుగురు దిగ్గజ టీమిండియా క్రికెటర్లుకు అదే వారి చివరి మ్యాచ్ అయింది. కేవలం ఒక మ్యాచ్ ఆడిన తర్వాత వన్డే కెరీర్ ముగిసిన నలుగురు భారత్ క్రికెటర్లు ఉన్నారు. మళ్లీ వారిని గూర్చి సెలక్టర్లు పట్టించులో లేదు. అటువంటి వారిలో తెలుసుకుంటే జమ్మూ కశ్మీర్‌కు చెందిన 30 ఏళ్ల పర్వేజ్ రసూల్ ఆల్ రౌండర్ ప్లేయర్‌గా గుర్తింపు పొందాడు. పర్వేజ్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ కాకుండా ఆఫ్ బ్రేక్ బౌలర్ కూడా కావడం విశేషం. 2014 ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంలో పర్వేజ్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ 95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఐపిఎల్ ఆడే అవకాశం పొందిన కాశ్మీర్‌కు చెందిన తొలి క్రికెట్‌గా అతడు రికార్డుకెక్కాడు. 2014 జూన్ 15న మిర్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన భారత్ క్రికెట్ జట్టు కోసం తన వన్డే అంతర్జాతీయ (ఒడిఐ) అరంగేట్రం చేశాడు. అయితే అతని మొదటి ఒడిఐ మ్యాచే అతనికి చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. ఈ మ్యాచ్‌లో పర్వేజ్ రసూల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ బౌలింగ్‌లో 2 వికెట్లు పడగొట్టాడు. ఇక పంకజ్ సింగ్ 2010 జూన్ 5న శ్రీలంకతో తన కెరీర్‌లో మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అయితే ఆ మొదటిమ్యాచ్ అతని చివరిమ్యాచ్‌గా మిగిలిపోయింది.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పంకజ్ ఫాస్ట్ బౌలర్ కావడం విశేషం. శ్రీలంకపై పంకజ్ సింగ్ 42 బంతుల్లో 45 పరుగులు ఇచ్చాడు. కానీ ఒక్క వికెట్ కూడా తీయలేదు. అలాగే మహారాష్ట్రకు చెందిన ఫైజ్ ఫజల్ ఎడమ చేతివాటం కలిగిన బ్యాట్స్‌మెన్. గతంలో సెంట్రల్ జోన్, ఇండియా రెడ్, ఇండియా అండర్-19, రైల్వేస్, రాజ స్థాన్ రాయల్స్ తరపున ఆడాడు. 2015-16 దేవధర్ ట్రోఫీలో, ఫైజ్ ఫజల్ ఇండియా బితో జరిగిన ఫైనల్‌లో టీమిండియా ఏ తరపున 112 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 2015-16 ఇరానీ కప్‌లో ముంబైకి వ్యతిరేకంగా 480 పరుగుల విజయవంతమైన పరుగులో రెస్ట్ ఆఫ్ ఇండియా తరపున ఫజల్ 127 పరుగులు చేశాడు. అతని 2018-19 దులీప్ ట్రోఫీకి ఇండియా బ్లూ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఫాజల్ 2016లో జింబాబ్వేతో తన మొదటి ఒన్డే ఇంటన్నేషనల్ మ్యాచ్ ఆడాడు. ఇందులో అతను 61 బంతుల్లో 90.16 స్ట్రైక్ రేట్‌తో 55 పరుగులు చేశాడు. కానీ ఇది తన మొదటి ఒన్డే అంతర్జాతీయ మ్యాచ్ మాత్రమే కాకుండా చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. కాగా బిఎస్ చంద్రశేఖర్ 16 ఏళ్ల కెరీర్‌లో 59 టెస్టు మ్యాచ్‌లు ఆడి 29.74 సగటుతో 242 వికెట్లు తీశాడు. తన మొత్తం టెస్టు, ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో సాధించిన పరుగుల కంటే ఎక్కువ వికెట్లు తీసిన ప్రపంచంలోని ఏకైక క్రికెటర్ చంద్రశేఖర్. 1972లో పద్మశ్రీ అవార్డు కూడా వరించింది. 1972లో విస్డెన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు.

ఇక చంద్రశేఖర్ 1976లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అందులో అతను బౌలింగ్‌లో 12 సగటుతో 36 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. అతను బ్యాటింగ్‌లో 12 బంతుల్లో 11 పరుగులు చేశాడు.



## టి20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా టీమ్ రెడీ

**న్యూఢిల్లీ:** ఈ సారి మహిళల ప్రపంచ కప్ టోర్నీ కోసం ఆసిస్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగుతోంది. సీనియర్లు అంతా జట్టుకు అందుబాటులోకి వచ్చారు. ఈ నేపథ్యంలో మహిళల టి20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా టీమ్ సిద్ధమైంది. యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ ఏడాది అక్టోబరులో మహిళల టి20 వరల్డ్ కప్ జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియా ఈ సారి కూడా టైటిల్ సాధించి వరుసగా నాలుగు టి20 వరల్డ్ కప్‌లు సాధించిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఇందుకు అనుగుణంగా 15 మంది సభ్యులతో ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. ఈ టీమ్‌కు కెప్టెన్‌గా అలైసా హీలీ ఎంపిక కాగా, వైస్ కెప్టెన్‌గా తహిల మెక్‌గ్రాత్ వ్యవహరించనుంది. సీనియర్ స్పిన్నర్ జెస్ జోనాస్సెన్‌ను పక్కన పెట్టిన ఆస్ట్రేలియా క్రికెట్ సెలక్టర్లు పేజ్ బౌలర్ తైలా వ్లేమింక్‌కు చోటు కల్పించారు. ఆస్ట్రేలియా మహిళల జట్టులో అలైసా హీలీ (కెప్టెన్), డార్సి బ్రౌన్, యాష్ గార్డనర్, కిమ్ గార్త్, గ్రేస్ హ్యారిస్, అలానా కింగ్, ఫొబ్ లిచ్‌ఫీల్డ్, తహిళ మెక్‌గ్రాత్ (వైస్ కెప్టెన్), సోఫీ మోలినెక్స్, బెత్ మూనీ, ఎల్లిస్ పెర్రీ, మెగాన్ షట్, అన్నాబెల్ సదర్‌ల్యాండ్, జార్జియా వేర్హామ్, తైలా ప్లేమింక్ ఉన్నారు. కాగా టీ 20 వరల్డ్ కప్ ఈ ఏడాది అక్టోబరు 3వ తేదీ నుండి 20వ తేదీ వరకూ యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం 10 జట్టు రెండు గ్రూపులుగా విభజించబడి పోటీ పడతాయి. గ్రూప్-ఎలో భారత్, ఆస్ట్రేఇయా, శ్రీలంక, న్యూజిలాండ్, పాకిస్తాన్ ఉండగా, గ్రూప్ బిలో వెస్టిండీస్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, స్కాట్లాండ్ జట్టు పోటీపడనున్నాయి.



## ఫాతిమా కెప్టెన్‌గా పాక్ ప్రపంచ కప్ మహిళా టీమ్

**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభమయ్యే మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీకి ఇప్పటికే వివిధ దేశాల జట్లు తమ టీమ్‌లను ప్రకటిస్తున్నాయి. ఇందులో భాగంగా నెల రోజులు ముందుగానే పాకిస్థాన్ తన జట్టును తాజాగా ప్రకటించింది. ఆల్ రౌండర్ ఫాతిమా సనా నాయకత్వంలో 15 మంది సభ్యులతో కూడిన పటిష్టమైన జట్టును ఈ మెగా టోర్నీకి ఎంపిక చేసింది. ప్రస్తుత పాక్ మహిళా జట్టు కెప్టెన్‌గా ఉన్న నిదా దార్‌ను పాక్ క్రికెట్ బోర్డు పక్కన పెట్టింది. ఈ కొత్త జట్టులో ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, డయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ (వికెట్ కీపర్), నష్రా సంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షమాస్, సాదియా ఇక్బాల్, సిద్రా అమీన్, సయ్యదా అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్ ఉన్నారు. కాగా ప్రస్తుతం పాక్ మహిళా జట్టుకు కెప్టెన్‌గా నిదా దార్ వ్యవహరిస్తోంది. ఆల్ రౌండర్ అయిన నిదా ఆఫ్ స్పిన్నర్‌గా గుర్తింపు ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ జట్టులో కీలకం కానున్న తరుణంలో టి20 ప్రపంచ కప్‌కు పోటీ పడే జట్టులో ఈమెను తప్పించడం పాక్‌కు పెద్ద దెబ్బగానే భావిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన పొట్టి ఫార్మాట్‌లో జట్టును విజయపథంలో నడిపించకపోవడే ఆమెపై వేటు పడింది. నిదా దార్ నాయకత్వంలో పాకిస్థాన్ జట్టు 24 టి20లు ఆడగా, కేవలం 9 టి20ల్లోనే విజయం సాధించింది.

# టి20 సిరీస్ విండీస్ కైవసం

## వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓడిన దక్షిణాఫ్రికా




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో వరుసగా జరిగిన రెండో మ్యాచ్‌లో విండీస్ విజయం సాధించి టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. టరౌబా వేదికగా సోమవారం దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో వెస్టిండీస్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ 41 పరుగులు, రోవ్‌మన్ పావెల్ 35 పరుగులు, రూథర్‌ఫోర్డ్ 29 పరుగులు, అలిక్ అధనాజ్ 28 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా విండీస్ పేసర్లు రొమారియో షెపర్డ్ (4-0-15-3). షమార్ జోసఫ్ (4-0-31-3), అకీల్ హోసేన్ (4-0-25-2), మాథ్యూ ఫోర్డ్ (2.4-0-25-1) ధాటికి 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌట్ అయింది.

ఇక దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో రీజా హెండ్రిక్స్ 44 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 28 పరుగులు, ఎయిడెన్ మార్క్రమ్ 19 పరుగులు, ర్యాన్ రికెల్టన్ 20 పరుగులు, రస్సీ వాన్ డర్ డస్సెన్ 17 పరుగులు మాత్రమే చేయగలిగారు. ఈ గెలుపుతో వెస్టిండీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో కైవసం చేసుకుంది. పూరన్ మెరుపులతో విండీస్ తొలి మ్యాచ్‌లో విజయం సాధించింది. నామ మాత్రపు మూడో టి20 ఈ నెల 27న టరౌబా వేదికగా జరగనుంది. కాగా టి20 సిరీస్‌కు ముందు వెస్టిండీస్, దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగ్గా, ఈ సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-0 తేడాతో కైవసం చేసుకుంది.

# వాణిజ్యం

## ఐపిఒకు 'బజార్ స్టైల్ రిటైల్'!

**ముంబై, ఆగస్టు 26:** బజార్ స్టైల్ రిటైల్ కంపెనీ ఇప్పటికే తన ఐపిఒకి సంబంధించిన దరఖాస్తును సెబి వద్ద ఉంచింది. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ రూ.834.68 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కొత్త ఇష్యూ రూ.148 కోట్లు ఉండగా, మిగిలిన మొత్తం ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రమోటర్లు విక్రయించే వాటాల ద్వారా సమీకరించనున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐపిఒ లిస్టింగ్ సెప్టెంబర్ 6న ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇలో ఉంటుందని తెలుస్తోంది. ఈ క్రమంలో బజార్ స్టైల్ రిటైల్ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.370 నుంచి రూ.389గా నిర్ణయించింది. అలాగే పెట్టుబడిదారుల కోసం లాట్ పరిమాణాన్ని 38 షేర్లుగా ప్రకటించింది. దీని ప్రకారం రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్ కొనుగోలు చేసేందుకు రూ.14,782 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఐపిఒ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు తెరచి ఉండనుంది. కంపెనీ ఐపిఒ ద్వారా సమీకరించిన



మొత్తంలో కొంత భాగాన్ని రుణాల చెల్లింపులకు వినియోగించాలని చూస్తోంది. దీనికి తోడు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కూడా ఈ డబ్బును వినియోగించనుంది. కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే 2024లోకంపెనీ మొత్తం ఆదాయం యేడాది ప్రాతి పదికన రూ.794 కోట్ల నుంచి 23శాతం పెరిగి రూ.982 కోట్లుగా నివేదించింది. ఈ క్రమంలో లాభం రూ.21 కోట్లుగా నివేదించబడింది.

## యుపిఐ తరహాలో యుఎల్‌ఐ..

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** యుపిఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరో కొత్త తరహా సేవలకు నాంది పలకనుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్‌ఐ)ను జాతీయ స్థాయిలో త్వరలో లాంచ్‌చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బిఐ అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశ వ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది. 'డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యుపిఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో..రుణ వితరణలో యుఎల్‌ఐ కూడా అదేపాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యుఎల్‌ఐ కీలక భూమిక నిర్వహించబోతోంది' అని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు. భూరికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యుఎల్‌ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్‌ఎంఇ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేశారు. ఆర్‌బిఐకి చెందిన రిజర్వ్ బ్యాంకు ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు.



## విజయ్ శేఖర్ శర్మకు సెబి నోటీసులు!

**ముంబై, ఆగస్టు 26:** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటిఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు సోమవారం భారీగా కుంగాయి. కంపెనీ వ్యవస్థాపకుడు శేఖర్ శర్మకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు వార్తలు రావడమే ఇందుకు కారణం. దీంతో సోమవారం పేటిఎం షేర్లు ఓ దశలో బిఎస్‌ఇలో 8.88 శాతం క్షీణించి 505.25కు చేరడం విశేషం. తర్వాత కాస్త కోలుకున్నాయి. 2021 పేటిఎం ఐపిఒకు వచ్చిన విషయం విదితమే. పబ్లిక్ ఇష్యూకు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదంటూ ఆర్‌బిఐఇచ్చిన ఇన్‌పుట్స్ మేరకు సెబి, విజయ్ శేఖర్‌కు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు సంబంధిత వర్గాలను ఒక కథనం వెలువడింది. అంతేకాకుండా మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. ఈయేడాది పేటిఎంపేమెంట్స్ బ్యాంకుపై చర్యలు తీసుకున్న విషయం విదితమే. 2021లో పేటిఎం ఇష్యూ ధర రూ.2150 కాగా, 9శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. దీంతో ఆరంభంలోనే నిరాశపరిచింది. ఇన్వెస్టర్లకు నష్టాలను మిగిల్చింది. తర్వాత ఏనాడూ ఆ స్థాయికి చేరింది లేదు. పైగా పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆర్‌బిఐచర్యల నేపథ్యంలో ఈ యేడాది షేరు ధర రూ.310 వద్ద కనిష్టానికి చేరింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వేళ తాజా షాక్ తగిలింది.

## సెబి బ్యాన్‌పై రంగంలోకి దిగిన 'అనిల్'

**ముంబై, ఆగస్టు 26:** గతవారం ముందు వరకు వరుసగా పాజిటివ్ వార్తలతో ఒకప్పటి బిలియనీర్ అనిల్ అంబానీ వార్తల్లో నిలిచారు. అయితే ప్రస్తుతం భారత స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి చర్యలతో వార్తల్లో అంబానీ సోదరుడి పేరు మారుమోగుతోంది. ఇన్వెస్టర్లలో పెద్ద గందరగోళానికి దారి తీసిన ఈ వ్యవహారంపై అనిల్ అంబానీ స్పందించారు. సెబి విధించిన జరిమానా, నిషేధంపై ముందుకు వెళ్లేందుకు తగిన లీగల్ ఆప్షన్ పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. వాస్తవానికి గతంలో రిలయన్స్ కేపిటల్ సబ్సిడరీ సంస్థగా ఉన్న రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ కంపెనీలో భారీగా నిధుల మళ్లింపు రుణాల మాటున జరిగిందని గుర్తించిన సెబి అనిల్ అంబానీతో పాటు అనేక మంది గత కంపెనీ ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారంలో మొత్తం అంబానీతో పాటు మరో 24 మందిపై రూ.624 కోట్లు ఫైన్ వేసింది. అలాగే ఫిబ్రవరి 11, 2022 నాటి సెబి మధ్యంతర ఉత్తర్వుకు అనుగుణంగా రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్ బోర్డులకు రాజీనామా చేసినట్లు అంబానీ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. అయితే సెబి ఆగస్టు 22 నాటి తుది ఉత్తర్వును అనిల్ అంబానీ సమీక్షిస్తున్నారని, న్యాయ పరంగా సలహా మేరకు తగిన చర్యలు తీసుకుంటారని ప్రతినిధి వెల్లడించారు. ఇదే వ్యవహారంపై రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్పందిస్తూ సెబి కంపెనీకి వ్యతిరేకంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, ఫిబ్రవరి11, 2022నాటి మధ్యంతర ఉత్తర్వు ప్రకారం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ల బోర్డు నుంచి అనిల్ అంబానీ ఇప్పటికే రాజీనామా చేశారని స్పష్టం చేసింది. ఇదే తరహాలో రిలయన్స్ పవర్ కూడా ఒక ప్రకటన విడుదల చేస్తూ కంపెనీపై సెబి చర్యల ప్రభావం లేదని వెల్లడించింది. అయితే సెబి చర్యలు అనిల్ అంబానీ లిస్టెడ్ కంపెనీల్లో కొంతఅలజడిని సృష్టించాయి. భయాందోళనకు గురైన పెట్టుబడిదారులు వాటాల విక్రయానికి కూడా దిగారు. మొత్తానికి అనిల్ అంబానీ చాలా కాలం తర్వాత తిరిగి బౌన్స్ బ్యాక్ అవుతున్న సమయంలో సెబి చర్యలు మళ్లీ కష్టాలను తెచ్చిపెడుతున్నాయి.



## ఫోర్కాస్ స్టూడియో లిస్టింగ్ అదుర్స్

**ముంబై, ఆగస్టు 26:** ఫోర్కాస్ స్టూడియో కంపెనీ ఐపిఒ మార్కెట్‌లో బలమైన లిస్టింగ్‌ను నమోదు చేశాయి. ఈ క్రమంలో లిస్టింగ్ రోజున ఇష్యూ ధరతో పోలిస్తే షేర్ల ధర రెండింతలు కావడంతో పెట్టుబడిదారులు మొదటి రోజే తమ పెట్టుబడి సొమ్మును రెట్టింపు చేసుకున్నారు. అలాగే లిస్టింగ్ తర్వాత సైతం మార్కెట్లో కంపెనీ షేర్ల కొనుగోలుకు డిమాండ్ భారీగా కనిపించింది. ఎన్‌ఎస్‌ఇ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఫోర్కాస్ స్టూడియో స్టాక్ మార్కెట్లో అద్భుతమైన లిస్టింగ్ ద్వారా పెట్టుబడిదారులను ధనవంతులుగా మార్చేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు అప్పర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.80 వద్ద విక్రయించగా, సోమవారం మార్కెట్లో



90శాతం ప్రీమియం ధర వద్ద ఒక్కో షేరు రూ.152 రేటుకు మార్కెట్లో జాబితా అయ్యాయి. అలాగే అద్భుతమైన లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేరి రూ.159.60కు చేరాయి. ఈ క్రమంలో కంపెనీ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.77-80గా ఉంచింది. ఐపిఒలో పాల్గొనేందుకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఆగస్టు 19 నుంచి ఆగస్టు 21 వరకు అవకాశం కల్పించబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.37.44 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం 46.80 లక్షల షేర్లను జారీచేసింది.

## స్టాక్ సూచీలకు 'ఫెడ్' జోష్..

**ముంబై, ఆగస్టు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ దూసుకెళ్లాయి. విదేశీ పెట్టుబడులూ కలిసొచ్చాయి. రేట్ల కోతకు సమయం వచ్చిందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్‌పర్సన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లలో జోష్‌కు కారణం. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 700కిపైగా పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 25వేల స్థాయి ఎగువన ముగియడం



విశేషం. సెప్టెంబరులో కనీసం 25 బేసిస్ పాయింట్లు మేర రేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు ఉన్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,388.26 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,824.27 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి 611.90 పాయింట్లు లాభపడి 81,698.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 182.75 పాయింట్లు పెరిగి 25,005 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.89గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్‌మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.76 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా వడ్డీ రేట్ల కోత అంచనాల వేళ పసిడికి డిమాండ్ ఏర్పడింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.